ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

16-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 104 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్‌లో ఐఫోన్ల తయారీ వద్దన్నా: ట్రంప్

భయంతోనే కులగణనకు మోడీ సై: రాహుల్ గాంధీ

5లో

# ఎవరు సుప్రీం?



## బిల్లుల ఆమోదంలో గవర్నర్లకు గడువుపై 'సుప్రీం' తీర్పును ప్రశ్నించిన రాష్ట్రపతి ముర్ము


రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు గడువును నిర్దేశించగలవా?

రాజ్యాంగంలోని 142వ అధికరణం కింద సంపూర్ణాధికారం ఎవరిది?

కొత్త సిజెఐ జస్టిస్ గవాయ్ త్వరలోనే దీనిపై రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం

**న్యూఢిల్లీ, మే 15:** శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులు గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపనచేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్రజాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టు ఇటీవల సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడూలేని విధంగా ఈ అంశంలో గవర్నర్‌తోపాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. దీనిపై ప్రథమ పౌరురాలు అయిన ద్రౌపది ముర్ము స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పు ఎలాఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం. రాజ్యాంగంలోని 143 అధికరణం కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకుని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లుతెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బిఆర్‌గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం >>2

# పోర్టుల అభివృద్ధితో



త్వరలో కన్సల్టెన్సీల నియామకానికి టెండర్లు

పోర్టులపై సమీక్షలో సిఎం చంద్రబాబు

# ఆదాయం వృద్ధి

## ఓడ రేవులకు అనుసంధానంగా 8 పారిశ్రామిక నగరాలు

**విజయవాపడ,మే 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విస్తారమైన కోస్టల్ తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబాబు అన్నారు. ఎపిలో 1000 కిలోమీటర్లకు పైగా ఉన్న సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పుతామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టికె రామచంద్రన్, మంత్రి బిసి జనార్దన్ రెడ్డితో పాటు పలువురు కేంద్ర రాష్ట్ర అధికారులతో చంద్రబాబు సమీక్షజరిపారు.

ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మితవుతున్న పోర్టుల స్థితిగతులపై చర్చించారు. తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్ లేదా ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లాలో దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమలఏర్పాటుకు నాడు కేంద్రం ప్రభుత్వం అంగీకరించిందని చంద్రబాబు గుర్తుచేశారు. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2000ల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. నాలుగు డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఇక్కడ వస్తుందన్నారు. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాల భూమి అవసరం కానుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.3500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుందని దీంతో పాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతామని సిఎం తెలిపారు. ఆ తర్వాత స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తద్వారా దాదాపు రూ.26,000ల కోట్ల పెట్టుబడులు వస్తాయని వెల్లడించారు. ప్రత్యక్షంగా 5000ల మందికి, పరోక్షంగా 30,000ల మందికి ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుందని సిఎం వివరించారు.

ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీనికి అవసరమైన కార్యాచరణ వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. మరోవైపు రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ పోర్టులో మరింత చౌకగా సరుకు రవాణాకు అవకాశం కల్పించాలని చంద్రబాబు కేంద్ర అధికారులను కోరారు. అదే విధంగా రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజం ప్రాజెక్టులకు ఉన్న అవకాశాలను అధికారులు సిఎంకు వివరించారు. ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు పోలవరం, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాంతాల్లో రివర్ క్రూయిజ్ సర్క్యూట్స్‌ను అభివృద్ధి చేసే అంశంపై అధ్యయనం చేయాలని వారికి సూచించారు. ఇక రాష్ట్రంలో ఓడరేవుల(పోర్టు) వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మాస్టర్‌ప్లాన్ తయారుచేయించాలని ఎపి మారిటైం బోర్డు నిర్ణయించింది. మొత్తం >>2



# వివిపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల పునరుద్ధరణ

**తిరుమల,మే 15, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వివిపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి వేసివిసెలవుల్లో సిఫార్సులేఖల స్వీకరణ పునరుద్దరణ చేయడంతో తొలిరోజు గురువారం పరిమితంగానే లేఖలు అందినట్లు తెలుస్తోంది. శుక్రవారం శ్రీవారికి అభిషేకం సేవ జరగనుండటంతో సాధారణంగానే విఐపి బ్రేక్ దర్శనాలు కేవలం ప్రోటోకాల్ వారికే పరిమితం చేస్తారు. అయితే వేసవిసెలవుల్లో సామాన్యభక్తుల రద్దీ ఉంటుందనే కారణంతో ముందుగానే సిఫార్సులను రద్దుచేసిన విషయం విదితమే. సామాన్యభక్తుల సంఖ్యతగ్గడం, విఐపిల నుండి ఒత్తిడితో చివరకు టిటిడి పాలక >>2

# జూన్ నుంచి 'తల్లికి వందనం'

## పెన్షన్లు పెంచి భారీగా ఇస్తున్నాం

స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

టిడిపి కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్



గురువారం రామరాజుపల్లెలో కార్యకర్తల సమావేశంలో మట్లాడుతున్న మంత్రి లోకేష్

**అనంతపురం, మే 15, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామని అలసత్వం వద్దని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేద్దామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వచ్చే జూన్ నుంచి తల్లికి వందనం అమలు చేస్తామని, కార్యకర్తలకు ఇప్పుడు అండగా ఉంటామని మంత్రి లోకేష్ తెలిపారు. అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని రామరాజు పల్లెలో గురువారం గుంతకల్లు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు, నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తానని హామీ ఇచ్చాను. మాట నిలబెట్టుకునేందుకే మీ ముందుకువచ్చా. 2019 ఎన్నికల్లో మనం ఓటమి పాలయ్యాం. ఆనాడు అసెంబ్లీలో అమరావతి అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు అనగాని సత్యప్రసాద్, డోలా బాలవీరాంజనేయ స్వామి, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్ వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచారు. అందుకే పార్టీ వారి రుణం తీర్చుకోవడం జరిగింది. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 94 శాత సీట్లతో విజయం సాధించాం. గెలిచినప్పుడు అందరూ చప్పట్లు కొడతారు. 2019-24 మధ్య మనం పడిన అవమానాలు మర్చిపోకూడదు. ఏ తప్పు చేయని చంద్రబాబు గారిని 53 రోజుల పాటు జైల్లో అక్రమంగా నిర్బంధించారు. ఎన్నికల్లో ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, పల్నాడులో తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి. కార్యకర్తలు, నాయకులపై అనేక అక్రమ కేసులు పెట్టారు. యువగళంలో నన్ను అనేక విధాలుగా అవమానించారు అని ఆయన ఆరోపించారు.

జగన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్ల సమయం పట్టింది. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు అందిస్తున్నాం. దివ్యాంగులకు రూ.6వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు అందిస్తున్నాం. కోటి మందికి దీపం పథకంద్వారా గ్యాస్ సిలిండర్లు అందజేశాం. ఇప్పుడు నాలుగు నెలలకు ఒకసారి రూ.800 నేరుగా అకౌంట్‌లో జమచేస్తాం. జూన్ మాసంలో తల్లికి వందనం కార్యక్రమం అమలుచేస్తాం. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకువివరించాలి. మెగా డీఎస్సీ ద్వారా 16,247 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేస్తున్నాం. జూన్ మాసం నుంచి పరీక్షలు జరగనున్నాయి. డీఎస్సీ ఆపేందుకు వైసీపీ సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. సమయం పెంచాలంటున్నారు. గతేడాది డిసెంబర్‌లోనే సిలబస్‌ను ప్రకటించడం >>2



గురువారం విజయవాడలో గురుకులాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత

# అన్ని హాస్టళ్లకు ఇక సన్న బియ్యం

## విద్యార్థులకు పురస్కారోత్సవంలో మంత్రి సవిత

కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థుల విజయభేరి

200 మందికి సర్టిఫికెట్లు, 22 మందికి నగదు పురస్కారాలు

**విజయవాడ,మే15,ప్రభాతవాక్తప్రతినిధి:** రాష్ట్రంలో బిసి విద్యార్థుల విద్య కోసం బలమైన పునాదులు వేయటం వల్లే నేటి పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత తెలిపారు. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గురువారం ఏర్పాటు చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన బీసీ హాస్టల్స్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన బిసి సంక్షేమ, మహాత్మ జ్యోతీబా పూలే గురుకులాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించటం గర్వించదగ్గ విషయన్నారు. విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టి వారిలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు >>2

# 3 రోజులు వర్ష సూచన

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే మూడు రోజులుతేలిక పాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారి తెలిపారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో అల్లూరి జిల్లా, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలో రాగల 24 గంటల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం వుందని హెచ్చరించారు. రాబోయే రెండురోజులూ ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాల్లో 40 నుంచి 50కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. రాబోయే ఐదు రోజులు రాష్ట్రంలో కొన్నిచోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. గరిష్ట ఉష్ణోగ్రతల్లో చెప్పుకోదగ్గ మార్పులు ఉండవని, రాబోయే వారం రోజుల్లో ఉష్ణోగ్రతల్లో స్వల్ప తగ్గుదల కనిపించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# సామర్లకోట మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా

**సామర్లకోట మే 15 (ప్రభాతవార్త):** సామర్లకోట మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేశారు. గురువారం ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో తన రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్యకు అందజేశారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ సీటుకు పైభాగంలో ఉన్న దేశ నాయకులు చిత్రపటాలకు ఆమె గౌరవ వందనం చేశారు అనంతరం నాలుగు సంవత్సరాలు పాటు తను సేవలందించిన చైర్ పర్సన్ కుర్చీకి పూలమాలలు వేసి గౌరవంగా తన రాజీనామాను స్పష్టం చేశారు.



గురువారం పొగాకుకు గిట్టుబాటుధర కల్పించాలని ఆందోళన చేస్తున్న రైతులు

# గిట్టుబాటు ధరకోసం ఆగిన పొగాకు వేలం

## రోడ్లపై బైఠాయించి రైతుల ధర్నా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొనకపోతే ఉద్యమం ఉధృతం: వ్యవసాయ కార్మిక సంఘం నేత కెజి మస్తాన్

**కొండపి, మే 15, ప్రభాతవార్త:** కొండపిలోని స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం నేతివారి పాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు వేలానికి బేళ్లను తీసుకొని వచ్చారు. వేలం ప్రారంభంనుంచి పొగాకు ధరలను తగ్గిస్తూ బయ్యర్లు కొనుగోలు చేశారు. మంచి గ్రేడ్ పొగాకును కూడా తక్కువ ధరకి కొనుగోలు జరపడంతో 17 బేళ్ల వేలం ముగిసిన తర్వాత రైతులు వేలాన్ని బహిష్కరించారు. పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని కిట్టుబాటు ధర కల్పించే వరకు వేలంలో పాల్గొనమని వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్‌తో తేల్చి చెప్పారు. వ్యాపారులతో మాట్లాడి ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తామని ఒక రౌండ్ కొనుగోలు చేసే వరకు ధరలు చూడాలని రైతులను కోరాడు. రైతులు అందుకు ససేమేరా అన్నారు. అనంతరం రైతులు కొండపి టంగుటూరు రోడ్డులో ధర్నాకు దిగి ఆందోళన చేశారు.

వేలం నిర్వహణ అధికారి రైతుల పక్షాన నిలిచి వ్యాపారులతో రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కొనుగోలు ప్రారంభించాలని నినాదాలు చేశారు. రైతుల రోడ్డు మీద ధర్నా చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రైతుల వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదని కొంచెం సేపటికి ధర్నా విరమించి రైతులు తమ >>2

# పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

## కూటమి ప్రభుత్వ పాలసీలతో పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి

సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 6వ ఎస్ఐపిబి

ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 35 వేల మందికి ఉద్యోగావకాశాలు

**విజయవాడ, మే 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.గతంలో ఉన్న విధానాలకు భిన్నంగా కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీ మంచి ప్రయోజనకరంగా ఉందన్నారు.ఈ విధానంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి చూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుని వెను వెంటనే ప్రాజెక్టుల స్థాపనకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇప్పటికే కొన్నిసంస్థలు శంకుస్థాపనలు కూడా నిర్వహించినట్లు వివరించారు... మరి కొన్ని కంపెనీలు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామిక వేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇస్తున్నాయి. 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఇప్పటికి 6 సార్లు సమావేశం కాగా, 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 6వ ఎస్ఐపిబి సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి రూ. 33 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**ప్రాజెక్టుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ**

ఎస్ఐపిబి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకువచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలు.. ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు.. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలో అప్ చేయాలి. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్ర స్థాయి పనుల స్థితి >>2

# ఎంబిబిఎస్ సీటు వివాదం: విద్యార్థినికి 7 లక్షల పరిహారం

## హైకోర్టు తీర్పులో జోక్యానికి సుప్రీం కోర్టు నిరాకరణ

**విజయవాడ, మే 15,ప్రభాతవార్తప్రతినిధి:** నీట్ కౌన్సిలింగ్-2022లో అర్హురాలైన విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటును నిరాకరించినందుకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం రూ.7 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. విశ్వవిద్యాలయం దాఖలు చేసిన అప్పీల్లో తాము జోక్యం చేసుకునేందుకు కారణాలు కనిపించడం లేదని పేర్కొంది. న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్,జస్టిస్ రాజేష్ బిందల్‌తో >>2



'మిస్ వరల్డ్' సుందరీ మణులు గురువారం యాదగిరి గుట్టను సందర్శించిన దృశ్యం

# ఎవరు సుప్రీం?

>> ఏర్పాటుచేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాజ్యాంగంలో రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను142వ అధికరణం కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీచేస్తుంది. సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా? రాష్ట్రపతి, గవర్నర్‌లకు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి. రాజ్యాంగంలోని 200వ అధికరణం కింద బిల్లును సమర్పించినపుడు గవర్నర్‌ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలు ఏమిటి? 201 అధికకరణం కింద రాష్ట్రపతి, 200కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా అని ప్రశ్నలువేసారు. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను ఆరాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్‌రవి ఆమోదించకుండా తనవద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్ గరిష్ఠంగా మూడునెలల్లోగా ఆమోదించడమో లేక తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను రాష్ట్రప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జతచేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యంచేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని గవర్నర్ల నిష్క్రియాపరత్వంపై న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపింది. రాజ్యాంగంలోని 142వ అధికరణంద్వారా అటువంటి సంపూర్ణ అధికారాలు సుప్రీంకోర్టు ఉందని జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతోకూడిన ధర్మాసనం తేల్చిచెప్పింది.

# అన్ని హాస్టళ్లకు ఇక సన్న బియ్యం

>> ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలు రావలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అన్నారు. అందుకు అనుగుణంగా టీచర్లు, విద్యార్థులు కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు భావితరాల భవిష్యత్ కోసం పటిష్టమైన విద్యా వ్యవస్థ కోసం పునాదులు వేస్తున్నారన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణా పనులను శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తల్లికి వందనం క్రింద ప్రతి ఇంట్లో చదువుకునే ఆడబిడ్డకు జూన్ 15న రూ. 15,000 అందిస్తామని, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు బిసి సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు, తదితర మౌలిక ఏర్పాట్లు చేసామన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ హాస్టల్స్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల్లో టాయిలెట్స్ నిర్మాణాలు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది పది, ఇంటర్ ఫలితాల్లో బీసీ గురుకులాలు, హాస్టల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అభినందన లన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 109 గురుకులాల్లో 108 గురుకులాలు మా ప్రభుత్వ హయాంలో వచ్చినవేనన్నారు. ఆనాడు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బీసీలను విద్యా పరంగా ప్రోత్సహిస్తే అదే స్ఫూర్తిని ముఖ్యమంత్రి నారా చంద్రాబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరిన్ని బిసి గురుకులాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వం బిసి గురుకులాలు, హాస్టళ్లను మరమ్మ తులు చేయకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. వెనుకబడిన తరగతుల పిల్లలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని హాస్టల్స్‌లో ఏపీఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యార్థుల హాజరు తీసుకుని భోజనం అందిస్తున్నామన్నారు. బిసి యువతకు సివిల్ సర్వీసులో శిక్షణతోపాటు, మెగా డీఎస్సీకి శిక్షణను అందిస్తున్నామన్నారు. విదేశీ విద్యా కూడా అందిస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా మహాత్మ జ్యోతిబా పూలే గురుకులాల్లో చదివామనే చెప్పుకునేందుకు గర్వంగా ఉండాలని, ఎంజేపీ గురుకులాల్లో చదివానని అందరూ గర్వంగా చెప్పుకునేలా విద్యాలయా లను తీర్చి దిద్దుతున్నామన్నారు. పిల్లలకు ఇష్టమైన రంగంలో తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ ను అవసరం మేరకే వినియోగించాలని ఎక్కువగా వినియోగించవద్దని.. ఆ సమయాన్ని విద్యపై కేటాయించి జీవితంలో ఉన్నత విద్యావంతులుగా ఎదిగేందుకు వినియోగించుకో వాలన్నారు. పాఠశాలలు తెరిచిన వెంటనే రాష్ట్రంలో అన్ని బిసి సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. విద్యా దానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ త్యాగాలను మనందరం గుర్తుంచుకోవాల న్నారు. ముందుగా జ్యోతిబా పూలే, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన మురళీ నాయక్‌ల చిత్ర పటాలకు మంత్రి పూల మాలలు అర్పించారు. బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యన్నారాయణ మాట్లాడుతూ ఏ విద్యార్థి అయినా నిరంతరం శ్రమిస్తేనే ఉన్నతంగా తన జీవితంలో స్థిరపడతారన్నారు.

జీవితంలో తపనతోపాటు ఏదైనా సాధించాలనే లక్ష్యం ఉండాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగల్గుతారన్నారు. ముగింపు సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ డి. చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఇదే ప్రతిభను నిరంతరం కొనసాగించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, బిసి సంక్షేమ హాస్టల్స్ నుంచి 200 మందికి బ్యాగులు, సర్టిఫికెట్స్, మెమొంటోలు అందించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన 22 మందికి నగదు పురస్కారాలు అందించారు. ఇందులో 8 మంది బీసీ హాస్టల్స్ కు చెందినవారు కాగా 14 మంది ఎంజేపీ స్కూల్స్, కళాశాలలకు చెందినవారున్నారు.. ప్రథమ బహుమతి పొందిన 12 మందికి ఒక్కొక్కరికీ రూ. 20,000 చొప్పున, 7 మందికి ఒక్కొక్కరికీ రూ. 15,000 చొప్పున, ముగ్గురికి ఒక్కొక్కరికీ రూ. 10,000 చొప్పున నగదు పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకుల డాక్టర్ ఏ. మల్లిఖార్జున్, మహాత్మా జ్యోతీబా పూలే గురుకులాల సొసైటీ కార్యదర్శి పి. మాధవీలత, ఏ. కృష్ణ మోహన్, తదితరలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పల్లెలతోనే స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధ్యం

**విజయవాడ మే 15,ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యర్థాల సమర్ధ నిర్వహణతో రాష్ట్రం లోని అన్ని గ్రామాలను స్వచ్ఛంగా మలిచేలా కార్యాచరణ వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. ప్రతీరోజూ ఇళ్ల నుంచి చెత్తను సేకరించి తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చేలా, పొడి చెత్తను ఏజెన్సీలకు అప్పగించేలా చూడాలని చెప్పారు. ఇందుకు సంబంధించి ఏజెన్సీలను ఆహ్వానించేందుకు వచ్చే నెలలో టెండర్లు పిలవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే తడి చెత్తను ఎక్కడికక్కడ ఎరువుగా మార్చేలా డ్వాక్రా మహిళలకు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. ప్రతి మండల హెడ్ క్వార్టర్‌లోనూ, అలాగే జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలో మొత్తం 52 క్లస్టర్లు ఏర్పాటు

### ఏజెన్సీలు 'పొడి చెత్త'ను సేకరించేలా త్వరలో టెండర్లు

చేసి...చెత్తను గ్రేడింగ్ చేసి దానిని కావాల్సి న ఏజెన్సీలకు విక్రయించడమో, లేదా అక్కడ నుంచి చెత్తను తరలించడమో చేయాలన్నారు. ఏ పంచాయతీలోనూ చెత్తను తీసుకువచ్చి రోడ్డుపై వేయడానికి వీల్లేదని చెప్పారు. సర్క్యులర్ ఎకానమీపై గురువారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి వ్యర్థాల నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించిన పంచాయతీలకు, వ్యక్తులకు అక్టోబర్ 2న అవార్డులు అందించాలని సూచించారు. 2026 అక్టోబర్ 2 కల్లా మొత్తం వ్యవస్థ గాడిలో పడాలన్నారు.

# ఆదాయం వృద్ధి

>> ఆరు పోర్టుల పరిధిలో 8 పారిశ్రామిక నగరాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు కన్సల్టెన్సీల ఎంపిక కోసం టెండర్లు పిలవనుంది. పారిశ్రామిక నగరాల్లో గోదాములు, లాజిస్టిక్ సదుపాయాలను అభివృద్ధి చేయడంద్వారా పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని చెబుతు న్నారు. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం, మూలపేట పోర్టుల పరిధిలో క్లస్టర్లను అభివృద్ధి చేయాలని మారిటైం బోర్డు నిర్ణయించింది. ఓడరేవుల వెంట పారిశ్రామిక నగరాలను అభివృద్ధి చేయటం ద్వారా పట్టణీకరణ జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. పోర్టు కార్యకలాపాలు పెరిగే కొద్దీ భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులను విస్తరించేందుకు వీలుగా ప్రణాళికలు ఉంటాయి. ఆ పరిధిలోని భూముల లభ్యత, ఇతర అంశాలపై కన్సల్టెన్సీ సంస్థలు నివేదికలు సమర్పిస్తాయి. చివరికి మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా క్లస్టర్లను నివాస ప్రాంతాలు, గోదాములు, ఆఫీస్ స్పేస్, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా జోన్లుగా విభజించనున్నారు. వాటిని పి4 (పీపుల్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

పోర్టు కేంద్రంగా చేసుకుని 100 కిలోమీటర్ల పరిధిని ప్రాక్సిమల్ ఏరియాగా నిర్ణయించింది. అయితే పోర్టు నుంచి 25 కిలోమీటర్ల పరిధిలో నగరాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో క్లస్టర్ల అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు, మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. ప్రాక్సిమల్ ఏరియాగా గుర్తించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఎక్కడెక్కడ ఏ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలనే దాన్ని కన్సల్టెన్సీలు ప్రతిపాదిస్తాయి. ఆ పరిధిలో భూముల లభ్యత, ఇతర అంశాలపై నివేదికలు సమర్పిస్తాయి. విశాఖపోర్టు ప్రాక్సిమల్ ఏరియాలో క్లస్టర్ అభివృద్ధి ప్రణాళికను ఏపీఐఐసీ తయారు చేయనుంది. మిగిలినచోట్ల మారిటైం బోర్డు ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# గిట్టుబాటు ధరకోసం ఆగిన పొగాకు వేలం

>> గ్రామాలకు తిరిగి వెళ్లారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మొదటి రౌండు పొగాకు వేలంలో ఎక్కువ ధర పలికినప్పుడు బోర్డు కేవలం రెండు బేళ్లకు మాత్రమే అనుమతి ఇచ్చిందని,ధరలు లేనప్పుడు ఐదు బేళ్లకు అనుమతినిచ్చిందని అన్నారు. వేలం ప్రారంభంలో కేజీ ధర రూ 240 పలికిన బేళ్లు ఈ రోజు కేవలం 210 రూపాయలు పలుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత తక్కువ ధరకు అమ్మితే కూలీలకు కూడా డబ్బులు సరిపోవని, తక్కువ ధరకు బేళ్లు అమ్ముకొని కూలీలకు కూడా డబ్బులు సరిపోక కూలీలకు సమాధానం చెప్పుకోలేని స్థితిలో రైతుల ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే ధరలు కొనసాగితే పొగాకు రైతు తీవ్ర అప్పులో ఊబిలో కూరుకుపోతారని వెంటనే అధికారులు ప్రభుత్వాలు స్పందించి మద్దతు ధర కల్పించే విధంగా రైతుల పక్షాన ఉండాలన్నారు.

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు రైతులకు మద్దతు ధర ఇవ్వాలి..**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దిగివచ్చి పొగాకు రైతులకు మద్దతు ధర ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కేజీ మస్తాన్ డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడాల్సి న బోర్డు అధికారులు వ్యాపారులతో లోపాయ కారీ ఒప్పందం కుదుర్చుకొని రైతులను మోసం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్‌ద్వారా కొనుగోలుచేసి రైతులను ఏవిధంగా ఆదుకు న్నారో, ఈ కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి పొగాకు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతులకు మద్దతు ధర కల్పించకపోతే రానున్న రోజులలో ఉద్యమాలని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

**గ్రామానికి వెళ్లి రైతులతో చర్చలు జరిపిన అధికారులు..**

వేలాన్ని బహిష్కరించి తమ గ్రామానికి వెళ్లిన రైతులతో వేలం నిర్వహణ అధికారి జి. సునీల్ కుమార్, కొండపి బోర్డు పొగాకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు భాస్కర్, పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య నేతివారిపాలెం రైతులతో చర్చించారు. పొగాకు మద్దతు ధరతో కొనుగోలు చేసే విధంగా వ్యాపారులతో మాట్లాడి మంచి ధర పలికే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు తిరిగి వేలం కేంద్రానికి వచ్చారు. రైతులు తిరిగి రావడంతో వేలాన్ని ప్రారంభించారు.

పొగాకు ధరలు దారుణంగా పడిపోయాయి. మంచి గ్రేడ్ పొగాకు కూడా ధరలు దిగోస్తున్నాయి. ఇదే ధరలు కొనసాగితే కూలీలకు ఇవ్వడానికి కూడా డబ్బులు సరిపోవు. రైతుల నష్టపోకుండా పొగాకుకు మంచి ధర కల్పించాలి. వ్యాపారులు కుమ్మక్కై ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.. కనీస మద్దతు ధర ఇవ్వడం లేదు. వేలం ప్రారంభంలో 240 పలికిన పొగాకు ఈరోజు 210 పలుకుతుంది. వేలం ప్రారంభంలో పలికిన ధరతో అయినా కొనుగోలు చేస్తే రైతులు నష్టపోకుండా ఉంటారు.

# సిఫార్సు లేఖల పునరుద్ధరణ

>> మండలి, అధికారులు ప్రత్యామ్నాయంగా ఆలోచన చేసి సిఫార్సు లేఖలను పునరుద్ధరించారు. 15వతేదీ గురువారం నుండి ఈ లేఖలు తిరిగి స్వీకరించి 16వతేదీ నుండి దర్శనాలు కల్పిస్తారు. అయితే శుక్రవారం రోజు కావడంతో పరిమితంగానే లేఖలు అనుమతించి వీలైనంత వరకు తక్కువమంది భక్తులకు విఐపి బ్రేక్ దర్శనాలు చేయించేందుకు చూస్తున్నారు.. కాగా వేసవిసెలవులు ముగిసేవరకు వారాంతం శుక్ర, శని, ఆదివారాల్లో సామాన్యభక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉండటంతో ఆ మూడురోజులు సిఫార్సు లేఖలు రద్దుచేసే ఆలోచనతో కూడా టిటిడి ఉంది. వేసవి సెలవుల రద్దీతో గురువారం సాయంత్రానికి సామాన్యభక్తుల రద్దీ మోస్తరుగాఉంది. వైకుంఠంలో 18కంపార్టుమెంట్లలో భక్తులు ఉన్నారు. వీరికి 8గంటలు దర్శనం సమయం కేటాయిస్తున్నారు. దీంతో తాత్కాలికంగా తిరిగి సిఫార్సు లేఖలు పునరుద్దరించడంతో గురువారం భక్తుల రద్దీకూడా పెరిగింది. సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా నిర్ణయాలు ఉంటాయని కూడా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. కాగా బుధవారం రాత్రివరకు 74,020మంది భక్తులకు మహాలఘులో శ్రీవారి దర్శనం కల్పించారు. గురువారం సాయంత్రం 6గంటల వరకు 42వేలమంది భక్తులు దర్శనం చేయించారు. ఇప్పటికీ సాధారణంగా ఉన్న రద్దీ వారాంతం, వేసవిసెలవులు ముగింపుకు చేరుకునే సమయంలో విపరీతంగా పెరిగే అవకాశం ఉంది.

## విజయవాడలో నేటి సాయంత్రం 'భారత్ శౌర్య త్రివర్ణ యాత్ర'

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో నేడు తేదిసాయంత్రం 'భారత్ శౌర్య త్రివర్ణ యాత్ర' నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎన్డీఏ కూటమి నేతలు ర్యాలీలో పాల్గొననున్నారు. ఈ త్రివర్ణయాత్ర విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియం నుంచి ప్రారంభమై బెంజ్ సర్కిల్ వరకు కొనసాగుతుంది. ఆపరేషన్ సింధూరకు మద్దతుగా, దేశ సమగ్రత, జాతీయ సమైక్యతను ఆకాంక్షిస్తూ ఈ యాత్ర సాగుతుంది.

## తుర్కియేలో భూకంపం

**అంకారా, మే 15:** తుర్కియేలో భూప్రకంపనలు సంభవించాయి. కొన్యా ప్రావిన్స్‌లోని కులు జిల్లాకేంద్రానికి 14 కిలోమీటర్ల దూరంలోభూమికంపించింది. రిక్టర్ స్కేలుపై తీవ్రత 5.2గా నమోదయింది. రాజధాని అంకారాతోపాటు సమీప నగరాల్లోనుప్రకంపనలు వచ్చాయి. దీనితో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు భయంతో ఇళ్లు ఆఫీసులనుంచి బయటకు పరుగులుతీసారు. అయితేనష్టానికి సంబంధించి ఎటువంటిన మాచారం లేదని రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నా యని స్థానిక విపత్తునిర్వహణ విభాగం ఎఎఫ్ఎడి వెల్లడించారు.

## వారం - వర్జ్యం

తేది : 16-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
చవితి తె.5.13
మూల సా.4.05
వర్జ్యం రా.2.19-తె.4.01
దు.8.12-9.04, 2) మ.12.30-మ.1.22
శుభసమయం : ఉ.9.15-9.45, సా.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కొత్త, కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం:** కుటుంబసభ్యులు సహాయ సహకారాలు అందిస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. పెట్టుబడులలో తొందరపాటు వద్దు. శ్రమ పెరుగుతుంది.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పనులలో ఆటంకాలతో ఎదురై చికాకులు పెడతాయి. అనుకోని ఖర్చులు పెరుగుతాయి. మానసిక ఆందోళన.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారంఅందుకుంటారు.

**తుల :** తండ్రి నుండి ఆస్తిలాభం పొందుతారు. బాకీలు వసూలవుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. కష్టపడ్డా ఫలితం ఉండదు.

**ధనుస్సు:** ఆదాయం తగ్గుతుంది. ఉద్యోగా లలో స్వల్ప మార్పులు వుంటాయి. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఊరట కలిగిస్తుంది.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. నూతన వ్యక్తులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి.

**మీనం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగా లలో స్థానమార్పులు వుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం ఎపి ఇసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న సెట్ ఛైర్మన్ సుదర్శన్‌రావు

# ఎపి ఇసెట్ ఫలితాలు విడుదల

## సత్తా చాటిన బాలురు, క్వాలిఫై అయిన 93.26శాతం విద్యార్థులు

**అనంతపురం సిటీ, మే 15 ప్రభాతవార్త:** ఎపి ఇ సెట్ 2025 ఫలితాలను గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ట్విట్టర్ ద్వారా విడుదల చేయగా, ఎపి ఇ సెట్ ఛైర్మన్, జెఎన్‌టియుఎ విసి సుదర్శన్‌రావు జెఎన్‌టియుఎలో అధికారికంగా విడుదల చేశారు. ఏపి ఇసెట్‌కు 34,228 మంది విద్యార్థులు హాజరు కాగా 31,922 మంది క్వాలిఫై కాగా, 93.26 శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లుచైర్మన్ సుదర్శన్‌రావు పేర్కొన్నారు. ఏపి ఈసెట్‌లో బాలురు అత్యధిక విభాగాలలో మొదటి ర్యాంక్‌లను సాధించారు. అగ్రికల్చర్, ఇంజినీరింగ్ విభాగంలో నళిని, బయోటెక్నాలజీలో దాసరి భవాని శంకర్, సెరామిక్ టెక్నాలజీలో కార్తిక్, కెమికల్ ఇంజినీరింగ్‌లో శశాంక్, సివిల్ ఇంజినీరింగ్‌లో బాలరాజు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో శ్రీరామతేజ, ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో పద్మాకర్, ఎలక్ట్రానిక్, కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో రేవతి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎస్టిమెంటేషన్ ఇంజినీరింగ్ విభాగంలో రాకేష్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో కార్తిక్, మెటలాజికల్ ఇంజినీరింగ్ విభాగంలో అభిషేక్, మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో బాలమహేష్, డిఎస్‌సి మేథమేటిక్స్‌లో గంగాభవాని, ఫార్మసీ విభాగంలో కీర్తిలు మొదటి ర్యాంకులు సాధించారు. పరీక్ష ఫలితాల కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, కన్వీనర్ దుర్గా ప్రసాద్, భానుమూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఆర్థర్ కాటన్‌కు సిఎం చంద్రబాబు నివాళి



**విజయవాడ,మే15ప్రభాతవార్తప్రతినిధి:** బ్రిటిష్ ఇరిగేషన్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నివాళులు అర్పించారు. ఈమేరకు సోషల్ మీడియా మాధ్యమం వేదికగా ట్వీట్ చేశారు. ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను సర్ ఆర్థర్ కాటన్ నిర్మించారని చెప్పారు. కాలువలు నిర్మించి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి సర్ ఆర్థర్ కాటన్ కృషిచేశారని అన్నారు. ఆయన చేసిన సేవలను ఎవరూ మర్చిపోలేరని కొనియాడారు. ఒక వ్యక్తి తలచుకుంటే ఎన్ని అద్భుతాలు చేయొచ్చో కాటన్ మహాశయుడు రుజువు చేశారని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వేగంగా అడుగులు

>> గతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. తద్వారా ఏ ప్రాజెక్టు ఏస్థాయిలో ఉంది అనేది తెలుసుకోవచ్చు. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ రావాలి. ఎస్ఐపిబి సమావేశాల్లో కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు... ఇప్పటికే ఆమోదం తెలిపి ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రోగ్రెస్ వివరించాలి అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**50 వేల హోటల్ రూములు లక్ష్యం**

టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై సిఎం చంద్రబాబు మాట్లాడుతూ టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, రూముల కొరత ఉంది. పెద్దఎత్తున హుటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యమన్నారు.. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. కారవాన్స్‌కు సంబంధించి పాలసీని కూడా సిద్ధం చేసి అమల్లోకి తేవడం ద్వారా కొత్త పర్యాటకులకు కొత్త అనుభూతి కలుగుతుంది. తద్వారా పర్యాటక ఆదాయం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా దేవాలయాలకు వచ్చే వారికి మంచి వసతి అనేది చాలా ముఖ్యం. కుటుంబాలతో వచ్చే వారు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతారవణంలో ఉండాలి అనుకుంటారు. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యం పెంచే చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. అదే విధంగా గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్వహిస్తున్న హారతుల కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక శోభ పెంచేలా చేపట్టాలి అని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామికరంగంపై మాట్లాడుతూ... వ్యవసాయ వ్యర్థాలను కొన్ని చోట్ల తగలబెడుతున్నారు... దీన్ని నివారించాల్సి ఉంది. చిన్నచిన్న ప్లాంట్ల ద్వారా అగ్రికల్చర్ వేస్ట్‌ను సర్క్యులర్ ఎకానమీగా మార్చాలి. అగ్రికల్చర్ వేస్ట్‌ను సద్వినియోగం చేసుకునే పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి అని సిఎం సూచించారు.

# విద్యార్థినికి 7 లక్షల పరిహారం

>> కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. మరోవైపు హైకోర్టు తీర్పును ఉదాహరణగా చూపి భవిష్యత్తులో ఇతరులెవరూ పరిహారం పొందడానికి వీల్లేదని స్పష్టం చేసింది. వైద్య విద్యలో ప్రవేశాల కోసం 2022లో నీట్ రాసిన నెల్లూరుకు చెందిన రేవూరు వెంకట ఆశ్రిత..ఎస్‌సిసి ఓపెన్ మహిళా కేటగిరీ కింద ఎంబిబిఎస్‌లో ప్రవేశానికి ధరఖాస్తు చేసుకున్నారు. ఎస్‌సిసిలో తనకంటే తక్కువ మెరిట్,నీట్‌లో తక్కువ మార్కులొచ్చిన మరో విద్యార్థినికి నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాలలో సీటు కేటాయించడాన్ని హైకోర్టులో సవాల్ చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన హైకోర్టు...ఆశ్రిత కంటే తక్కువ మార్కులొచ్చిన విద్యార్థినికి సీటు కేటాయించడం చట్టవిరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న తేల్చి చెప్పింది. వర్సిటీ అధికారుల చర్యలతో ఎంబిబిఎస్ సీటు కోల్పోయి డెంటల్ కోర్సులో చేరిన ఆశ్రితకు నష్టపరిహారం కింద రూ.7 లక్షలు చెల్లించాలని వైద్య విశ్వవిద్యాలయాన్ని ఆదేశిస్తూ తీరు ్వ చెప్పింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ మార్చి 6న ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం దాఖలు చేసిన పిటీషన్‌పై విచారించిన సుప్రీం కోర్టు ధర్మాసనం...హైకోర్టులో జోక్యం చేసుకోవడానికేమీ లేదని స్పష్టం చేసింది.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో సజ్జల భార్గవరెడ్డికి చుక్కెదురు

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిధిలో తనపై నమోదైన కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైకాంగ్రెస్‌పార్టీ నేత సజ్జల భార్గవ్ రెడ్డికి చుక్కెదురైంది. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులో మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ సజ్జల భార్గవ్ రెడ్డి సుప్రీంకోర్టులో విచారణ దాఖలు చేశారు. భార్గవ్ పిటిషన్‌పై జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్‌తో కూడన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. సీనియర్ న్యాయవాదులు ఎవరు అందుబాటులో లేని కారణంగా ఈ కేసు వాయిదా వేయాలని సుప్రీం ధర్మాసనాన్ని సజ్జల భార్గవ్ తరపు న్యాయవాది కోరారు. ఎస్సీ, ఎస్టీ కేసు కాబట్టి ట్రయల్ కోర్టుకే వెళ్లాల్సి ఉంటుందని సూచించింది. ఇక్కడ విచారణ కుదరదని తెల్చి చెప్పంది. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది వాదనల కోసం ఈ కేసును వచ్చే వారానికి ధర్మాసనం వాయిదా వేసింది.

# జూన్ నుంచి 'తల్లికి వందనం'

>> జరిగింది. జగన్ రెడ్డికి అసలు సిలబస్ అంటే ఏంటో తెలియదు. స్థానికులకే పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. రూ.22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేస్తున్నాం. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ఎన్నికల అనంతరం ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించేందుకు కూడా కష్టపడాల్సి న పరిస్థితి. కేంద్రం, చంద్రబాబు బ్రాండ్‌తో ప్రభుత్వాన్ని నడుపుకోగలగుతున్నాం. చంద్రబాబు బ్రాండ్‌తో పరిశ్రమలు వస్తున్నాయి. ఎన్నడూలేని విధంగా రూ.3,800 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టు పనులు చేపట్టి పూర్తిచేయడం జరుగుతోంది. రాయలసీమ అభివృద్ధిపట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. అనంతలో రూ.22వేల కోట్లతో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ రాబోతోంది. మంత్రి నారా లోకేష్ విద్యాశాఖలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారు. టైం మేనేజ్‌మెంట్‌లో చంద్రబాబుతో పోటీపడుతున్నారు. పనితీరు చాలా స్ట్రైట్ గా ఉంటుంది. నాయకుల కంటే కార్యకర్తలకే ఎక్కువ సమయం ఇస్తున్నారు. మరో 30 ఏళ్ల పాటు బలమైన నాయకత్వాన్ని తయారుచేసే పనిలో ఉన్నారని, ఇందుకు లోకేష్ గారికి మద్దతుగా నిలబడదామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జోనల్ కో ఆర్డినేటర్ కోవెలమూడి రవీంద్ర, గుంతకల్లు నియోజకవర్గ పరిశీలకుడు తిమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో యువతను ప్రోత్సహిస్తాం

## జూన్ 1 నాటికి నామినేటెడ్ పదవులు పూర్తి: సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీలో యువరక్తాన్ని ప్రోత్సహించేలా నిర్ణయాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.జూన్ 12 నాటికి నామినేటెడ్ పదవులన్నీ పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.మహానాడు ముందస్తు ఏర్పాట్లు దృష్ట్యా ఈ రోజు ఉదయం తన వ్యక్తిగత కార్యాలయంలో అందుబాటులో ఉన్న మంత్రులు,పార్టీ కీలక నేతలతో ఆయన సమావేశ నిర్వహించారు. లోకేశ్ నేతృత్వంలోని మంత్రులు, మహానాడు నిర్వహణ కమిటీ బాధ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనేక సవాళ్లు, సంక్షోభాలు ఎదుర్కొని అధికారంలోకి వచ్చామన్న సిఎం ఏడాది కాలంలో అనుకున్న దాని కంటే మెరుగైన పాలన అందించామని తెలిపారు. మహానాడులో పార్టీ వ్యవహారాలు, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చ జరగాలన్నారు. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో పార్టీ సాధించిన విజయాలపైనా చర్చించాలన్నారు. మొదటి రోజు పార్టీ పరమైన అంశాలపై, రెండోరోజు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ఇచ్చిన సంక్షేమాలపై చర్చ జరగాలని తెలిపారు. మూడో రోజు లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అందరికీ అవగాహన కలిగించేలా తీర్మానాలు ఉండాలని సూచించారు. మహానాడుకొచ్చే ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు వసతి, రవాణాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. తొలిసారి కడపలో నిర్వహిస్తున్న మహానాడు చరిత్రలో నిలిచిపోయేలా జరపాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాయలసీమ ప్రజల గుండెల్లో పార్టీ బలంగా ఉందని దానికి కారణం తెలుగుదేశం ఆవిర్భావంతరవాత ఆ ప్రాంతంలో వచ్చిన మార్పులేనని అభిప్రాయపడ్డారు. రాయలసీమలో ఫ్యాక్షనిజం అంతం చేసిన చరిత్ర టిడిపిదేనని స్పష్టం చేశారు. రాయలసీమకు సాగునీరు ఇవ్వడం ద్వారా అక్కడి స్థితిగతులు మార్చాలని మొదట ఎన్టీఆర్ సంకల్పం చేశారన్నారు. హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగు గంగ, ముచ్చుమర్రి లిఫ్ట్ వంటి ప్రాజెక్టులు టిడిపి హయాంలో చేపట్టినవేనని గుర్తు చేశారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రాయలసీమలో కరవుకు సమాధానం చెప్పామని తెలిపారు. రాజకీయ సుపరిపాలన దిశగా కూటమి పాలన సాగుతుందన్నారు, అది కడపలో జరిగే మహానాడు వేదికగా ప్రతిబింబించాలన్నారు. రాయలసీమకు సాగునీళ్లిచ్చి ఫ్యాక్షనిజాన్ని అంతం చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.రాయలసీమకు సాగునీరు ఇవ్వడం ద్వారా అక్కడి స్థితిగతులు మార్చాలని మొదట ఎన్టీఆర్ సంకల్పం చేశారన్నారు. హంద్రీనీవా, గాలేరునగరి, తెలుగు గంగ, ముచ్చుమర్రి లిఫ్ట్ వంటి ప్రాజెక్టులు టిడిపి హయాంలో చేపట్టినవేనని గుర్తు చేశారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రాయలసీమలో కరవుకు సమాధానం చెప్పామని తెలిపారు. నేడు డ్రిప్ లేని ప్రాంతాన్ని రాయలసీమలో మనం చూడగలమా అని అన్నారు. 2014 తరువాత టిడిపి పాలనలో 12 వేల కోట్లకు పైగా నిధులను రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు పెట్టి గొప్ప ఫలితాలు సాధించామన్నారు. కరువు సీమను సస్యశ్యామలం చేస్తున్నాం పారిశ్రామికీకరణకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కడప జిల్లా కొప్పర్తిలో పారిశ్రామిక హబ్, కర్నూలు జిల్లా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్, అనంతపురం జిల్లాలో కియా, విండ్ పవర్, సోలార్ ద్వారా ప్రగతిని వేగవంతం చేశామన్నారు. కడప, కర్నూలు ఎయిర్ పోర్టు నిర్మించింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమేనని గుర్తుచేశారు. హార్టికల్చర్ ద్వారావచ్చే మార్పులతో రాయలసీమ ప్రజలు కోనసీమ రైతులను అధిగమిస్తారని అభిప్రాయపడ్డారు.

## సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

### 26 వరకు నిర్వహణ




**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** సరస్వతి నది పుష్కరాలు గురువారం నుంచి 26 వరకు జరగనున్న నేపథ్యంలో కాళేశ్వరం, త్రివేణి సంగమ యాత్రకు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.వై దానం ఓ ప్రకటనలో తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుల్లో రూ.1999, ఇంద్ర ఏసీ బస్సులో రూ.2599 టికెట్ ధరగా నిర్ణయించారు. ఇవి బస్సు ఛార్జీలు మాత్రమే నని, భోజనం, ఇతర వసతులు భక్తులే చూసుకోవాలన్నారు. భక్తులు తమ సీట్లను ఆన్‌లైన్‌లో సమీప బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ అధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల వద్ద బుక్ చేసుకోవచ్చన్నారు.


ఈ బస్సులు 16న రాత్రి 10 గంటలకు పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో బయలుదేరి ఖమ్మం, వరంగల్, భూపాలపల్లి మీదుగా మరుసటి రోజు ఉదయం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటాయి. భక్తులు పుష్కర స్నానం చేశాక, ముక్తేశ్వర స్వామి దర్శనం అనంతరం ధర్మపురిలోని లక్ష్మీనరసింహాస్వామి, కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ రాజన్న ఆలయాలను దర్శించుకొని రాత్రి అక్కడే బస చేయాలి. మూడో రోజు ఉదయం వరంగల్‌లోని భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి, రామప్ప ఆలయ సందర్శన తర్వాత నాలుగో రోజు ఉదయం విజయవాడకు చేరుకుంటాయి. వివరాలకు 80742 98487, 93903 98475 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు. తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నేటి (గురువారం) నుంచి సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి.

## పిఎస్ఆర్ బెయిల్‌పై సిఐడి కౌంటర్ దాఖలుకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మే15, పభాతవార్తప్రతినిధి:** ముంబయి నటిని వేధించిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి హైకోర్టు వాయిదా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ముంబయి నటిని, ఆమె తల్లి దండ్రుల అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించారన్న కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టయ్యారు. ప్రస్తుతం పీఎస్ఆర్ ఆంజనేయులు విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.1/టి.ఓ/2025-26 తేది: 14.05.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) డివిజను, ఏలూరు పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణము చేయుటకు అంచనా విలువ: రూ.18.50 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు స్వీకరించు తేదీలు: 21.05.2025 నుండి 28.05.2025, మ.3గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును. ఫోన్: 9440818053.
సం/-, కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ), ఏలూరు.
DIPR.NO. 16380/CL/ADVT/1/1/2022-23 తేదీ: 15.05.2025

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీ అడ్డగర్ల విజయకృష్ణ, తండ్రి : శ్రీ అడ్డగర్ల వెంకట సుబ్బారావు, డి.నెం. 1-176, మసీద్ రోడ్డు, ఆరుగొలను గ్రామం, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా - 534146.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 26-07-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.16-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.24,29,585/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.17.07.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.28.01.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.02-02-2022న (ఆంధ్రజ్యోతి : పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.26-07-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3709/2014, తేది.12.05.2014 ప్రకారం శ్రీ అడ్డగర్ల విజయకృష్ణ, తండ్రి : శ్రీ అడ్డగర్ల వెంకట సుబ్బారావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి : పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రీ, తాడేపల్లిగూడెం మండలం, ఆరుగొలను గ్రామ పంచాయితీ, ఆరుగొలను గ్రామం లోని ఆర్.ఎస్.నెం.478/11,12 లోని 266 చ॥గు॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. హద్దులు: తూర్పు: చిక్కాల గణపతి గారి స్థలం, పడమర: గోపిశెట్టి రామలక్ష్మి గారి భూమి, ఉత్తరం: అడ్డగర్ల రమణ గారి స్థలం, దక్షిణం: అడ్డగర్ల భీష్ముడు గారి స్థలం.
తేది: 06-05-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



గురువారం సిఎంను కలిసిన జైరాజ్ ఇస్పాత్ ప్రతినిధులు

## సిఎంను కలిసిన జైరాజ్ ఇస్పాత్ ప్రతినిధులు

### ఉక్కు పరిశ్రమ ప్రారంభంపై చర్చ

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లాలో అత్యాధునిక ఉక్కు తయారీ పరిశ్రమ ప్రారంభం గురించి సిఎం చంద్రబాబుతో జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ యాజమాన్యం చర్చించింది. ఆ సంస్థ వ్యవస్థాపకుడు,ఎండీ ఎస్‌కె గోయెంకా,సీనియర్ మేనేజ్‌మెంట్ బృందం సిఎంను కలిసింది. దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఉక్కు తయారీ కంపెనీల్లో ఒకటిగా జైరాజ్‌కు గుర్తింపు ఉంది. నాణ్యమైన టిఎంటి బార్‌లు, స్ట్రక్చరల్ స్టీల్ ఉత్పత్తులు చేస్తున్నాం.రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి,ఉపాధి కల్పనకు కంపెనీ మద్దతుగా ఉంటుంది అని సిఎం జైరాజ్ బృందం తెలిపింది.

## మహిళలకు ఆత్మస్థైర్యం కలిగించడమే లక్ష్యం

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి మీనాక్షి లేఖి



ప్రసంగిస్తున్నకేంద్ర మాజీమంత్రి మీనాక్షి లేఖి

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఆత్మస్థయిర్యాన్ని కలిగించడం,వారి మనో భావాలను గుర్తించి సామాజికంగా అండగా నిలవాలన్నదే భారతీయ జనతా పార్టీ కీలక లక్ష్యమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు కేంద్ర మాజీ మంత్రి మీనాక్షి లేఖీ తెలిపారు.పరిపాలన, స్వతంత్ర వారికి ప్రధాని నరేంద్రమోడీ కల్పిస్తారన్నారు.ఢిల్లీలాంటి కీలక రాష్ట్రాలకు సమర్ధవంతమైన మహిళా ముఖ్యమంత్రిని తమ పార్టీ నియమించిందన్నారు.అన్నింటికి మించి అపార మేధో సంపత్తి ఉన్న ద్రౌపది ముర్ము ఈ దేశ రాష్ట్రపతిగా నియమించిందన్నారు.భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయం లో అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకలు ఏర్పాటుకు వర్క్ షాప్ బిజెపి రాష్ట్ర చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి అధ్యక్షతన జరిగిందిఅహల్యా భాయి పై పిపిటి ని మీనాక్షి లేఖీ వివరించారు 30సంవత్సరాల పరిపాలనలో అహల్య భాయి ఆలోచనలతో వికసిత్ రాష్ట్రంగా తీర్చి దిద్దారనీ, వికసిత్ రాష్ట్రం గా ఉండాలనే ఆలోచనలతో 200 సంవత్సరాల క్రితమే అహల్య భాయి ముందు చూపు తో పరిపాలించారనీ, అహల్య భాయి ఒక మహిళగా సమాజం కోసం ఎంతగానో కృషి చేసారనీ పేర్కొన్నారు. బిజెపి ఎపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆర్థిక శక్తిగా భారత దేశాన్ని తీసుకెళ్లాలంటే మౌలిక సదుపాయాలు సమాకుర్చుకోవాలి అలాంటి ఆలోచనలు ఆనాడు అహల్య భాయి అలోచించి వాటిని అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేసారనీ పేర్కొన్నారు. పరిశ్రమలు పెట్టుబడులు రావాలంటే ఇలాంటి మోలిక సదుపాయాలు ఎంత అవసరమో గమనించి వాటి పై ఆనాడే దృష్టి పెట్టారుమహిళలు అభివృద్ధి, వారి సంక్షేమం కోసం చట్టసవరణలు చేసారు భర్తలు చనిపోయిన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భర్త ఆస్తి ఆ భార్య కి హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకొచ్చారనీ అన్నారు. బ్రిటిష్ గవర్నర్ రచించిన బుక్ లో అహల్య భాయి గురించి ఒక వాక్యం చెప్పారనీ, నుంచి భువి కేగిన దైవాంశ సంభూతురాలని పేర్కొన్నారు. అహల్య భాయి అతి చిన్న వయసుల్లోనే పీశ్వా లు వెళ్తుంటే పరికిణి ని పూర్తిగా పరిచి మట్టితో చేసిన శివుడి ప్రతిమని కాపాడటానికి నిలబ డ్డారుపీశ్వాలు వస్తే అందరు లోపలికి వెళ్ళిపోతే అహల్య భాయి మాత్రం ఎంతో ధైర్య సాహసం ప్రదర్శించి తాను నిర్మించిన వాటికోసం నిలబడ్డారు. 30సంవత్సరాల పరిపాలనలో ఎటువంటి యుద్ధాలు చేయకుండా పీశ్వా లాంటి వారి హృదయాలని గెలుచుకున్న మహిళగా పేరు తెచ్చుకున్నారు. దేశ వ్యాప్తంగా అహల్య భాయి ప్రభావం ఎంతగానో ఉండేది. బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ట శివన్ నారాయణ, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## అగ్గిపెట్టెలో పట్టుచీరె

### కనకదుర్గమ్మకు బహూకరించిన సిరిసిల్ల చేనేత కళాకారుడు



అగ్గిపెట్టెలో సమకూర్చిన అమ్మవారి పట్టుచీరను ప్రదర్శిస్తున్న నల్ల విజయ్‌కుమార్

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** బెజవాడ శ్రీ కనక దుర్గమ్మవారికి చేనేత కార్మికులైన భక్తులు అగ్గిపెట్టెలో పట్టు చీర సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల వాస్తవ్యుడైన చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ వారితండ్రి నల్ల పరంధాములు వారసత్వానికి పునికిపుచ్చుకొని చేనేత కళారంగంలో అగ్గిపెట్టలో చీరమరియు శాలువను, కుట్టు లేకుండా లాల్చిపైజామా మరియు జాతీయ జెండాను అంతేకాకుండా మూడు కొంగుల చీరను మరియు ఊసరవెల్లిలా రంగులు మార్చే చీర మరియు సుగంధ ద్రవ్యాల సువాసన వచ్చే చీర, దబ్బనంలో దూరిపోయే చీర, బంగారం, వెండి చీరలు రూపొందించిన అద్భుతమైన కళాకారుడు. ఈ చేనేత కుటుంబం ప్రతి రెండేళ్లకోసారి వారి ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ కనక దుర్గ అమ్మవారు ఆశీర్వచన కోసం రావడం ఆనవాయితీ అని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు చీర తయారుచేసి అమ్మవారికి అందించడం జరిగినది. చీర బరువు100 గ్రాములు, దీని పొడవు ఐదున్నర మీటర్లు మరియు వెడల్పు 48 ఇంచులు. దీనిని పూర్తిగా పట్టు దారాలతో మరియు గోల్డ్‌జరి వాడడం జరిగిందని, దీనిని తయారు చేయడానికి సమయం సుమారుగా ఐదు రోజులుపట్టిందని నల్ల విజయ్‌కుమార్ తెలిపారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ వీరినిఅభినందించి, అమ్మవారి ప్రసాదములను అందించారు.

## దుర్గమ్మను దర్శించుకున్న హోంమంత్రి అనిత

**విజయవాడ, మే, 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయ వాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించు కున్నారు. జగన్మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి పట్టుచీర సమర్పించి మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం హోంమంత్రి అనితకు వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ నూతన ఈవో శీనా నాయక్ అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం చిత్రపటం అందజేశారు. ఆలయం క్యూలైన్లలో భక్తులను ఆత్మీయంగా పలకరించి అమ్మ సన్నిధిలో వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.అమ్మవారి దర్శ నం అనంతరం హెంమంత్రి అనిత వెలగపూడి సచివాలయానికి వెళ్లారు. అక్కడ ప్రజలను కలిసి వారి గ్రీవెన్స్ స్వీకరించారు. అనంతరం 2వ బ్లాక్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న హెంశాఖ కార్యాలయాన్ని హోంమంత్రి అనిత




హోంమంత్రి అనితకు అమ్మవారి శేషవస్త్రాన్ని అందజేస్తున్న ఇఒ శీనా నాయక్

ఆకస్మికంగా పరిశీలించారు. ఫైళ్లు, రికార్డులను గురించి అడిగి తెలుసుకున్నారు. హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజీత్‌తో కలిసి పరిశీలించారు.

## ఎట్టకేలకు రైల్వే బడ్జెట్ నిధుల రైలు వచ్చేసింది

### విశాఖ రైల్వే జోన్‌కు ఐదేళ్ల క్రితం నాటి పాతనిధులతోనే సరి



**గుంతకల్లు రైల్వే,మే 15,ప్రభాతవార్త:** రైల్వే అధికార యంత్రాంగం నాలుగు మాసాలుగా ఎదురుచూస్తున్న రైల్వే బడ్జెట్ నిధుల రైలు ఎట్టకేలకు వచ్చేసింది. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రస్తుత 2025-26ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ పాత పింక్ బుక్ విధానానికి బదులు ప్రస్తుత ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రత్యేకంగా రూపొందించిన కంసాలిటేడ్ బడ్జెట్ స్టేట్‌మెంట్ లో మంజూరు చేసింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో సమర్పించిన బడ్జెట్ రైల్వే శాఖకు నిధులు కేటాయించిన విషయం పాఠకులకు విధితమే. అయితే ప్రతి ఏటా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన వారంలోపు ఆయా ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కేటాయించే నిధుల విడుదలకు సంబంధించి పింక్ బుక్‌లో పొందుపరిచి నిధులను కేటాయించే వారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభమై నెలన్నర అయ్యింది. అయినా బడ్జెట్ కేటాయింపులు కాకపోతే పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని రైల్వే అధికార వర్గాలు తర్జన భర్జనలు పడుతున్న సమయంలో రైల్వే శాఖ నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న విశాఖ రైల్వేజోన్‌కు 2020-21బడ్జెట్‌లో కేటాయించిన రూ.170కోట్లు తప్ప తాజా బడ్జెట్‌లో విశాఖ రైల్వేజోన్ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. ఆయా రైల్వే జోన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన పిమ్మట సమీక్షించి రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులకై,ప్రాజెక్టులకు కేటాయించిన నిధులను కన్సాలిడేటెడ్ బడ్జెట్ స్టేట్‌మెంట్(సిబిఎస్) పేరుతో కేటాయించిన నిధుల వివరాలు ఇలా వున్నాయి. తుది భూసేకరణ సర్వే నిర్వహిం చిన ప్రాజెక్టులు మొత్తం 111, సర్వే నిర్వ హించిన ప్రాజెక్టులు-37 ప్రాజెక్టులు, విద్యుద్దీ కరణ ప్రాజెక్టులు-159, నూతన రైలు మా ర్గాలు-05, డబ్లింగ్ రైలు మార్గాలు-07, సిగ్నల్, టెలికాం ప్రాజెక్టులు, రైల్వే భద్రతా ప్రాజెక్టుల నిర్మాణం, రైలు మార్గాల పటిష్టత పనులు, మౌలిక సదుపాయాల కల్పన, వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిర్వహణ వంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణాలకు రైల్వే శాఖ నిధులు మంజూరు చేసింది.

## లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేటీవ్ కమిటీ చైర్మన్‌గా ఎంపీ బాలశౌరి

### వరుసగా నాలుగోసారి ఎంపిక

**విజయవాడ, మే15,ప్రభాతవార్త ప్రతినిధి:** లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మ న్ గా జనసేన లోక్‌సభా పక్షనా యకులు వల్లభనేని బాలశౌరి ఎంపికయ్యారు. ఈ కమిటీకి ఆయన చైర్మన్‌గా ఎన్నిక కావడం వరుసగా ఇది నాలుగోసారి.15 మందితో కూడిన ఈ కమిటీలో సభ్యులుగా తెలంగాణకు చెందిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు (భాజపా), కార్తి పి.చిదంబరం, ఎ.రాజా, మహువా మొయిత్రా తదితరులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. 1953లో ఏర్పాటైన ఈ కమిటీ ప్రభుత్వం జారీ చేసే రూల్స్,సబ్‌రూల్స్, బైలాస్,రెగ్యులేషన్స్, బిల్లులను పరిశీలించి అవి రాజ్యాంగ పరిధిలోనే ఉన్నాయా లేదా అనే అంశంపై సభకు నివేదిక సమర్పిస్తుంది.

## శ్మశానవాటిక అభివృద్ధికై చేసిన ఆందోళన కేసు కొట్టివేత

**విజయవాడ,మే15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసులు 2022 సంవత్సరం అక్టోబర్ నెలలో స్మశాన వాటిక అభివృద్ధికై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం, తెలుగుదేశం కార్యకర్తలపై పెట్టిన కేసును విచారించి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్టు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నేడు కేసును కొట్టివేస్తూ, 13 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని హిందూస్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న రేకుల షెడ్డు పునర్నిర్మించాలని, దహన సంస్కారాలైనా సక్రమంగా జరుపుకునే అవకాశం కల్పించాలని కోరుతూ 2022 సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం అక్రమ కేసులు రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దాదాపు 11 నెలలు గడిచినా ఏ కేసులు ఎత్తివేయలేదు. ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సూచనలతో న్యాయవాదులు సప్పా రమేష్, కొండలరావు, ప్రేమ న్యాయ సహాయం అందించారు. విచారణ జరిపిన విజయవాడ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నేడు కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. న్యాయ సహాయం అందించిన న్యాయవాదులకు నేతలు అభినందనలు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్కరూల్స్ లోని రూల్ 8(6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.
టు, ఋణగ్రహీతలు & హామీదారులు : మెస్సర్స్ శ్రీ వెంకట లక్ష్మీ ట్రేడింగ్ కంపెనీ, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ వాడపల్లి జగన్ మోహనరావు, తండ్రి : కృష్ణారావు, డి.నెం.18/34, పశ్చిమ రైల్వే గేట్ రోడ్డు, దుంపగడప రోడ్డు, పద్మశ్రీ రైస్ మిల్ ఎదురుగా, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. శ్రీ వాడపల్లి జగన్ మోహనరావు, శ్రీ వెంకట లక్ష్మీ ట్రేడింగ్ కంపెనీ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్, తండ్రి : కృష్ణారావు, డి.నెం.10-142/7, శ్రీ కృష్ణ దేవరాయ నగర్, మాదివాడ పోస్ట్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. శ్రీ వాడపల్లి వీర వెంకట బ్రహ్మాజి, తండ్రి: వెంకట రత్నం, డి.నెం.8-98, సాలిపేట, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. శ్రీమతి వాడపల్లి భానుమతి, భర్త : జగన్ మోహనరావు, డి.నెం.10-142/7, శ్రీ కృష్ణ దేవరాయ నగర్, మాదివాడ పోస్ట్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. శ్రీ వాడపల్లి వెంకటేశ్వరరావు, తండ్రి : సుబ్బారావు, డి.నెం.8-97, సాలిపేట, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.12-07-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.12-07-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,29,02,845/- (అక్షరాల ఒక కోటి ఇరవై తొమ్మిది లక్షల రెండు వేల ఎనిమిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.13.07.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.30.12.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.01-01-2022న (సాక్షి - పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ - తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.12-07-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తుల వివరములు
ఆస్తి నెం.1: పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు ఎస్.ఆర్.ఓ., ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, ఆకివీడు గ్రామ పంచాయితీ, సమీప డోర్ నెం.11-75, ఆర్.ఎస్.నెం.498/1లోని ఎ.0.40 సెంట్లు, ఆర్.ఎస్.నెం.498/4లోని ఎ.0.26 సెంట్లు, ఆర్.ఎస్.నెం.498/5లోని ఎ.0.81 సెంట్ల విస్తీర్ణంలో తూర్పు వైపు ఎ.0.74 సెంట్లు, ఆర్.ఎస్.నెం.498/6లోని ఎ.1.03 సెంట్లు, ఆర్.నెం.498/7లోని ఎ.0.24 సెంట్లు మొత్తం కలిపి ఎ.2.67 సెంట్లలో వేయబడిన నాన్ లేఅవుట్‌లో 9 నివాస ఓపెన్ ప్లాట్లతో కలిగి ఉన్న 2462.76 చ॥గు॥ల స్థలం శ్రీమతి వాడపల్లి భానుమతి, భర్త: జగన్ మోహనరావు గారికి చెందినది. (రిజిస్టర్డ్ పార్టీషన్ డాక్యుమెంట్ నెం.131/2010, తేది.18-01-2010 ప్రకారం).
హద్దులు : 1) 1వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.1తో గల 248 చ॥గు॥లు లేదా 205 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: ఆరేటి రాణి రత్న కుమారి గారి ప్లాటు నెం.2లోని స్థలం, దక్షిణం: తోట వెంకన్న బాబు మరియు ఇతరుల భూమి, తూర్పు: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు, పడమర: తోట వెంకన్న బాబు మరియు ఇతరుల భూమి.
2) 6వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.19తో గల 148.58 చ॥గు॥లు లేదా 123 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: వడుపు నాగ పద్మజ గారి ప్లాటు నెం.20లోని స్థలం, దక్షిణం: ఆరేటి రామ కృష్ణ ప్రకాష్ గారి ప్లాటు నెం.18లోని స్థలం, తూర్పు: వడుపు నాగ పద్మజ గారి ప్లాటు నెం.36లోని స్థలం, పడమర: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు.
3) 9వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.32తో గల 260.39 చ॥గు॥లు లేదా 216 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: ఆరేటి రాణి రత్న కుమారి గారి ప్లాటు నెం.33లోని స్థలం, దక్షిణం: వడుపు నాగ పద్మజ గారి ప్లాటు నెం.31లోని స్థలం, తూర్పు: ఆరేటి రామ కృష్ణ ప్రకాష్ గారి ప్లాటు నెం.49లోని స్థలం, పడమర: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు.
4) 10వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.35తో గల 174.24 చ॥గు॥లు లేదా 145 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: వడుపు నాగ పద్మజ గారి ప్లాటు నెం.36లోని స్థలం, దక్షిణం: తోట వెంకన్న బాబు మరియు ఇతరుల భూమి, తూర్పు: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు, పడమర: ఆరేటి రామ కృష్ణ ప్రకాష్ గారి ప్లాటు నెం.18లోని స్థలం.
5) 11వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.45తో గల 206.18 చ॥గు॥లు లేదా 171 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: 12వ ఐటమ్‌లోని స్థలం, దక్షిణం: ఆరేటి రామ కృష్ణ ప్రకాష్ గారి ప్లాటు నెం.44లోని స్థలం, తూర్పు: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు, పడమర: వడుపు గోపాల్ గారి ప్లాటు నెం.28లోని స్థలం.
6) 12వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.46తో గల 232.32 చ॥గు॥లు లేదా 193 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: వడుపు గోపాల్ గారి ప్లాటు నెం.47లోని స్థలం, దక్షిణం: 11వ ఐటమ్‌లోని స్థలం, తూర్పు: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు, పడమర: వాడపల్లి జగన్ మోహనరావు గారి ప్లాటు నెం.29లోని స్థలం.
7) 13వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.50తో గల 480.12 చ॥గు॥లు లేదా 398.5 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: 14వ ఐటమ్‌లోని స్థలం, దక్షిణం: ఆరేటి రామ కృష్ణ ప్రకాష్ గారి స్థలం, తూర్పు: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు, పడమర: ఆరేటి రాణి రత్న కుమారి గారి ప్లాటు నెం.33లోని స్థలం.
8) 14వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.51తో గల 470.93 చ॥గు॥లు లేదా 391 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: వాడపల్లి జగన్ మోహనరావు గారి స్థలం, దక్షిణం: 13వ ఐటమ్‌లోని స్థలం, తూర్పు: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు, పడమర: ఆరేటి రాణి రత్న కుమారి గారి ప్లాటు నెం.34లోని స్థలం.
9) 15వ ఐటమ్ "బి" షెడ్యూల్ నందు ప్లాటు నెం.52తో గల 242 చ॥గు॥లు లేదా 200 చ॥మీ॥ల స్థలంకు హద్దులు: ఉత్తరం: వాడపల్లి జగన్ మోహనరావు గారి స్థలం, దక్షిణం: ఇరిగేషన్ కెనాల్, తూర్పు: ఇరిగేషన్ కెనాల్, పడమర: 20 అ॥ల వెడల్పు ఉమ్మడి సందు.
ఆస్తి నెం.2: పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు ఎస్.ఆర్.ఓ., ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, ఆకివీడు గ్రామ పంచాయితీ, ఆర్.నెం.499/7ఎ లోని మొత్తం ఎ.0.90 సెంట్ల (ఎ.0.21 సెంట్లు + ఎ.0.69 సెంట్లు) విస్తీర్ణంతో గల ఖాళీ స్థలం శ్రీమతి వాడపల్లి భానుమతి, భర్త : జగన్ మోహనరావు గారికి చెందినది. (రిజిస్టర్డ్ పార్టీషన్ డాక్యుమెంట్ నెం.636/2017, తేది.16-03-2017 ప్రకారం). హద్దులు : 1వ ఐటమ్ : ఆర్.ఎస్.నెం.499/7ఎలోని ఎ.0.69 సెంట్ల భూమికి హద్దులు: ఉత్తరం: వంకయ్య వయ్యేరు కాలువ గట్టు రోడ్డు, దక్షిణం: వాడపల్లి బ్రహ్మాజి మరియు ధరఖాస్తుదారు శ్రీమతి వాడపల్లి భానుమతి గార్ల భూములు, తూర్పు: మంతెన సూర్యనారాయణ రాజు, సూదాబత్తుల వెంకట సుబ్బారావు మరియు వాడపల్లి జగన్‌మోహనరావు గార్ల భూములు, పడమర: వాడపల్లి సరోజిని మరియు ఇతరుల భూమి.
2వ ఐటమ్ : ఆర్.ఎస్.నెం.499/7ఎలోని ఎ.0.21 సెంట్ల భూమికి హద్దులు: ఉత్తరం: ఓరుగంటి సత్యనారాయణ గారి భూమి, దక్షిణం: జోగ త్రిమూర్తులు గారి భూమి, తూర్పు: తోట విజయలక్ష్మి మరియు ఇతరుల భూమి, పడమర: మంతెన సూర్యనారాయణ రాజు, నాచు సుశీల మరియు సూదాబత్తుల వెంకట సుబ్బారావు మరియు ఇతరుల భూములు.
తేది: 19-10-2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

అనివార్యమైన యుద్ధం అంటూ ఏదీలేదు,
యుద్ధం వస్తే అది మానవ వివేక వైఫల్యం వల్లే.

-బోనార్‌లా

# 'అకాల' దెబ్బలు!

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా, ప్రకృతి ముందు తలవంచని పరిస్థితులనుండి బయటపడలేకపోతున్నాడు. ఒకపక్క తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తూ ఎండవేడిమి తట్టుకోలేక పదుల సంఖ్యలో ప్రజలు అసువులు బాస్తుంటే మరోకపక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఒక రోజుకాదు రెండు రోజులు కాదు. గత నెల రోజులుగా విడవకుండా కురుస్తున్న వర్షాలతో ముఖ్యంగా వ్యవసాయరంగం కుదేలైపోతున్నది. పిడుగుల శబ్దాలకు ప్రజలు గజగజలాడుతున్నారు. మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఒకే రోజు పిడుగులు పడి ఏడుగురికిపైగా ప్రాణాలు వదిలారు. దేశవ్యాప్తంగా యేటా వందలాది మంది ఈ పిడుగుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అప్రమత్తంగా ఉండమని వాతావరణ నిపుణులు చెబుతున్నారే కానీ వాటి నుండి కాపాడలేకపోతున్నారు. వాతావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ, సాయంత్రం ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షం నగర జీవులను కూడా వదలడం లేదు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి అపార నష్టం జరుగుతున్నది. ఎందుకోఏమోకానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక, పగబట్టి, పిచ్చిబట్టి పంతంబూని ప్రకృతి దెబ్బమీద దెబ్బ కొడుతున్నట్లుగాఉంది. లేకపోతే ఏమిటి ఈసారి ఫిబ్రవరి చివరి వారం నుండే వర్షాలు, ఈదురుగాలులు ప్రారంభమయ్యాయి. మార్చిలో పడిన వర్షాలతో పండ్ల తోటలకు అపారమైన నష్టం జరిగింది. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడు పడితే అప్పుడు ఈ అకాల వర్షాలు రైతుల పంటలపై విరుచుకుపడుతున్నాయి. ప్రధానంగా ఈసారి వరి రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. పెట్టుబడి అంతా పెట్టి, చేయాల్సిన శ్రమంతా చేసి నోటికి అందుతుందన్న దశలో పంట నీటిపాలు కావడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రధానంగా పంటలు అమ్ముకోవడంలో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. మొన్న మెహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం పోచంపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో ధాన్యపు రాశిపైనే ఓ రైతు అసువులు బాశాడు. అటు ప్రకృతితోపాటు తోటి మనిషి కూడా సహకరించడం లేదేమోననిపిస్తున్నది. పాలకులు ఆదేశాలు ఇస్తున్నారు కానీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. రోజులు కాదు, వారాలు కొన్ని సందర్భాల్లో నెల రోజులు కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అర్థాకలితో కాపలా కాయాల్సి వస్తున్నది. లారీలు లేవనో, బస్తాలు లేవనో ఈ రెండూ ఉంటే హమాలీలు రాలేదనో ఏదో కారణంతో కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ధాన్యాన్ని తూకం వేయలేకపోతున్నారు. తూకం వేసిన తర్వాత కూడా తరలించలేకపోతున్నారు. ఇలా ఎన్నో కారణాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇక ప్రకృతికూడా రైతుపై కక్ష తీర్చుకుంటున్నదేమోననిపిస్తున్నది. కలియుగం అంటే ఇదేకాబోలు. మనుషులతోపాటు కాలాలుకూడా మారిపోతున్నాయి. రుతువులు వాటిని బట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధి విధానాలు రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న పథకాలు, ప్రణాళికలు వీటికి తగినట్టుగానే ఉంటాయి. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంట ఎప్పుడువేయాలో ముందే ప్రణాళికలు రూపొందించుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాల మీదనే ఆధారపడి ఉంటుంది. కానీ ఇప్పుడు రుతుపవనాలు గతి తప్పుతున్నాయి. అంచనాలకు కూడా అందడం లేదు. ఇందుకు కారణం పెరుగుతున్న భూతాపమేనని వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఫలితంగా బీకర తుఫాన్‌లు, వరదలు, అకాల వర్షాలు పెచ్చులిర్లిపోతున్నాయని చెబుతున్నారు. పర్యావరణం ఇంతగా పెరగరాదన్న లక్ష్యంతో పారిశ్రామిక విప్లవం నాటి సగటు ఉష్ణోగ్రత కన్నా రెండు డిగ్రీల సెల్సియస్ దాటకుండా చూసుకోవాలని 196 దేశాలు గతంలోనే ప్రతినబూనాయి. వాతావరణంలో విపరీత మార్పులతో పెరుగుతున్న విపత్తులను నివారించేందుకు 2030 నాటికి కర్బనఉద్గారాలను 43శాతం దాకా తగ్గించాలని గతంలోనే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు అంతంత మాత్రంగానే తీసుకుంటున్నారు. గత యాభైయేళ్లలో సంభవించిన పన్నెండు వేల ప్రకృతి వైపరీత్యాలు దాదాపు ఇరవైఐదు లక్షలమంది నిండుప్రాణాలను బలి తీసుకున్నది. భూతాప నియంత్రణలో విఫలమైతే ఉష్ణపవనాలు కారణంగానే మరణాలు4.7 రెట్లు పెరిగిపోతాయని లాన్సెట్ నివేదిక ఏనాడో వెల్లడించింది. భూతాపాన్ని పెంచుతున్న కర్బన్‌ఉద్గారాల్లో అధిక శాతం ధనికదేశాల నుండి వెలువడుతున్నవే. పేదదేశాలు కేవలం పన్నెండుశాతానికే పరిమితమవుతున్నాయి. పారిస్ ఒప్పందం తర్వాత వివిధ దేశాలు జాతీయ లక్ష్యాలుగా నిర్దేశించుకున్న మేరకు అమలు చేయడం లేదు. ఏ ఒక్క దేశం కారణంగానైనా భూతాపం నియంత్రణ మందగిస్తే అందుకు యావత్ ఆనవాళ్లు మూల్యం చెల్లించాల్సి వస్తుంది. భారత్‌కు సంబంధించి కూడా పర్యావరణాన్ని కాపాడడంలో విఫలమవుతున్నారనేచెప్పొచ్చు. ముఖ్యంగా అడవుల విధ్వంసం పర్యావరణానికి చేటుతెస్తున్నది. మన దేశంలో రోజూ 330ఎకరాలకు పైగా అడవులు రకరకాల కారణాలతో అదృశ్యమైపోతు న్నాయని అధికార నివేదికలే వెల్లడిస్తున్నాయి. పర్యావర ణాన్ని పరిరక్షించుకోలేకపోతే రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

ఏదైనా పనిలో లీనమైనప్పుడు, ప్రపంచంలోని ఏ విషయమూ నీలో చొరబడకూడదు. కాని చాలా మంది వినోద సమయంలో కూడా దీనిని పాటించలేరు.



చార్లెస్ కింగ్స్‌లే

## ప్రజావాక్కు



### దండ నీతితోనే ముందడుగు సాధ్యం

నేడు ప్రపంచమంతా పరోక్షంగానో, ప్రత్యక్షంగానోయుద్ధ భూమిలోనేఉంది. కొన్ని దేశాలు ఎదురెదురుగా తలపడుతుంటే, మరికొన్ని ముసుగులో దాడులు చేసుకుంటున్నాయి. ఏదేశమూ యుద్ధానికి బయటఉండే పరిస్థితిని అంతర్జాతీయ పరిణామాలు అనుమతించడం లేదు. అది నేరుగా తలపడుతున్న రష్యా, ఉక్రెయిన్, లేదా ఇజ్రాయెల్, పాలస్తీనా లేదా భారత్ పాకిస్థాన్ కావొచ్చు. వాణిజ్య కోణాల్లో ఢీకొంటున్న అమెరికా చైనాలు కావొచ్చు. ఒకప్పటి కంటే ప్రస్తుతం ఘర్షణలకే వాతావరణం ఎక్కువ అనుకూలంగా ఉంది.. సామరస్యత కన్నా. ఇప్పుడు ఏ దేశానికి ఆ దేశం సొంత బలం, స్వంత వ్యూహం మీదనే ఆధారపడాలి తప్పించి మిగతా మిత్ర ధర్మాలు, ఔచిత్యాలు అని కూర్చుంటే మొదటికే మోసం వస్తుంది. అందుకు అప్రమత్తత తో వ్యవహరించడం కీలకం. అందుకు దండ నీతి తో బాటు దౌత్య నీతి కూడా అవసరం. ప్రపంచ దేశాలు నయానో భయానో భారత్ నే సపోర్ట్ చేసేలా దేశం ఎదగాలి. ప్రభావవంత దేశంగా. ఆర్థికంగా కూడా.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పనిచేయగల స్థితిలోఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది. కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పనిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది. కార్పొ రేట్ శక్తులకు సాయం చేయడం ఎమ్‌పిల జీతాలు పెంచట మేకాదు పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

### మంచి సందేశం

జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధానమంత్రి బలమైన వాక్యాలు చేశారు ఒకటి ఉగ్రవాదం, ఉగ్రవాద స్థావరాలను పాకిస్థాన్ తుదముట్టించాలి అనేది ప్రధాన డిమాండ్. మరొకవైపు పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌పైనే చర్చలు జరుపుతామని ప్రకటించి బలమైన సందేశాన్ని పాకిస్థాన్‌తో పాటు ప్రపంచానికి చెప్పడం గొప్ప సందేశం. సాంకేతికతను పంచుకోవడం కూడా ముఖ్యం.

-భారత అవినాష్, జనగామ

### వెన్నుపోటు

ఫిబ్రవరి 2023లో తుర్కియే దేశంలో భయంకరమైన భూకంపం వచ్చినప్పుడు ఆపరేషన్ దోస్త్ పేరిట భారత్ వెంటనే స్పందించి మందులను పలుమార్లు సరఫరా చేయడమే కాకుండా ఎన్.డి. ఆర్. ఫ్ టీమ్సును, పరిశోధన చేసే శునకాలను, తాత్కాలిక ఆసుపత్రులను ఏర్పాటు చేసి, కొన్ని లక్షల డాలర్ల ఆర్థిక సహాయం చేసింది. దానితో ఆ దేశం కుదుట పడింది. ఆదేశం భారత్ పట్ల ఎంత కృతజ్ఞతతో మెలగాలి? ఆదేశం భారత్ కు పాకిస్థాన్‌లా శతృదేశం కూడా కాదు. మొన్న జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో ఈతుర్కియే అనే తుచ్ఛదేశం పాకిస్థాన్ కు వందల కొద్ది యుద్ధ డ్రోన్లను పంపి సహాయపడింది. కృతఘ్నతకు ఇంతకన్నా ఘనమైన తార్కాణం యింకేం కావాలి?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అధ్వాన్నస్థితిలో రేషన్ షాపులు

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలోని రేషన్‌షాపులు అధ్వాన్న స్థితిలో, అధోగతిలో నడుస్తున్నాయి. దానిలో భాగంగా తిరుపతి నగర పరిధిలో సుమారు 100 రేషన్‌షాపులు పనిచేస్తున్నాయి. అందులో కొన్నిఎప్పుడు తీస్తారో, ఎప్పుడు మూస్తారో, ఎప్పుడు రేషన్ ఇస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొన్ని షాపులకు నోటీసు బోర్డులుండవు. మరికొన్ని షాపులు మాత్రం 1వ తేది నుండి తూతూ మంత్రంగా 2,3 రోజులు ఇచ్చి సరుకు అయిపోయిందని, డీలర్లు మూసివేస్తారు. అందులో కొన్ని షాపులుకేవలం బియ్యం మాత్రమేఇచ్చి మిగిలినవి లేవు పోండి అంటారు. కాబట్టి ఈ రేషన్ షాపుల డీలర్లను అదుపులో పెట్టాలి. తరువాత బ్లాకుల్లో అమ్మే కస్టమర్లను అదుపులో పెట్టాలి

-వి.ఆర్.కె.మూర్తి, తిరుపతి

### వెల్‌నెస్ సెంటర్లో అందని సేవలు

ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా హనుమకొండలోని మెటర్నిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయబడ్డ వెల్ నెస్ సెంటర్‌లో నిత్యం వచ్చే వారికి పూర్తి స్థాయిలో అందడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి ములుగు మహబూబాద్ జనగాం వరంగల్ హనుమకొండ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు జర్నలిస్టులు నిత్యం వెల్‌నెస్ సెంటర్‌కి వస్తారు. కానీ అన్ని సేవలు అందుబాటులోకి రావడం లేదు. న్యూరో డాక్టర్ పీడియాట్రిక్ డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల నానా యాతన పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెల్‌నెస్‌లో అన్ని విభాగాల వైద్యులను ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

మన వివి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'యంగ్ ఇండియా' పురోగతిలో తెలంగాణ ముద్ర

**నేటి తెలంగాణ యువతకు ఇదొక అపూర్వ ఉద్యోగాలు అందించే అక్షయ పాత్రగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మారుతున్నదని నమ్మాలి. ఫిజికల్ ఎడ్యుకేషన్ నినాదం "హెల్దీ మైండ్ ఇన్ హెల్దీ బాడీ (ఆరోగ్యకర దేహంలో ఆరోగ్య కర మెదడు) నేటి యువతకు శారీరక ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తున్నది. 5.18 కోట్ల జనాభా కలిగిన దక్షి ణ కొరియాకు 2024 ఒలింపిక్స్‌లో 32 పతకాలు గెలవడం, 12.37 కోట్ల జనాభా కలిగిన జపాన్ 45పతకాలు చెజిక్కించుకోగా, 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్‌కు 06 పతకాలు మాత్రమే రావడం విచారకరం. యువ భారత దృష్టిని క్రీడల వైపు మరల్చుతూ రానున్న ఒలింపిక్స్ లో భారత జట్టు తరపున అధిక మొత్తంలో పతకాలు సాధించుటలో తెలంగాణ యువత ముందు నిలవడానికి సహకరించే "యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూని వర్సిటీ స్థాపించడం హర్షదాయకం.**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మన బలాలను తెలుసుకొని ముందడు వేయడం, బలహీనతలకు చికిత్సలు ఆలోచించడం విజ్ఞులు చేసే పని. నేటి భారతావని అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ సరైన సమాధానాలు వెతకడంతో పాటు మన బలాలను గుర్తించి సుస్థిరాభివృద్ధి దిశగా మలుచు కోవడం వివేకుల ఆలోచనలు అవుతాయి. 144 కోట్ల భారత అధిక జనాభా మనకు వరమా, శాపమా !" అని చర్చించుకుంటున్న వేళ మన జనాభా సగటు వయస్సు 28.8 సంవత్సరాలు నమోదు కావడం శుభ పరిణామంగా తీసుకోవాలి. అపార మానవ వనరుల సగటు వయస్సు 28.8 ఏండ్లు అయినపుడు, భారతావని నిండా యువశక్తి ప్రవాహం కొనసాగుతున్నది, యువ భారత్" అంటూ సగర్వంగా పిలువబడుతున్నది. దేశ జనాభాలో 15-29 ఏండ్ల వయస్సు ఉన్నయువత 42 కోట్లు ఉండడంతో పాటు 35 ఏండ్ల లోపు వయస్సు ఉన్న జనాభా 65 శాతం ఉండడం మన దేశ అమూల్య వనరులుగా భావించాలి. దేశ జనాభా సగటు వయస్సులో జపాన్ 50 ఏండ్లు, అమెరికా 38.7 ఏండ్లు ఉండడం ఆయా దేశాల అధిక వయోవృద్ధుల జనాభాను సూచిస్తున్నది. వృద్ధ జపాన్ లాంటి పదాలను ఉపయోగించాల్సిన స్థితి వస్తున్నది. 28వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ 11వ అతి పెద్ద, 12వ అతి పెద్ద జనాభా, జిడిపీలో 8వ ర్యాంకు కలిగిన రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నది. తెలంగాణ జనాభా దాదాపు 3.5 కోట్లు ఉండడం, ఇందులో దాదాపు 2.4 కోట్ల జనాభా యువత 15-40 ఏండ్లు ఉండడం, ఉన్నత విద్యలో నమోదు నిష్పత్తి (జిఈఆర్) 28.4 శాతం ఉండడం, యువ జనాభా అధికంగా ఉన్న తెలంగాణలో ఉన్నత విద్యా సంస్థలు ఎక్కువగా ఉండడంతో మన యువత విద్యతో పాటు నైపుణ్యాలను ఒడిసి పట్టుకొని గౌరవప్రద ఉద్యోగ ఉపాధులను పొందితే నేటి తెలంగాణ రేపటి భారతానికి యంగ్ ఇండియా అంబాసిడర్"గా మారబోతుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం తెలంగాణలో 1,446 కళాశాల్లో 4.58 లక్షల యువత ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. 388 ఇంజనీరింగ్ కళాశాలలు, 62 ప్రభుత్వ/ప్రైవేట్ మెడికల్ కళాశాలలు తెలంగాణ యువతకు విద్య, నైపుణ్యాలను బోధించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కారు యంగ్ ఇండియా" నినాదం తీసుకొని యువతకు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించే దిశగా పలు వాంఛనీయ చర్యలను తీసుకోవడం సముచితంగా ఉన్నది. ఇదే క్రమంలో ఇటీవల దేశంలోనే ప్రతిష్టాత్మక "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని 15 బహుళజాతి కంపెనీల భాగస్వామ్యంతో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) ప్రాతిపదికన ఏర్పాటు చేయడం ఆహ్వానించదని పరిణామం. తొలి బ్యాచ్‌గా 09 కోర్సులను ప్రారంభించి 212 మంది విద్యార్థినీవిద్యార్థులను ఎంపిక చేసి నైపుణ్య వికాస శిక్షణను ఇవ్వడం కొనసాగుతున్నది. నేడు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఫార్మసీ, ఈకామర్స్ లాజిస్టిక్స్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, కన్‌స్ట్రక్షన్, రిటేల్ ఆపరేషన్స్ అండ్ మేనేజ్‌మెంట్, ఆనిమేషన్, విజ్యువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ అండ్ కామిక్స్, వేర్‌హౌజ్




ఎగ్జిక్యూటివ్స్, కీ కన్‌సైనర్ ఎగ్జిక్యూటివ్ కోర్సులను అందిస్తున్నది. రానున్న రోజుల్లో నర్సింగ్ ఎగ్జిక్యూటివ్, ఫార్మా అసోసియేట్ కోర్సులను కూడా ప్రారంభించనున్నది. ఈ కోర్సులు పూర్తి చేసిన యువతకు ఆయా భాగస్వామ్య కంపెనీలు ఉద్యోగ నియామకాలను చెపట్టనున్నది. నేటి తెలంగాణ యువతకు ఇదొక అపూర్వ ఉద్యోగాలు అందించే అక్షయ పాత్రగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మారుతున్నదని నమ్మాలి. ఫిజికల్ ఎడ్యుకేషన్ నినాదం "హెల్దీ మైండ్ ఇన్ హెల్దీ బాడీ (ఆరోగ్యకర దేహంలో ఆరోగ్య కర మెదడు) నేటి యువతకు శారీరక ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తున్నది. 5.18 కోట్ల జనాభా కలిగిన దక్షిణ కొరియాకు 2024 ఒలింపిక్స్‌లో 32 పతకాలు గెలవడం, 12.37 కోట్ల జనాభా కలిగిన జపాన్ 45పతకాలు చెజిక్కించుకోగా, 140 కోట్లకు పైగా జనాభా కలిగిన భారత్‌కు 06 పతకాలు మాత్రమే రావడం విచారకరం. యువ భారత దృష్టిని క్రీడల వైపు మరల్చుతూ రానున్న ఒలింపిక్స్‌లో భారత జట్టు తరపున అధిక మొత్తంలో పతకాలు సాధించుటలో తెలంగాణ యువత ముందు నిలవడానికి సహకరించే "యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించడం హర్షదాయకం. క్రీడల్లో ఆసక్తి కలిగిన తెలంగాణ యువత ఈ యూనివర్సిటీ ద్వారా తమ క్రీడా నైపుణ్యాలను పెంచుకొని ఒలింపిక్ పతకాలు సాధించే స్థాయికి చేరుకోవాలనే సదాశయంతో క్రీడా విశ్వవిద్యాలయానికి హకీంపేట సమీపాన ఫ్యూచర్ సిటీ పేరుతో 200 ఎకరాల ప్రాంగణాన్ని తీసుకురావడం హర్షదాయకం. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంచడం, క్రీడా పరిశోధనలకు తలుపులు తెరవడం, క్రీడల ద్వారా ఆర్థికాభివృద్ధిని సుసాధ్యం చేయడం జరుగుతుందని ఆశిస్తున్నారు. సాలీనా 365 సీట్లతో వివిధ క్రీడల్లో శిక్షణలు ఇవ్వడానికి పథక రచన జరుగుతున్నది. ఈ యూనివర్సిటీ పూర్తి స్థాయిలో పని చేసినప్పుడు భారత క్రీడా రంగానికే తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ కానున్నదని విశ్వసించడంలో సందేహం లేదు. వీటికి తోడుగా ములుగులో సమ్మక్కాసారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ యువతకు ఉన్నత విద్యలో, ముఖ్యంగా గిరిజన యువతకు పెద్దపీట వేయడం జరుగుతుంది. అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన హైదరాబాద్ కోటి ఉమెన్స్ కళాశాలను చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా మార్చడం కూడామహిళా విద్యకు పెద్దఎత్తున ప్రాధాన్యం ఇవ్వడం సంతోషదాయకం. ఇటీవల యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బంది పిల్లలకు 50శాతం, ఇతర విద్యార్థినీ విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించి నాణ్యమైన విద్యను అందించే కృషిచేయడం జరుగుతుంది. ఈ విధంగా తెలంగాణ ప్రభుత్వం యువశక్తిని దేశాభివృద్ధికి వినియోగించుకోవడానికి పూనుకోవడం సముచితంగా ఉన్నది. యువశక్తి శాపంగా కాకుండా వరంగా మారడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు రానున్న రోజుల్లో మన రాష్ట్రాన్ని భారతంలోనే ప్రత్యేక స్థానంలో నిలుపుటకు ఉపయోగపడతాయని నమ్ముదాం, యువ తెలంగాణను "నైపుణ్య విద్యా కేంద్రంగా మార్చుదాం. ●

# ప్రభుత్వరంగ సేవలలో నాణ్యత అవసరం

తరిగోపుల నారాయణస్వామి

ఈ రోజుల్లో మన సామాజిక జీవనంలో ఒక విచిత్రమైన విరుద్ధత కనిపిస్తోంది. సేవల విషయంలో ప్రజలు అధికంగా ప్రైవేటు రంగాన్ని ఆశ్రయిస్తున్నా, ఉద్యోగాల విషయంలో మాత్రం ప్రభుత్వరంగానికే మొగ్గు చూపుతున్నారు. ఈ భావన సామాజికంగా స్థిరపడిపోవడం ఒక వైపు ఆలోచనాత్మకమైనదిగా, మరోవైపు ప్రభుత్వ రంగంపై ప్రజల అపార నమ్మకానికి సంకేతంగా నిలుస్తోంది. ఉదాహరణకు విద్యారంగాన్ని తీసుకుంటే, చాలామంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ విద్యా సంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఫీజు భారమున్నా, మెరుగైన భవిష్యత్తు కోసం వాటినే ఎంచుకుంటున్నారు. కానీ అదే తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా స్థిర ఉద్యోగం పొందాలని కోరికపడుతున్నారు. ఇది ప్రత్యక్షంగా చూస్తే, సేవల విషయంలో ప్రైవేట్, ఉద్యోగాల విషయంలోమాత్రం ప్రభుత్వ రంగానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం గమనించదగిన అంశం. వైద్యరంగంలోనూ ఇదే విరుద్ధత కనిపిస్తుంది. ప్రజలలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గు స్పష్టంగా కనిపిస్తుంది. కానీ ప్రభుత్వ వైద్య శాఖల్లో ఉద్యోగం పొందాలని యువత పోటీ పడుతుంది. విశేషంగా చూస్తే, సేవలకు ప్రైవేట్, ఉద్యోగ భద్రతకు మాత్రం ప్రభుత్వరంగం – ఇదే ధోరణి. రవాణా వ్యవస్థలోనూ ప్రజల నిత్య జీవితంలో ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు, బస్సుల పాత్ర పెరుగుతున్నా, ప్రభుత్వ రవాణా సంస్థల్లో ఉద్యోగం కోసమే పోటీ పరీక్షలు పెరుగుతున్నాయి. ఇది ప్రభుత్వ రంగంపై ఉన్న గౌరవానికి ప్రతిరూపం కావొచ్చు. కానీ అదే సమయంలో, ప్రభుత్వం అందించే రవాణా సేవలను ప్రజలు విస్మరిస్తుండటంలో సమకాలీన అభ్యాసాల స్పష్టత దాగివుంది. టెలికాం రంగంలో జియో, ఎయిర్‌టెల్ వంటి సంస్థల సేవలు వినియోగిస్తూ ఉండే యువత, బీఎస్‌ఎన్‌ఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు రావాలని కలలు కంటున్నాడు. ఈవిధంగా, సమాజం సేవ పంపిణీ, డిజిటల్ సర్వీసులు వంటి అంశాల్లో ప్రైవేట్ సంస్థల ఆధిపత్యం పెరుగుతోంది. కానీ ఇండియన్ ఆయిల్, హెచ్‌పీసీఎల్ వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగం పొందాలని యువత ఆసక్తిని చూపుతోంది. ఇంటర్నెట్, టెక్నాలజీ రంగాల్లోనూ ప్రజలు గూగుల్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి ప్రైవేట్ సేవలపై పూర్తిగా ఆధారపడుతున్నారు. కానీ ప్రభు




త్వ ఐటీ శాఖలు, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ వంటి సంస్థల్లో ఉద్యోగం కావాలని ప్రయత్నిస్తున్నారు. అంటే సేవలు ప్రైవేటు రంగంలో, ఉద్యోగాల పట్ల మాత్రం ప్రభుత్వ రంగంపై ఆశ. గ్రామీణాభివృద్ధి రంగంలో, ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన సిబ్బందిని ప్రజలు ఆశిస్తున్నారు. అయితే గ్రామాల్లోనూ ప్రైవేట్ నాన్ గవర్నమెంటల్ సంస్థల సేవలు పెరుగుతున్నాయి. కానీ ఉద్యోగం మాత్రం గ్రామీణ అభివృద్ధి శాఖల్లోనే కావాలని యువత భావిస్తోంది. బహుళ రంగాల్లో ఈ ధోరణి విస్తరించి ఉంది. అనేక మంది విద్యార్థులు, ప్రభుత్వ రంగాలపై నమ్మకంతో కోచింగ్ సెంటర్లలో పోటీ పరీక్షల కోసం ఖర్చులు వెచ్చిస్తున్నారు. అయితే జీవనశైలిలో మాత్రం ప్రైవేట్ సేవలపై ఆధారపడుతున్నారు. ఇది వ్యక్తిగత ఆశలతో సహా సామాజిక ఆర్థిక పరిణామాలనూ ప్రతిబింబిస్తుంది. సేవల విషయంలో ప్రభుత్వ రంగాన్ని నమ్మకుండా, ఉద్యోగం విషయంలో మాత్రం ప్రభుత్వ రంగానికే అధిక ప్రాధాన్యం ఇవ్వడం సమంజసమా? ఇది ప్రభుత్వ రంగంపై భద్రత, గౌరవం, స్థిరత అనే నమ్మకంతో కూడిన నిర్ణయం కావొచ్చు. కానీ అదే సమయంలో ప్రభుత్వ రంగ సేవలపై ప్రగాఢ విశ్వాసం లేకపోవడం కూడా తెలుస్తోంది. ప్రజల ఈ తత్వం వల్ల ప్రభుత్వ రంగంపై ఉద్యోగాల ఒత్తిడి పెరిగిపోతోంది. ఉద్యోగాలు అధిక సంఖ్యలో ఇవ్వాల్సిన అవసరం ఏర్పడుతోంది. అయితే ఇది ఆర్థిక పరంగా సాధ్యమైనది కాదు. ప్రభుత్వం అందించే ఉద్యోగాల పరిమితి ఉండటం వల్ల, నిరుద్యోగిత సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. అయితే, ప్రైవేట్ రంగాన్ని పూర్తిగా విస్మరించకూడదు. ప్రస్తుతం ఎంతోమంది యువత ప్రైవేట్ రంగాలలోనే తమ సామర్థ్యాన్ని చూపిస్తున్నారు. స్టార్టప్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, డిజిటల్ సేవలు వంటి విభాగాల్లో అనేక ఉద్యోగాలు నెలకొంటున్నాయి. ఈ అవకాశాలను గౌరవంగా స్వీకరించడం సమాజ అభివృద్ధికి అవసరం. మరోవైపు, ప్రభుత్వ రంగం తన సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. సేవలలో నాణ్యత పెరిగితే, ప్రజలు ఉద్యోగాలపరంగా మాత్రమే కాకుండా, సేవల పరంగానూ ప్రభుత్వ రంగంపై మరింత నమ్మకంతో ముందుకు వస్తారు. ప్రజలలో ఉండే ఈ విరుద్ధ ధోరణిని గుర్తించి, సమగ్రంగా సమాజాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలంటే – ప్రభుత్వ రంగానికి మరింత సామర్థ్యాన్ని ఇచ్చేం దుకు, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచేందుకు అవసర మైన విధానాలపై దృష్టి పెట్టాలి. ఉద్యోగ భద్రత, గౌరవం, వేతన సమతుల్యత వంటి అంశాల్లో ప్రభుత్వ రంగం ఎలా నిలబడుతుందో, అదేరీతిగా సేవల నాణ్యతలోనూ నిలవాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఈ విరుద్ధ ధోరణి తొలగి, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుంది. సమాజంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రంగంలో సేవలు పొందాలనే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ●

# బౌద్ధ ధర్మం ప్రపంచ మానవాళికి శాంతి సూత్రం



డా॥కత్తి పద్మారావు

నిజానికి నేడు ప్రపంచంలో మరీ ముఖ్యంగా దక్షిణాసియాలో జరుగుతున్న అనేక తీవ్రవాద సంక్షోభాలు జరుగుతున్న సందర్భంగా బౌద్ధం ఒక ఐక్యతా ధర్మ సూత్రంగా మానవాళికి మేలు చేయటమే కాక పరస్పర సంబంధాల వల్ల తాత్విక మానసిక శాంతిభావనల వలన ఉద్రేకాలు సమసి పరస్పర సమన్వయాలు, పరస్పర అవగాహనా పెంపొందుతాయి. మరీ ముఖ్యంగా దక్షిణాసియా బుద్ధుని బోధనలతో జీవన తత్వాన్ని అభ్యసించిన ప్రాంతం. మత తీవ్రవాదాన్ని ఉపసిద్ధింప జేసే ఉన్నతమైన ఔషధం. అది నిజానికి బుద్ధుడు బోధవృక్షం దగ్గరకు చేరే వరకు అతడు స్వయంగా అనేక సిద్ధాంతాలను అధ్యయనం చేసి తానొక దర్శనాన్ని కనుగొన్నాడు. ఇందులో అభూతమైంది ఏమిలేదు. అంతా స్వయం అనుభవమే. బోధివృక్షాన్ని చేరక ముందే బుద్ధుడు తాత్విక అధ్యయనం చేసినట్లు అంబేద్కర్ పేర్కొన్నారు. రాజగృహ నుంచి ఆయన ప్రయాణమై వెళ్లేమార్గంలో సాంఖ్యశాస్త్రాన్ని ఆయన అభ్యసించాడు. సాంఖ్యం బుద్ధుడ్ని తర్కబద్ధమైన ఆలోచనకు పురిగొల్పింది. జ్ఞానం ధ్యానం నుంచి వచ్చేది కాదని అది తర్కబద్ధమైందనీ, హేతువివేచనా పూర్ణమైందనీ ఆయన గ్రహించాడు సాంఖ్య దర్శనం భారతీయ తత్వశాస్త్రాల్లో హేతుబద్ధమైనది. భౌతిక వాదంతో కూడింది. ఈ దర్శనాన్నిరచించిన కపిలుడు జ్ఞానతత్వ దార్శనికుడిగా పేరొందాడు. కపిలుని గురించి కేత్తు మహాపండితుడు వ్రాస్తూ కపిలుడు తత్వశాస్త్ర జ్ఞానంలో ప్రముఖమైన పాత్ర నిర్వహించాడనీ ఆయనకు తత్వశాస్త్రంలో అందరూ శిష్యులేనని పేర్కొన్నాడు. నిజానికి బుద్ధుడుగా గౌతముడు రూపొందే క్రమం నుండి ఎంతో భారతీయ తాత్విక జిజ్ఞాస మదనంలోకి వచ్చింది. అంతకు ముందు వున్న చార్వాకులు రూపొందించిన భౌతిక, తాత్విక వాదాన్ని సామాజికరించే పనికూడా బౌద్ధం స్వీకరించిందని అది చాలా క్లిష్టతరంగా సాగిందని మనకర్థమవుతుంది. ఆధ్యాత్మికవాదం, భౌతిక వాదం రెండూ సామాజిక, అన్యయాలకు దూరంగా ఉన్నప్పుడు గౌతమ బుద్ధుడు భౌతిక వాదానికి సామాజిక ధర్మాన్ని సమన్వయించాడని చెప్పవచ్చు. ఇకపోతే బుద్ధుడు తనదైన దర్శనాన్ని రూపొందించుకోవడానికి అప్పటికి ఉనికిలోఉన్నఅన్ని దర్శనాలను అధ్యయనం చేశాడు. కొంతకాలం వాటితో నడిచాడు. అందులోని వైఫల్యాలను గమనించాడు. సమాజం అందులో వేటిని ఆచరించలేకపోతుందో అర్థం చేసుకున్నాడు. సమాజానికి నూతన దర్శనాన్ని రూపొందించడానికి తాను



సిద్ధార్థుడి నుండి బుద్ధుడు కావడానికి తీవ్రమైన ప్రాయోగికమైన పరిశీలనకు పూనుకొన్నాడు. ఈ విషయంపై దాస్ గుప్తా తన 'ఏ హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ'లో ఇలా అన్నాడు. ఏ తత్వశాస్త్రమైన సమాజానికి అన్వయించబడి సామాజిక రుగ్మతలకు ఔషధంగా రూపొంది అదిమానవుల్ని నైతిక మార్గంలో నడపగలిగినప్పుడు అది విస్తృతమై ఆ ధర్మం ఎల్లలు దాటి ప్రపంచానికి విస్తరిస్తుందని బౌద్ధం నిరూపించింది. బుద్ధుడు రూపొందించిన ధర్మ పదం ఎంతో విశిష్టమైనది. ప్రపంచ దర్శనాలన్నింటిలో అత్యుత్తమైంది, ఆదర్శమైంది, దార్శనికమైంది. మానవుణ్ణి అగ్నిపుటంలో వేసి సువర్ణంలా తీర్చిదిద్ది మానవ మనుగడకు నూతన మార్గాన్ని నిర్మించింది ధమ్మపదం. ఇందులో పేర్కొనబడని అంశం లేదు. మానవునకు సమాజం, పరిసరాలు, వ్యక్తిత్వం, పంచేంద్రియాలు, మనసు, సుఖం, దుఃఖం, నీతి వర్ణతత్వం, ఉచ్ఛనీచాలు, ఉన్మాదం, సన్మార్గం, శాంతిఅన్ని విషయాలు లోతుగా సోదాహరణాత్మకంగా పరిశీలించబడ్డాయి. మానవుడు తన్ను తాను వెలిగించుకోటానికి ఒక మహాజ్వల ధార్మిక కాంతి పుంజం ధమ్మ పదంలో ఉంది. ప్రతి మనిషి మరొక మనిషిని అవమానించే, నిర్ధించే, అణిచివేసే సమాజానికి ప్రత్యామ్నాయంగా, ప్రతి మనిషి తన్ను తాను జయించే, తన్నుతాను నియంత్రించుకునే, నిగ్రహించుకునే, నిర్మించుకునే సూత్రాలు ధమ్మపదంలో ఉల్లఖింపబడ్డాయి. బౌద్ధ సాహిత్యాన్ని భారతదేశంలో చరిత్రకు అన్వయించిన వారిలో రొమిల్లా థాపర్, డి.డి. కోశాంబి చాలా ముఖ్యులు. అశోకుడు బౌద్ధంలోకి వచ్చాకదేశంలో, ప్రపంచంలో శాంతి వర్ధిల్లింది. ఈ అశోకున్ని బౌద్ధంలోకి తెచ్చింది ఒక ఆంధ్రుల దళిత స్త్రీయే. ఒకసారి రొమిల్లాథాపర్ ఇచ్చిన కథను చూద్దాం. అశోకుడు ముస్లింయేతర స్త్రీ పుత్రుడు. అశోకుడు వివాహమాడింది కూడా అనేక తెగల స్త్రీలను వివాహమాడాడు. అతనికి చండాశోకుడు అని పేరు ఉంది. అతని కత్తితో వేల కుత్తుకలు తునుమాడాడు. కళింగలో ఉన్న ఒక దళిత స్త్రీ ఆయనకు జ్ఞాన బోధ చేసింది. కళింగ రాజ్యం ఆంధ్రులది. ఆమె దళిత స్త్రీయే. తాత్కాలిక నివాసం గురించి తెలియజేశాయి. అశోకుడు తండ్రి మరణశయ్యమీద ఉండగా, బలవంతులైన మంత్రుల సహాయంతో పదవిని సాధించేందుకు చేసిన ప్రయత్నాలను వివరిస్తాయి. రాష్ట్ర పాలకునిగా అశోకుడు బౌద్ధం ప్రజలకు పరిచయం చేసి రాజ్యం శాంతివంతంగా ఉండేందుకు బౌద్ధమే మార్గమని ప్రజలందరిని బౌద్ధంవైపు నడిపించాడు. అటువంటి మహోన్నతమైనటువంటి బౌద్ధ ధర్మం ఈనాడు భారతదేశానికి అన్ని దిశలుగా మతోన్మాదం తగ్గడానికి భారతదేశం ఇతర దేశాలతో సామాజిక సాంస్కృతిక జీవన వ్యవస్థలను విస్తృతి చేసుకోవడానికి బౌద్ధతత్వం, అశోకుని భావజాలం, బౌద్ధ సాంస్కృతి నిర్మాణం ఒక చారిత్రక అవసరం. దక్షిణాసియ దేశాలన్ని ఈమార్గంలో నడిచి పరస్పర సహకారం తో పరస్పర అభ్యుదయంతో, పరస్పర మైత్రితో వర్ధిల్లడానికి బౌద్ధ ధర్మమే ప్రపంచశాంతి సూత్రం మార్గంలోనడుద్దాం. ●

# భయంతోనే కులగణనకు మోడీ సై



## విపక్షాల నుంచి వచ్చే వ్యతిరేకతను ప్రధాని భరించలేక పోతున్నారు..

## బీహార్ ఎన్నికలకు సరికొత్త వ్యూహాలతో కాంగ్రెస్: రాహుల్ గాంధీ

**దర్భంగా(బీహార్), మే 15:** దేశంలో అణగారిన వర్గాలనుంచి వ్యతిరేక ఎదురవుతున్నదనే భయం తోనే ప్రధానిమోడీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలోప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాలతరపున పోరాడుతున్న ప్రతి పక్షానికి ప్రధాని భయపడ్డారన్నారు. బీహార్‌లోని దర్భాంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానికనేతలు అధికారులు ఎంతో ప్రయత్నించారన్నారు. అన్ని అడ్డంకులను అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివరిలో బీహార్ శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటినుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బీహార్‌లో యువతతో మమేక మయ్యేందుకు తలపెట్టిన శిక్షా న్యాయ్‌సంవాద్ కార్యక్రమాన్ని రాహుల్‌గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు అధికారులు ఎంతోప్రయత్నించారు. యూనివర్సిటీ గేటు బయటే నాకారును నిలిపివేసారన్నారు. అయినా కూడా తాను వెనకడుగు వేయలేదని నడుచు కుంటూ సభా వేదికమీదికి చేరుకున్నాను. బీహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందంటే మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించిందని అన్నారు.

ఇదేశక్తి నరేంద్రమోడీని గద్దెదించుతుందని అన్నారు. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కుల గణను మోడీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసున్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమంకోసం కాకుండా అంబాని, ఆదానిలకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు. కేవలం ఐదుశాతంమందిప్రజల ప్రయోజనాల కోసమే మోడీప్రభుత్వం కృషిచేస్తోందని ఆరో పించారు. దళితులు, ఒబిసిలు, ఆదివాసీలకు ఈప్రభుత్వంలో స్థానం లేదని కార్పొరేట్ వ్యక్తులకే మోడీ ప్రభుత్వం వత్తాసు పలుకు తున్నదని విమర్శించారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ప్రైవేటు కళాశాలలు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ కోసం కేటాయించిననిధులను విడుదలచేయాలని రాహుల్‌గాంధీ డిమాండ్‌చేసారు. ప్రభుత్వం మెడలు వంచి అయినా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

# సీజ్‌ఫైర్ ఎవరడిగారో ప్రపంచానికి తెలుసు



## జీరో టారిఫ్ అంశాలు చర్చల్లో ఉండగా ప్రస్తావన అనవసరం: విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, మే 15:** కాల్పుల విరమణకు ఎవరు పిలుపునిచ్చారో స్పష్టంగా వెల్లడి అయిందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. అలాగే చాలా వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌లు ఆఫర్‌చేసిందని అమెరికా అధ్యక్షుడుచేసిన వ్యాఖ్యలపైనా స్పందించారు. ఆపరేషన్ సిందూర్, భారత్ పాక్ కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఆయన మాట్లాడుతూ మేం ఆదేశ మిలిటరీపై దాడిచేయలేదు. మే ఏడో తేదీ వెనక్కి తగ్గడానికి ఇష్టపడనివారు మే 10మాత్రం తగ్గారు. కాల్పుల విరమణ ఎవురు కోరుకున్నారో దీనినిబట్టే తెలుస్తుందని మంత్రి అన్నారు. భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంకోసం చర్చలు జరుగుతున్న తరుణంలో భారత్ పాక్ ఉద్రిక్తతలకు తెరదించని పక్షంలో వాణిజ్యం నిలిపేస్తానంటూ ఇరుదేశాలకు స్పష్టంచేసానని, ఈక్రమంలో అవి అంగీకారానికి వచ్చాయని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. రెండుదేశాలమధ్య చర్చలు జరుగుతున్నాయి. అవి సంక్లిష్ట చర్చలు. ప్రతి అంశంపై నిర్ణయం తీసుకునేవరకూ అవికొనసాగుతూనే ఉంటాయని వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరంగా ఉండాలని అది జరిగేవరకూ దాని గురించి ప్రకటనచేయడం తొందరపాటే అవుతుందని ట్రంప్‌ను ప్రస్తావించకుండా వ్యాఖ్యలు చేసారు. పాకిస్థాన్‌తో ముఖ్యంగా కాశ్మీర్‌పరంగా మూడో పక్షం జోక్యాన్ని భారత్ అనుమతించదని, కేంద్రంలోని ప్రతి ప్రభుత్వం ఇదే వైఖరిని అనుసరిస్తోందని అలాంటిది తాజా ఉద్రిక్తతలవేళ కాల్పులు విరమణ గురించి ట్రంప్ ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. మనదేశ సమస్య అయిన కాశ్మీర్‌ను అంతర్జాతీయ సమస్యగా చేయడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించిందన్నారు.

పహాల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, భారత్ పాక్ కాల్పుల విరమణ ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడం మొదలైన విషయాలు చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానిని కోరడం వంటి పరిణామాల క్రమంలో జైశంకర్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## పర్వతారోహణకు వెళ్లి ముగ్గురు మృతి

**సియాటెల్(అమెరికా), మే 15:** అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రంలో చోటుచేసుకున్న విషాదకర ఘటనలో భారత సంతతికి చెందిన ప్రముఖ ఇంజినీర్ సహా ముగ్గురు పర్వతారోహకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో భారత సంతతికి చెందిన విష్ణు ఇరిగిరెడ్డి మృతి చెందారు. సియాటెల్‌లో నివసిస్తున్న 48 ఏళ్ల విష్ణు, మరో ముగ్గురు స్నేహితులతో కలిసి నార్త్ క్యాస్కేడ్స్‌లోని నార్త్ ఎర్లీ వింటర్స్ స్పియర్స్ ప్రాంతానికి పర్వతారోహణకు వెళ్లారు. పర్వతాన్ని అధిరోహించి, కిందకు దిగుతున్న సమయంలో వాతావరణం ఒక్కసారిగా ప్రతికూలంగా మారడంతో ప్రమాదం సంభవించింది. వారు ఉపయోగించిన యాంకర్ పాయింట్ అదుపు తప్పి, సుమారు 200 అడుగుల లోయలో పడిపోయారు. ఈ దుర్ఘటనలో విష్ణు ఇరిగిరెడ్డితో పాటు మరో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, బృందంలోని నాలుగో వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు.

తీవ్ర గాయాలపాలైనప్పటికీ, ఆ యువకుడు సుమారు 64 కిలోమీటర్ల ప్రయాణించి, సురక్షిత ప్రాంతానికి చేరుకుని అధికారులకు ప్రమాదం గురించి సమాచారం అందించారు. ఆయన అందించిన వివరాలతో వెంటనే సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. రెస్క్యూ బృందాలు హెలికాప్టర్ల సహాయంతో ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాలను వెలికితీశారు. విష్ణు ఇరిగిరెడ్డి, సియాటెల్‌లోని ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ సంస్థ ఫ్లూక్ కార్పొరేషన్‌లో ఇంజినీరింగ్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన తన రంగంలో నిష్ణాతుడిగా పేరుపొందడమే కాకుండా, గ్రేటర్ సియాటెల్ ప్రాంతంలో జరిగే పలు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. విష్ణు మరణవార్త ఆయన కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# భారత్‌లో ఐఫోన్ల తయారీ వద్దన్నా..

## టిమ్‌కుక్‌కు నేనే సూచించా: అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**దుబాయి, మే 15:** భారత్‌లో ఐఫోన్లను తయారు చేయవద్దని యాపిల్ సంస్థ సిఇఒ టిమ్‌కుక్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. యాపిల్ ఐఫోన్లను భారత్‌లో తయారు చేయడం తనకు ఇష్టం లేదనీ, అత్యంత టారిఫ్‌లు విధించే దేశాల్లో భారత్ ఒకటని టిమ్‌కుక్‌కు చెప్పినట్లు ట్రంప్ తెలిపారు. దోహాలో ఓ వ్యాపార కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్, టిమ్‌కుక్‌తో తనకు చిన్న సమస్య ఉందని వ్యాఖ్యానించారు. టిమ్‌కుక్‌తో తాను బాగానే వ్యవహరిస్తున్నానని, ఇన్నేళ్లు చైనాలో ఐఫోన్లు తయారు చేసినా సహించామని ట్రంప్ తెలిపారు. ఇప్పుడు ఆయన ఐఫోన్లను భారత్ వ్యాప్తంగా తయారు చేయాలని యోచిస్తున్నారని చెప్పారు. భారత్ ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటన్న ట్రంప్, అక్కడ వ్యాపారం చేయడం చాలా కష్టమని యాపిల్ సిఇఒతో అన్నట్లు వివరించారు. భారత్ కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనీ, ఆ దేశం తనను తాను చూసుకోగలదని టిమ్‌తో చెప్పినట్లు ట్రంప్ వెల్లడించారు. తన వల్ల యాపిల్ సంస్థ ఇప్పుడు యూఎస్‌లో 500బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని యోచిస్తోందని అన్నారు. తక్కువ తయారీ ఖర్చు ఉండటం వల్ల ఐఫోన్లు గతంలో ఎక్కువగా చైనాలో తయారయ్యేవి. ట్రంప్ వచ్చాక చైనాపై అధిక సుంకాలను ప్రకటించారు. యాపిల్ ఫోన్లు ఎక్కువగా అమెరికాలో అమ్ముడవుతాయి. ట్రంప్ సుంకాల వల్ల ఎటూ పోలేని పరిస్థితుల్లో యాపిల్, తన ఉత్పత్తిని భారత్‌కు మార్చాలని యోచించింది. ప్రస్తుతం భారత్‌లో యాపిల్‌కు తమిళనాడులో రెండు, కర్ణాటకలో ఒక తయారీ కేంద్రాలున్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఐఫోన్ల అసెంబ్లింగ్ 60శాతం పెరిగింది. మరో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యోచిస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికాలోనే పెట్టుబడులు పెట్టాలని ట్రంప్ యాపిల్‌పై ఒత్తిడి చేస్తున్నారు.

ఇక అదే కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, తన చర్యల వల్ల అమెరికా దిగుమతులపై సుంకాలను సున్నాకు చేరుస్తామని భారత్ తనకు చెప్పిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు భారత్ అలాంటి ప్రకటనే చేయక పోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా ట్రంప్ ఇలాగే అవగాహనా రాహిత్యవ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని వాణిజ్యంతో నివారించినట్లు తెలిపారు. అయితే వాణిజ్యం ప్రస్తావనే తమ మధ్య రాలేదని భారత్ అధికారికంగా ప్రకటించింది.

## ఎంపి మంత్రి విజయ్ షాపై సుప్రీం ఆగ్రహం


### ముందు హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని ఆదేశం



**న్యూఢిల్లీ, మే 15:** ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు తెలియజేసిన కల్నల్ సోఫియా ఖురేషీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి వంటి గౌరవప్రదమైన పదవిలోఉండి ఎలాంటి మాటలు మాట్లాడుతున్నారో అర్థమవుతుందా అని నిలదీసింది. కర్నల్ సోఫియాపై వివాదాస్పద వ్యాఖ్యల చేసినందుకు మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై కేసు నమోదుచేయాలని ఆ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. వాటిని సవాలు చేస్తూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా తక్షణమే విచారణ చేపట్టాలని మంత్రి తరఫు న్యాయవాది చీఫ్ జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యలపై జస్టిస్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాధ్యత గల మంత్రిగా ఉండి ఈ తరహా ప్రకటనలు చేయడం ఏంటని నిలదీశారు. హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వాలని మంత్రి తరఫు న్యాయవాది అభ్యర్థించగా శుక్రవారం విచారణ చేపడతామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ముందు వెళ్లి హైకోర్టులో క్షమాపణలు చెప్పాలని ఆదేశించింది. ఇలాంటి అంశాల్లో కాస్త సున్నితంగా వ్యవహరించండి అని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలో సమగ్రత, క్రమశిక్షణ, త్యాగం, నిస్వార్థం, గౌరవం, అజేయమైన ధూర్యం నిండి ఉన్న సంస్థ ఒక్క సైన్యం మాత్రమే అని బెంచ్ న్యాయమూర్తులు అన్నారు.

# పిల్లర్‌మాటున నక్కిన ఉగ్రవాదిని గుర్తించిన డ్రోన్ కెమెరా



## ఎన్‌కౌంటర్ జరిపిన బలగాలు

**త్రాల్, (జమ్ముకాశ్మీర్), మే 15:** జమ్ముకశ్మీర్‌లోని పహాల్గాం ఘటన తర్వాత ఉగ్రవాదుల ఏరివేతను ముమ్మరం చేసిన సైన్యం, ఆ దిశలో ముందుకు సాగుతోంది. ఈ మేరకు పుల్వామా జిల్లాలోని త్రాల్‌లో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు జైషే మహ్మద్ ముఠాకు చెందిన ముష్కరులను హతమార్చింది. అందులో ఒక ఉగ్రవాదిను ముట్టబెట్టిన డ్రోన్ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. త్రాల్ ప్రాంతంలోని నదిర్ గ్రామంలో ఉగ్రవాదుల కదిలికలపై నిఘా వర్గాల ద్వారా సమాచారం అందింది. దీంతో భద్రతా సిబ్బంది తనిఖీలు చేపట్టింది. అప్పుడే ఉగ్రవాదులు కాల్పులు జరపగా, వెంటనే ఎన్‌కౌంటర్ మొదలైంది. కొన్ని గంటలపాటు కాల్పులు జరిగాయి. ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాయి భద్రతా దళాలు. వారిని ఆసిఫ్ అహ్మద్ షేక్, అమిర్ నజీర్‌వని, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించాయి. అయితే ఎన్‌కౌంటర్ సమయంలో ఒక ఉగ్రవాది నిర్మాణంలో ఉన్న భవనంలోని బేస్‌మెంట్ వెళ్లి దాకున్నాడు. దీంతో అతడు ఎక్కడ ఉన్నాడో తెలుసుకునేందుకు భద్రతా దళాలు డ్రోన్ కెమెరాను రంగంలోకి దించాయి. అప్పుడు ముష్కరుడు ఓ పిల్లర్ చాటున ఉన్నట్టు గుర్తించి చుట్టుముట్టాయి. ఆ తర్వాత మట్టుబెట్టాయి. ఆ దృశ్యాలు డ్రోన్ కెమెరాలో రికార్డవ్వగా, ఇప్పుడు వైరల్ అయ్యాయి. కాగా, గత రెండు రోజుల్లో రెండు ఎన్‌కౌంటర్లు జరిగాయి. దక్షిణ కశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో గురువారం జరిగిన ఆపరేషన్‌లో ఇద్దరు టాప్ లష్కరే ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. వీరిని షహిద్ కుట్టా, అద్నాన్ షఫిగా గుర్తించాయి. షహిద్ 2023లో లష్కరేలో చేరగా, గతేడాది ఏప్రిల్‌లో ఓ రిసార్ట్ వద్ద కాల్పుల ఘటనకు అతడే బాధ్యుడు. అప్పుడు ఇద్దరు జర్మనీ పర్యటకులు, వ్యాన్ డ్రైవర్ గాయపడ్డారు. ఇటీవల పహాల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రతీకారంగా షహిద్ ఇంటిని భద్రతా దళాలు పేల్చేశాయి.

## పాక్ అణుకేంద్రాలనుంచి రేడియేషన్ లీకేజి లేదు..

### వియన్నా అంతర్జాతీయ సంస్థ వెల్లడి

**వియన్నా, మే 15:** భారత్, పాకిస్థాన్ మధ్య ఇటీవల నెలకొన్న సైనిక ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్‌లోని ఏ అణు కేంద్రం నుంచి కూడా ఎలాంటి రేడియేషన్ లీక్ కాలేదని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ) స్పష్టం చేసింది. ఈ మేరకు వియన్నా కేంద్రంగా పనిచేస్తున్న ఈ అంతర్జాతీయ అణు పర్యవేక్షణ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. పాకిస్థాన్‌లో ఏదైనా అణు ఘటన లేదా రేడియోధార్మికత లీకేజీ జరిగినట్లు దృష్టికి వచ్చిందాఅన్న ప్రశ్నకు ఐఏఈఏ అధికార ప్రతినిధి స్పందిస్తూ, మీరు ప్రస్తావిస్తున్న నివేదికల గురించి మాకు తెలుసు. ఐఎఇఎ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, పాకిస్థాన్‌లోని ఏ అణు కేంద్రం నుంచీ ఎలాంటి రేడియేషన్ లీక్ లేదా రేడియోధార్మికత విడుదల కాలేదు అని తెలిపారు. 2005లో ఏర్పాటైన ఐఎఇఎకు చెందిన ఇన్సిడెంట్ అండ్ ఎమర్జెన్సీ సెంటర్ (ఐఇసి), అణు ప్రమాదాలు, రేడియేషన్ సంఘటనలకు సంబంధించి అంతర్జాతీయ సహాయాన్ని సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతకు ముందు, పాకిస్థాన్‌లోని కిరానా హిల్స్ ప్రాంతంలో ఉన్న అణు కేంద్రాలపై భారత్ దాడి చేసిందన్న వార్తలను భారత వైమానిక దళం ఖండించింది. కిరానా హిల్స్‌పై తాము ఎలాంటి దాడి చేయలేదని ఎయిర్ మార్షల్ ఏకే భారతి, ఎయిర్ ఆపరేషన్స్ డీజీ రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లోని కొన్ని సురక్షిత అణు ప్రాంతాల్లో రేడియేషన్ లీకేజీ జరిగిందన్న నివేదికల నేపథ్యంలో అమెరికా ఏదైనా బృందాన్ని ఇస్లామాబాద్‌కు పంపిందా అని మే 13న వాషింగ్టన్ డీసీలో జరిగిన యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రెస్ బ్రీఫింగ్‌లో ప్రధాన డిప్యూటీ అధికార ప్రతినిధి థామస్ పిగాట్‌ను ప్రశ్నించగా, ఈ సమయంలో దీనిపై చెప్పడానికి నా వద్ద ఏమీ లేదు అని సమాధానమిచ్చారు.

## టిఆర్‌ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించాలి

### ఐక్యరాజ్యసమితిలో భారత్ డిమాండ్

**న్యూయార్క్, మే 15:** జమ్ముకశ్మీర్‌లో జరిగిన పహాల్గాం ఉగ్రదాడికి కారణమైన లష్కరే అనుబంధ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)ను ఉగ్రసంస్థగా ప్రకటించాలని భారత్ డిమాండ్ చేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఉన్నతాధికారులను భారత ప్రతినిధుల బృందం కలిసింది. పహాల్గాం ఉగ్రదాడి గురించి వివరించింది. న్యూయార్క్‌లో ఉన్న భారత ప్రతినిధుల బృందం బుధవారం కౌంటర్ టెర్రరిజం కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరేట్ ఉన్నతాధికారులను కలిసింది. ఆంక్షల పర్యవేక్షణ బృందం, యూఎన్‌లోని ఇతర భాగస్వామ్య దేశాలతో చర్చలు జరిపింది. ఆఫీస్ ఆఫ్ కౌంటర్ టెర్రరిజం, కౌంటర్ టెర్రరిజం కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరేట్‌తో భేటీ అయిందని అధికార వర్గాలు వెల్లడించాయి. పహాల్గాం మారణహోమానికి బాధ్యులుగా ప్రకటించుకున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సంస్థ, ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొత్తగా ఏర్పాటైంది. ఉగ్రవాది షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ ఆ ఉగ్రసంస్థ వ్యవహరిస్తున్నారు. అయితే ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను కేంద్ర హోంశాఖ ఇప్పటికే ఉగ్రసంస్థగా ప్రకటించింది. 2023 జనవరి 6వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఉగ్ర కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ ద్వారా యువతను నియమించుకుంటోందని హోంశాఖ తెలిపింది. ఆయుధ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడుతోందని చెప్పింది. ఉగ్రవాదంలో చేరేలా సామాజిక మాధ్యమాల వేదికగా ప్రభావితం చేస్తోందని, అందరినీ ప్రేరేపిస్తోందని వెల్లడించింది. ఏప్రిల్ 22న పహాల్గాంకు దగ్గర్లో ఉన్న బైసరన్ లోయలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులు కిరాతక చర్యకు పాల్పడి26 మంది అమాయకుల ప్రాణాలను పొట్టనపెట్టుకున్నారు. దీంతో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి 100మంది ఉగ్రవాదులను హతమార్చింది. ఉగ్రస్థావరాలను మట్టుబెట్టింది.

## అమెరికాలో భారత్ విద్యార్థి విడుదలకు కోర్టు ఆదేశం

**వర్జీనియా(యుఎస్‌ఎ), మే 15:** హమాస్ భావజాలాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న ఆరోపణలపై అమెరికాలో అరెస్టయిన భారత విద్యార్థి బదర్ ఖాన్ సురికి అక్కడి న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. నిర్బంధంలో ఉన్న సురిని వెంటనే విడుదల చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. అతడిని టెక్సాస్ నుంచి వర్జీనియాకు వెళ్లేందుకు అనుమతించాలని డిస్ట్రిక్ట్ జడ్జి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాషింగ్టన్ డీసీలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్ట్ డాక్టోరల్ విద్యార్థిగా ఉన్న బదర్ ఖాన్ సురి హమాస్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నాడని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్‌ఎస్) ఆరోపించింది. అతడికి హమాస్‌లోని పలువురితో సంబంధాలు ఉన్నట్లు పేర్కొంది. దీంతో అతడి వీసాను రద్దుచేసి, వర్జీనియాలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు. దీంతో తన అరెస్టును సవాల్ చేస్తూ సురి కోర్టును ఆశ్రయించాడు. ఇది పూర్తిగా రాజకీయకుట్ర అని తన పిటిషన్‌లో ఆరోపించాడు. విచారణ జరిపిన ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ వర్జీనియా కోర్టు అతడికి తాత్కాలిక ఉపశమనం కల్పించింది.

తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు అతడిని అమెరికా నుంచి బహిష్కరించకూడదని స్పష్టం చేసింది. ప్రస్తుతం సురిని లూసియానాలోని ఇమిగ్రేషన్ డిటెన్షన్ సెంటర్‌లో ఉంచినట్లు అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వెల్లడించింది. అక్కడి నుంచి వెంటనే అతడిని విడుదల చేయాలని అధికారులను కోర్టు ఆదేశించింది.

# జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

## ముగ్గురు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్, మే 15:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మరవేట కొనసాగుతోంది. పుల్వామా జిల్లాలోని త్రాల్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాలనుంచి సమాచారం రావడంతో భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఈక్రమంలోనే నాదిర్‌గ్రామంలో గాలింపుచేస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీనితో భద్రతా సిబ్బంది ఎదురు కాల్పులుచేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో జైషే మహ్మద్ ముఠాకు చెందిన ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. హతులను ఆసిఫ్ అహ్మద్‌షేక్ అమిర్‌నజీర్‌వని, యావర్ అహ్మద్ భట్‌గా గుర్తించారు. పహాల్గాం ఉగ్రదాడిలో వీరి హస్తం ఉందా అన్న కోణంలో దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి మంగళవారం షోపియాన్ ప్రాంతంలోని జిన్‌పాథర్ కెల్లర్‌లో చోటుచేసుకున్న ఎదురు కాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిని లష్కరే తాయిబాకు చెందిన ముఠా సభ్యులుగా గుర్తించారు.

కాశ్మీర్‌లోయలోపలు దాడులకు పాల్పడినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసారన్‌లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు అతిసమీపంనుంచి కాల్పులుజరిపిన అనంతరం అటవీప్రాంతంలోకి పారిపోయారు. వీరికోసం భద్రతా సిబ్బంది తీవ్రంగా గాలిస్తున్నారు.

ఉగ్రదాడికి కారకులుగా భావిస్తున్న ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదుల ఫోటోలతో కూడిన పోస్టర్లను కూడా ఏర్పాటుచేసారు.

# నిర్బంధంలో జవాన్‌పై తీవ్ర మానసిక హింస



**లాహోర్, మే 15:** పాక్ రేంజర్ల నిర్బంధంలో గత 21 రోజులుగా ఉన్న సరిహద్దు భద్రతా దళం జవాన్ పూర్ణమ్ కుమార్‌షా విడుదలైన సంగతి తెలిసిందే. పాక్ అదుపులో ఉన్నపుడు ఆయనను నిద్రపోనివ్వలేదని, దూషించారని సంబంధిత వర్గాలుతెలిపాయి. నిర్బంధంలోఉన్నన్ని రోజులు పాక్ అధికారులు పూర్ణమ్‌ను మూడు ప్రాంతాల్లో తిప్పి ఒక లొకేషన్ జైలు సెల్‌లో ఉంచారు. వారివద్ద ఉన్ననన్ని రోజులు చాలావరకూ కళ్లకు గంతలుకట్టేఉంచారని సమాచారం. ఆయనను శారీరకంగా హింసకు గురిచేయలేదు కానీ, మాటలతో మాత్రం వేధింపులకు గురిచేసినట్లు చెప్పాడు. కనీసం నిద్రపోనివ్వలేదని, బ్రష్ చేసుకోనివ్వలేదని తేలింది. అలాగే రిహద్దులో మోహరింపు గురించి అక్కడ ఉండే సీనియర్ అధికారుల గురించి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నించారని పేర్కొన్నాయి. కాంటాక్టు వివరాలు ఇవ్వాలని అధికారులు ఒత్తిడిచేసారని తెలుస్తోంది. అయితే బిఎస్‌ఎఫ్ నిబంధనల ప్రకారం ఆయన వద్ద ఎలాంటి ఫోన్ లేకపోవడంతో వారికి వివరాలుఅందలేదు. ఇక ఈప్రశ్నలన్నీ అడిగినఅధికారులు సివిల్ దుస్తుల్లో ఉన్నట్లు తెలిసింది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రైతులకు రక్షణగా గతనెల 23న గస్తీనిర్వహిస్తున్న సమయంలో పూర్ణమ్ అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అది పాక్ భూభాగం అన్న అంశాన్ని గుర్తించలేకపోయారు. పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను నిర్బంధంలోకి తీసుకున్నారు. జవాన్ విడుదలకోసం రెండుదేశాల భద్రతాదళాలు ఆరుసార్లు చర్చలుజరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. భర్త విడుదలకోసం ఆయన భార్య కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపనచేసారు.

అయితే ఈనెల మొదటివారంలో రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో మన భూభాగంలోకి ప్రవేశించిన పాక్ రేంజర్ మహ్మదుల్లాను బిఎస్‌ఎఫ్ అదుపులోకి తీసుకుంది. దీనితో పాకిస్థాన్ పైనా ఒత్తిడిపెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను విడుదలచేసింది. బిఎస్‌ఎఫ్‌కూడా పాక్ రేంజర్‌ను అప్పగించింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# ఉండి నియోజకవర్గం అభివృద్ధి కి కట్టుబడి ఉన్నా: రఘురామ కృష్ణంరాజు



**భీమవరం (ఆకివీడు)మే 15ప్రభాతవార్త** :ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, తాగునీటి వనరులలో చేపల చెరువుల నీళ్లు, కాలవ గట్ల నివాసాల్లోని సెప్టిక్ నీటిని వదిలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ఉండి నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు తెలిపారు. గురువారం ఆకివీడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంలో తొలుత హాస్పటల్ ను ఆనుకుని ఉన్న ఖాళీ ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఇటీవల దాతల సహకారంతో సిహెచ్సి నందు ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. వారికి అనారోగ్యం వస్తే ఆర్థికంగా చితికి పోతారని, ప్రైవేటు ఆసుపత్రులలో వివిధ పరీక్షల పేరిట వేలాది రూపాయలు, అలాగే డెలివరీ కి తక్కువలో తక్కువ రూ.50 వేలు ఖర్చు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆకివీడు సిహెచ్సిని అన్ని విధాలుగా శాసనసభ్యులు అభివృద్ధి చేయడం జరిగిందని, అదే స్థాయిలో మీరు కూడా వైద్య సేవలు అందించి పేదలను ఆరోగ్యపరంగా ఆదుకుని, మంచి పేరు తేవాలన్నారు. డెలివరీలు పెరగాలని, అలాగే ఓపి కూడా బాగా పెరగాలని అన్నారు. రానున్న వారంలోపుగా ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్య నిపుణులు కాంటాక్ట్ పద్ధతిలో నియామకానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఆసుపత్రి సందర్శన అనంతరం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో పెను మార్పులు తీసుకురావడం జరిగిందని, సిబ్బంది కొరత ఉందని డాక్టర్ బిలాల్ చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, డాక్టర్ బిలాల్, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.భువన, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు, డ్వామా పి.డి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, తహసిల్దార్ ఎ.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణ మోహన్, స్థానిక ప్రజా ప్రతినిధి మోటుపల్లి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత..

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు, మే 14 (ప్రభాతవార్త) :** అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. గురువారం ఏలూరు జ్యూట్ మిల్ జంక్షన్ సమీపంలో కృష్ణా-ఏలూరు కాలువపై రూ.5 కోట్ల తో నిర్మించనున్న నాలుగు వరుసల వంతెన నిర్మాణానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ నూర్జాహాన్ పెదబాబులతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిగా విస్మరించిందన్నారు.కృష్ణా-ఏలూరు కాలువపై వంతెన నిర్మాణానికి గతంలోనే నిధులు మంజూరైనప్పటికి ఆ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంవల్ల పనులు ఐదేళ్లు వెనక్కివెళ్లాయన్నారు.తిరిగి కూటమి ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన వంతెన నిర్మాణం భవిష్యత్ లో ఏలూరు నగర అభివృద్ధికి, ట్రాఫిక్ నియంత్రణకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ వంతెన నిర్మాణాన్ని ఏడాది కాలం లో పూర్తి చేయాలని గడువు ఉన్నప్పటికీ నాణ్యతతో 9 మాసాల కాలంలో పూర్తిచేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు కొరత ఉన్నప్పటికి ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని ఇప్పటికే 50 శాతం పూర్తయిందన్నారు.





# సమీకృత సాగుతో రైతులు లాభాలు అర్జించాలి..

**ఏలూరు/ఉంగుటూరు,మే 15 (ప్రభాత వార్త):** స్థిరమైన, లాభదాయకమైన వ్యవసాయంకోసం సమీకృత సాగు ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం నాచుకుంట, వెల్లమిల్లిలలో సమీకృత వ్యవసాయ విధానాన్ని(ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్) జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. సమీకృత వ్యవసాయ విధానాన్ని పాటిస్తున్న పంట పొలాలకు చెందిన రైతులు రత్నాజీ, పరిమి సత్యనారాయణలతో మాట్లాడి వారు చేస్తున్న వ్యవసాయ పద్ధతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా సమీకృత వ్యవసాయ విధానాన్ని కలెక్టర్ వెట్రిసెల్వి వారికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత సాగుతో రైతులు లాభాలు ఆర్జించాలన్నారు. ఒకే పంటకు పరిమితం కాకుండా ఉన్న భూమిలో సమీకృత వ్యవసాయ విధానంలో వీలైనన్నీ ఎక్కువ పంటలు పండించాలన్నారు. ఎండా, వానలను లెక్కచేయకుండా ఆరుగాలం శ్రమించే రైతులు కష్టానికి తగిన ఆదాయం పొందాలంటే సాగులో వినూత్న పద్ధతులు అవలంబించాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులు సమీకృత వ్యవసాయ విధానాన్ని పాటించడం వల్ల మేలుపొందుతారని, ఈ దృష్ట్యా వారిని ఈ దిశగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఇటువంటి విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసువెళ్లేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు. ఈ సందర్భంగా సంబంధిత రైతులు మాట్లాడుతూ వాతావరణ ఆటుపోట్లు, పెట్టుబడి ఇబ్బందులతో నేడు సాగురంగంలో రైతులు నిలదొక్కుకులేని పరిస్థితి ఉందన్నారు. అయితే అతివృష్టి, లేదా అనావృష్టిలతో పాటు ఒకోక్క సమయంలో పండిన పంటకు ధర దక్కని పరిస్థితులు ఉంటాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పూర్తిగా పంటలసాగుపైన ఆధారపడకుండా అనుబంధరంగాలైన పశుపోషణ, జీవాలు, చేపలు, కోళ్ల పెంపకాలను జోడించి సమీకృత వ్యవసాయం ద్వారా రైతులకు వివిధ రూపాల్లో ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు.



# రెవెన్యూ రికార్డు ట్యాంపరింగ్ చేసిన భాద్యులపై చర్యలు తీసుకోవాలి.

## - తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు నిరసన

**కాళ్ళ మే 14 (ప్రభాతవార్త)** : రీ సర్వే విషయంలో రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కాళ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద కాళ్ళ గ్రామానికి చెందిన రైతులు సోమవారం ఆందోళన చేశారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ బ్రిటీష్ వారి కాలంలో జరిగిన సర్వే ప్రకారం కాళ్ళ వ్యవసాయ భూముల విస్తీర్ణం సుమారు 3,862 ఎకరాలుగా ఉందన్నారు. రైతుల భూసమస్యలను తగ్గించి, రెవెన్యూ రికార్డులను ఆధునీకరించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే నిర్వహించారన్నారు. ఈనాటికి కూడా కాళ్ళ వ్యవసాయ భూమి విస్తీర్ణం 3,862 ఎకరాలు అంటే భూమిలో ఏవిధమైన మార్పు లేదన్నారు. భూములను ఆన్లైన్ చేసిన సంధర్భంలో రెవెన్యూ రికార్డులను తారుమారు చేశారని తహసీల్దార్ సుందర్ సింగ్ కు వివరించారు. అనర్హులను 1బిలో నమోదు చేయటం వలన అర్హులమైన మేమంతా రోడ్డున పడ్డామన్నారు. కాళ్ళ గ్రామంలో రీసర్వే జరిగి చాలాకాలం. ఒక్కొక్క రైతుకు ఎకరాకు 2 సెంట్ల నుంచి 40 సెంట్లు భూమి వ్యత్యాసం చూపిస్తున్నారని వాపోయారు. ఉన్నత అధికారులు స్పందించి ప్రత్యేక బృందంతో రెవెన్యూ రికార్డులను ఆడిట్ చేయించి ప్రస్తుతం జరిగిన రీసర్వేతో సరిచూసి గ్రామంలోని భూసమస్యలు పరిష్కారించాలన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్య ను తీసుకెళ్లనున్నట్లు వారు స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో తోట కృష్ణ, గనిశెట్టి సురేష్, మైడి శ్రీనివాసు, తోట శ్రీనివా, గ్రంధి సోమయ్య, గ్రంధి చింతారావు, నిమ్మల సుబ్బారావు, గనిశెట్టి మల్లేశ్వరరావు, బండారు సోమేశ్వరరావు, పోతినీడి పార్థసారథి, యాతం సత్యనారాయణ, నిమ్మల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 18న తణుకులో తిరంగ యాత్ర

### -ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని యాత్ర
### - రాజకీయేతర కార్యక్రమంగా నిర్వహణ
### -తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపు



**తణుకు, మే 15(ప్రభాత వార్త):** ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా యాత్రలో భాగంగా ఆదివారం తణుకులో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. భారత సాయుధ దళాల పట్ల ప్రజల కతజ్ఞతా భావాన్ని వ్యక్తపరిచే రాజకీయేతర ఉద్యమంగా ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా ఈనెల 18న (ఆదివారం) ఉదయం 8 గంటలకు తణుకు మున్సిపల్ కార్యాలయం నుంచి వెంకటేశ్వర థియేటర్ సెంటర్ వరకు తిరంగా యాత్ర జరుగుతుందని ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ తిరంగ యాత్ర పూర్తిగా రాజకీయతరమైనదని ఈ కార్యక్రమంలో ఎలాంటి రాజకీయ పార్టీల చిహ్నాలు నాయకుల చిత్రాలు పోస్టర్లు ముద్రలు లేకుండా కేవలం జాతీయ పతాకంతోనే యాత్రలో పాల్గొనాలని కోరారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల పట్ల గౌరవాన్ని వ్యక్తపరిచే విధంగా ఈ కార్యక్రమం కొనసాగాలని సూచించారు. తణుకు నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి ప్రజలు పాల్గొని శాంతియుతంగా, క్రమశిక్షణతో పాల్గొనాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# పాలిసెట్‌లో రూట్స్ విద్యార్థికి స్టేట్ 18వ ర్యాంకు

## - అభినందించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు, మే 15 (ప్రభాత వార్త):** ఇటీవల విడుదలైన పాలిసెట్ ఫలితాల్లో తణుకు పట్టణానికి చెందిన రూట్స్ స్కూలు విద్యార్థి అద్భుతమైన ప్రతిభ కనబరచినట్లు స్కూలు ప్రిన్సిపాల్ ఎల్కే త్రిపాఠి తెలిపారు. రూట్స్ స్కూలులో చదువుతూ పాలిసెట్ రాసిన అడిన యశ్వంత్ పవన్‌సాయిరాం 120 మార్కులకు గాను 120 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 18వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సాయిరాంను తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సత్కరించి పుష్పగుచ్ఛంతో అభినందించారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. అంతేకాకుండా అదే స్కూలుకు చెందిన కె.చంద్రధర్ 118 మార్కులు సాధించి 82వ ర్యాంకు, ఏఎస్ఎస్ కోటేశ్వరరెడ్డి 173, సీహెచ్ సాయి మీనాక్షి 302, యు.హన్సిత పద్మిని 360, సీహెచ్ శృతి 690, ఆర్.మహేశ్వరి 1056, సి.మోహన్య 1710 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను స్కూలు డైరెక్టర్లు ఎల్కే త్రిపాఠి, బి.విద్యాకాంత్, సుధాకర్ వర్మ, ఉపాధ్యాయులు ఎస్కే ఖాసిం, పీవీఎస్ దాస్, పి.మునేశ్వరరావులు అభినందించారు.



# నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**అత్తిలి - మే 15 ( ప్రభాత వార్త ):**అత్తిలి శుక్రవారం ఉదయం 8.00గంటలు నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ట్రీ కటింగ్ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు లైన్మెన్ జామి శ్రీనివాస్ తెలిపారు. సుబ్రహ్మణ్యస్వామి గుడి ఏరియా, గోగులంపేట, గాంధీనగరం ,రెండో వార్డు, రామన్నపేట, పిప్పర రోడ్డు, బ్యాంకు వీధి, తెనుకులవారి కళ్ళం ,పడవల రేవు, మసీద్ ఏరియా, బస్టాండ్ ఏరియా మంచిలి రోడ్డు ,లక్ష్మీ నగరం, చిన్న పేట, మట్టపర్తి గురువు ఏరియా నందు కరెంట ఉండదన్నారు. గ్రామ ప్రజలు సహకరించాలని లైన్మెన్ జామి శ్రీనివాస్ కోరారు.

# రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం

## - మంత్రి రామానాయుడు

**పాలకొల్లు ప్రభాతవార్త** :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అందుకు జరుగుతున్న పనులే నిదర్శనమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మన రైతు %-% మన రామానాయుడు కార్యక్రమంలో భాగంగా గురువారం పాలకొల్లు మండలం లంకలకోడేరు, కాపవరం గ్రామాల్లో రూ 180 లక్షలతో జరగనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను కూటమి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు చేశారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. జరుగుతున్న పనులు పట్ల రైతాంగం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత జగన్ ఐదేళ్ల పాలనలో రైతులకు మేలు జరిగే పనులు జరగకపోగా కాలువల నిర్వహణను గాలికి వదిలేయడంతో తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. నేడు ప్రతి రైతు సంతోషంగా ఆనందంగా ఉన్నారని ప్రజా కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేసుకున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, సర్పంచ్ చొప్పల రజిని, సర్పంచ్ కోలాటి రాధ, కోడి విజయభాస్కర్, నెక్కంటి ఆదినారాయణ, పెనుమత్సవెంకట్రామ సూర్యనారాయణ రాజు,(రామసూరి) వేగిశన్న వెంకట సత్య సూర్యనారాయణ రాజు (సూరిబాబు ) గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, అల్లూరి శ్రీరామమూర్తి రాజు, దంతులూరి పద్మనాభం వర్మ అంగర వీరభద్ర కుమార్, గూడూరి నరసింహమూర్తి, వేగేశన్న బంగారు రాజు, కొత్తలంక లక్ష్మీనారాయణ, నల్లమోతు సత్యప్రసాద్, సిరిగినీ డి బాలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# పాలకమ్మ చెరువు సమీపంలో అక్రమ మట్టి తవ్వకాలు నిలిపివేత

**మొగల్తూరు మే 15 (ప్రభాతవార్త):** మొగల్తూరు గ్రామపంచాయతీ పరిధి పాలకమ్మ చెరువు సమీపంలో అక్రమ మట్టి తవ్వకాల పై వచ్చిన ఫిర్యాదులు మేరకు గురువారం మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ వెంటనే స్పందించి, వీఆర్వో వెంకటలక్ష్మి నీ పంపించి పాల కమ్మచెరువు సమీపంలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను నిలుపుదల చేశారు



# శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు నిర్వహణ



మొగల్తూరు **మే 15 (ప్రభాతవార్త):**ముత్యాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వెలసియున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం నందు అమ్మవారి దేవస్థానమునకు చెందిన హుండీలను గురువారం ఉదయం 10 గంటలకు ఆర్ వి వి రామచంద్ర కుమార్, ఈవో శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానం, నరసాపురం(T&M) వారి పర్యవేక్షణలో దేవాలయ కార్యనిర్వహణాధికారి, మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్, డైరెక్టర్లు గ్రామ పెద్దలు స్థానికులు, గ్రామస్తులు, సమక్షమున హుండీలను తీయగా 50 రోజులకు గాను, రూ 10,71,709/రూపాయలు ఆదాయం వచ్చిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్, చైర్మన్ కడలి మాణిక్యాలరావు, గ్రామ సర్పంచ్ అడ్డాల సూరిబాబు, బొల్లా శ్రీనివాసరావు, సాధనాల మణిబాబు, దొంగ కృష్ణ, కొల్లాటి బాలకృష్ణ, కొల్లాటి మూలస్వామి, అడ్డాల రామచంద్రరావు, అడ్డాల ఏడుకొండలు, అడ్డాల శివన్నారాయణ, బర్రి బ్రహ్మానందం, నాగిడి భగవాన్, కొల్లాటి పెంటయ్య కొల్లాటి నాగరాజు తదితరులు గ్రామ పెద్దలు స్థానికులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అపర భగీరధుడు కాటన్.

**అత్తిలి - మే 15 ( ప్రభాత వార్త ):** ఉభయ గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన అపర భగీరధుడు సర్ ఆర్ధర్ కాటన్ అని అత్తిలి శాఖా గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు అన్నారు. అత్తిలి శాఖా గ్రంధాలయంలో కాటన్ జయంతి ని నిర్వహించారు. కాటన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం ద్వారా ఈ ప్రాంతం బంగారుమయం అయ్యిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రిటైర్డ్ గ్రంథ పాలకుడు గంధం శేష వేంద్రరావు, డేవిడ్ రాజు, బి. నాగేశ్వరరావు ,బి. అవతారమూర్తి , వి. లక్ష్మణరావు , పి వెంకట్రమేశ్వరరావు , ఎన్ . దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఓ అరగంట వర్షం పడింది. ఆరడుగు లోతు నీళ్లు రోడ్డుపై నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం ఏడాది క్రితం గోతుల రోడ్లను మరమ్మతు చేస్తామని ప్రజల కష్టాలకు మోక్షం కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనం నమ్మి ఓట్లు వేశారు. ప్రభుత్వం కూడా కొన్నిచోట్ల రోడ్లు మరమ్మతు చేసింది. కొన్ని పట్టణాల్లోనూ పంచాయతీల్లోనూ 10 శాతం పనులు కూడా చేయలేకపోయారు. మొగల్తూరు అటు పట్టణానికి ఇటు గ్రామానికి మధ్యస్థంగా ఉంటుంది. అభివృద్ధి చూస్తే అంతంత మాత్రం. ప్రధానమైన మొగల్తూరు పోలీస్ స్టేషన్ రోడ్డు సైతం చిరు వర్షానికి చెరువుగా మారిపోతుంది. ఆ రోడ్డు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకుని గోతుల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు. గురువారం సాయంత్రం పడిన చిరు వర్షానికి ఈ ఫోటో దొరికింది. **మొగల్తూరు ప్రభాతవార్త**



# సత్ప్రవర్తనతోనే మంచి భవిష్యత్తు సాధ్యం

## గోష్టి నిర్వాహకురాలు హేమలత

కైకలూరు, మే 15 : (ప్రభాతవార్త) నేటి సమాజంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయని, ఓ పక్క శాస్త్ర, సాంకేతికరంగాలు ఎంతో అభివృద్ధి సాధిస్తుంటే.. సంస్కృతి, సంప్రదాయాలపట్ల నేటితరం పిల్లలకు రోజురోజుకు అవగాహన తగ్గిపోతోందని, ఈ క్రమంలోనే 'వికాస తరగింణి ప్రజ్ఞా' ద్వారా వాటిని పిల్లలకు వివరించి వారిని మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు తమవంతు కృషి చేస్తున్నామని, సత్ప్రవర్తనతోనే మంచి భవిష్యత్తు సాధ్యమని, చిన్నారులంతా మంచి నడవడికను అలవర్చుకోవాలని శ్రీమన్నారాయణ గోష్టి నిర్వాహకురాలు సిహెచ్. హేమలత హితవు పలికారు. విద్యార్థులకు వేసవి సెలవుల నేపథ్యంలో కైకలూరు పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి (మీసాల వెంకన్న) ఆలయంలో 7 నుంచి 15 సంవత్సరాల చిన్నారులకు ఈ నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 నుండి 11 గంటల వరకు కల్చర్, ట్రెడిషన్, భజనలు, కీర్తనలు, శ్లోకములు, ప్రార్థనలు, ఆటలు, చిత్రలేఖనం, నైతిక విలువలు, యోగా తదితరాలపై చిన్నారులకు శిక్షణ ఇచ్చినట్టు నిర్వాహకురాలు హేమలత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీమన్నారాయుడి దివ్య ఆశీస్సులు చిన్నారులందరికీ ఉండాని ఆకాంక్షించారు. చిన్నారులంతా మన సంస్కృతి.. సంప్రదాయాలకు అనుగుణంగా మంచి నడవడికను అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. గురువారంతో వేసవి తరగతులు ముగించినట్టు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులు, 'వికాస తరగింణి ప్రజ్ఞా' సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.అలాగే, ప్రతి రోజూ వేసవి తరగతులకు హాజరైన చిన్నారులకు స్నాక్స్, చెరకురసం వంటివి పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, మారగాని శ్యామల, సత్యవతి, గూడూరి భవానీ, చైతన్య రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 16న ఆనంద స్త్రీ పురస్కారాలు



భీమవరం మే 15 ప్రభాతవార్త : ఈనెల 16వ తేదీన ఉద్దరాజు ఆనందరాజు పౌండేషన్ అధ్వర్యంలో స్వర్గీయ ఉద్దరాజు వెంకట లక్ష్మీ నరసయ్య 50వ వర్ధంతి సందర్భంగా ఆనంద స్త్రీ పురస్కారాలు -25 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పౌండేషన్ చైర్మన్ ఉద్ధరాజు కాశీ విశ్వనాథ్ రాజు, కంతేటి వెంకటరాజు, దాయన చంద్రజీ, రఘుపతి రాజు తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ నయీం సతీమణి హీనా తక్, మాజీ ఎంపీ బాపిరాజు సతీమణి కనుమూరి అన్నపూర్ణ, ప్రముఖ సంగీత విద్వాంసురాలు డా కొల్లూరి వందన (తిరుపతి), జిల్లా వైద్య అధికారిణి గీతాబాయి, పోలీస్ శాఖ, ఆనంద గ్రూప్ కు చెందిన 6 గురు ఉత్తమ సేవాతాత్పరులకు, 50 మంది మున్సిపల్ మహిళ పారిశుధ్య కార్మికులకు అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు కొల్లూరు వందన చే అన్నమాచార్య కీర్తనలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ తదితర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు.

## మున్సిపాలిటీలో 17న ప్రజా సమస్యలపై వినతుల స్వీకరణ



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యలపై స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఈనెల 17వ తేదీ శనివారం మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఛాంబర్ నందు వినతులు స్వీకరించబడతాయని మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రాగునీటి సమస్య , శానిటేషన్ సమస్య, మున్సిపాలిటీ పరిధిలోని భూ అక్రమణల సమస్యలు,తదితర సమస్యలపై వినతులు స్వీకరిస్తామని ఆమె తెలిపారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహణ



**మొగల్తూరు మే 15 (ప్రభాతవార్త)** రామన్నపాలెం పంచాయతీ పరిధిలో వెలసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు గురువారం ఆలయ అర్చకులు వాడపల్లి పవన్ కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కావున భక్తులు పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని , అభిషేకములు నైవేద్యములు సమర్పించారు , అనంతరం కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు

## మినీ మహానాడు ను విజయవంతం చేయాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు ఈ నెలలో కడప జిల్లాలో మహానాడు జరగనున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలో మినీ మహానాడు నిర్వహించేందుకు చింతలపూడి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు కృషి చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.నాలుగు మండలాల నుండి ఈ మినీ మహానాడు కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు వచ్చేలా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఉన్న నాయకులు కృషి చేయాలని నాయకులను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశించారు. ఆర్కే ఫంక్షన్ హాలులో నిర్వహించిన టిడిపి సమావేశంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రసంగించారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త ఈనెల 18వ తేదీ ఆదివారం నిర్వహించనున్న మినీ మహానాడులో పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి, కామవరపుకోట,లింగపాలెం, జంగారెడ్డిగూడెం లకు చెందిన నాలుగు మండలాల సీనియర్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అన్యాయంగా తొలగించిన వివోఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



వేలేరుపాడు,మే15, ప్రభాత వార్త : లింగపాలెం మండలంలో 11 మంది వివోఏలను ఇటీవల అక్రమంగా తొలగించారని వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గురువారం వేలేరుపాడు మండలంలోని తాహాసిల్దార్ కార్యాలయం నందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఆర్ఐ భుజంగరావుకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి మడివి దుర్గారావు మాట్లాడుతూ కొత్తగా విధుల్లోకి తీసుకున్న వారిని తొలగించి తొలగించిన పాత విఓఏ లను కొనసాగించాలని, మానసిక ఆందోళనతో మరణించిన వివోఏ విజయ్ కుమారి కుటుంబంలో ఒకరికి వివోఏగా స్థానం కల్పించాలని, అక్రమాలకు పాల్పడుతున్న ఏపిఎం, సీసీలపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బోగరి వెంకటేశ్వర్లు,ఎస్.లత, ఎం. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దయార్థ హృదయుడు మా ఎమ్మెల్యే బాలరాజు!

## సొంత నిధులతో బోరు ఏర్పాటు,



జీలుగుమిల్లి, మే-16, ప్రభాతవార్త: ఎమ్మెల్యే బాలరాజు తనకున్న దయార్ధ హృదయాన్ని మరోసారి చూపించారు. మండలంలోని దర్భ గూడెం గ్రామస్తులు తమకు సరిగ్గా తాగు నీరు అందడం లేదని, తమ దాహార్తిని తీర్చాలని ఎమ్మెల్యే బాలరాజుకు సమస్యను విన్నవించుకున్నారు. సమస్య తెలుసుకున్న ఆయన మానవత్వంతో స్పందించి రూ.3.00 లక్షల వ్యయంతో వెంటనే బోరు వేయించి తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అడిగిన వెంటనే పనులు చక చక సాగిపోవడంతో ఎమ్మెల్యే చిర్రికి గ్రామస్తులు అభినందనలు తెలిపి హర్ష వ్యక్తం చేశారు. తమ దాహార్తిని తీరుస్తున్న బాలరాజుకు ఎప్పుడు రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉంటే ఇదే గ్రామానికి చెందిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ మహిళకు తనకు పెన్షన్ రావడం లేదని, ఒకపక్క పేదరికం, మరోపక్క అనారోగ్య సమస్యలతో తట్టుకోలేకపోతున్నాను అంటూ ఎమ్మెల్యే బాలరాజు ముందు మండలంలోని బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో ఆయనను కలసి ఆవేదన వ్యక్తం చేసింది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే బాలరాజు తన సొంత నిధుల నుండి ప్రతి నెల రూ. 3000/- పింఛన్ అందించేలా ఏర్పాట్లు చేశారు. ఇందుకు ఆ మహిళ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకొని హర్షం వ్యక్తం చేసింది.

# అంకన్నగూడెంలో..,

# గిరిజనులకు అందని బియ్యం..., లబ్ధిదారులు ఆవేదన



జీలుగుమిల్లి, మే-15, ప్రభాతవార్త: మండలంలోని అంకన్నగూడెం గ్రామ గిరిజనులకు పూర్తిస్థాయిలో గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆవేదన పంచాయతీ పరిధిలో 622 రేషన్ కార్డులు ఉన్నాయి. చేయాల్సి ఉన్నప్పటికీ ఈ-పాస్ యంత్రానికి గ్రామంలోని జిసిసి షాప్ కు వచ్చి రేషన్ ను పాత ప్రకారం ప్రతి నెల 01వ తేదీ నుండి 17వ తేదీ ఉంది. కానీ ఈనెల 08వ తేదీ వరకే బియ్యం పంపిణీ షాప్ కు వెళితే రేషన్ పంపిణీ పూర్తయిపోయిందని, సంబంధిత ఉద్యోగి చెప్పారని గ్రామానికి చెందిన వాపోయాడు. ఇంకా గ్రామంలో 50 నుండి 60 ప్రకాష్ తెలిపారు. ఇక్కడ గిరిజనులందరు మారుమూల గ్రామపంచాయతీ అయిన రేషన్ బియ్యం అందడం లేదని స్పందించి వ్యక్తం చేస్తున్నారు. వివరాలకు వెళితే ఈ ఇక్కడ ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ సిగ్నలింగ్ సమస్య వల్ల లబ్ధిదారులు విధానంలో తీసుకెళ్తున్నారు. నిబంధనలు వరకు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాల్సి జరిగిందని, అనంతరం రేషన్ బియ్యం కోసం ఉన్న స్టాకుకు వెనక్కి పంపించేసామని సోయం ప్రకాష్ ప్రభాతవార్త ముందు కార్డుల వరకు బియ్యం అందాల్సి ఉందని పేదవారని, ఉచిత బియ్యం పంపిణీలో కూడా లేదు గిరిజనులకు అన్యాయం చేస్తే ఎలా అని? తక్షణం సంబంధిత అధికారులు స్పందించి బియ్యం పంపిణీలో విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకొని, ప్రతినెల బియ్యం సక్రమంగా అందిన చర్యలు తీసుకోవాలని సోయం ప్రకాష్ కోరారు.

## టిపిఓగా సాంబశివరావు

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా(టిపిఒ) ఎన్.సాంబశివరావు నియమితులయ్యారు. ఆయన ఏలూరు కార్పొరేషన్ లో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా పని చేస్తూ పదోన్నతిపై జంగారెడ్డిగూడెం టిపిఓ గా వచ్చారు. గత కొంతకాలం నుండి జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో టిపిఓ పోస్టు ఖాళీగా ఉంది. ఎట్టకేలకు రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు ఈ పోస్టును భర్తీ చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్త పరుస్తున్నారు.

## శుక్రవారం తాడువాయిలో ఎమ్మెల్యే పల్లెనిద్ర

జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో తూర్పు వీధి రామాలయం దగ్గర శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి అన్ని శాఖల అధికారులతో కలిసి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేయనున్నారని చింతలపూడి శాసనసభ్యులు వారి కార్యాలయం వారు తెలిపారు.

## నేడు ప్రజా సమస్యలపై ప్రజా వేదిక



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఈనెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు జంగారెడ్డిగూడెం లోని బుట్టాయిగూడెం రోడ్డులో గల సీతారామ కళ్యాణ మండపం నందు ప్రజా సమస్యలపై ప్రజా వేదిక నిర్వహిస్తున్నారని పట్టణ టిడిపి అధ్యక్షులు రావూరి కృష్ణ గురువారం మీడియాకు తెలిపారు. ఈ ప్రజా వేదికలో మున్సిపాలిటీ ఒకటి,రెండు, మూడు,నాలుగు,ఐదు వార్డులకు సంబంధించిన ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించటానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ వార్డులకు సంబంధించిన తెలుగుదేశం, జనసేన ,బిజెపి నాయకులు కార్యకర్తలతో సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. టిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను ఎమ్మెల్యే రోషన్ కుమార్ దృష్టికి తీసుకురావాలని పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ కోరారు.

## మన మిత్ర స్టాండీస్ ఆవిష్కరణ



అత్తిలి - మే 15 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మన మిత్ర స్టాండీస్ ని ఎంపీడీఓ పి.శ్యామ్యూల్ ఆవిష్కరించారు. మండలంలోని 20 సచివాలయం లకు పంపిణి చేశారు. .ప్రజలకు మనమిత్ర యాప్ ఉపయోగాన్ని తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శిలకు ఎంపీడీఓ పి.శ్యామ్యూల్ సూచించారు. కార్యాలయం వద్ద యాప్ ఉపయోగించే విధానం వివరించారు. యాప్ ను స్కాన్ చేయడం వల్ల ప్రతి ఒక్కరికి సచివాలయంలో అందించే సేవలను ప్రతి లబ్ధిదారుడు పొందవచ్చున్నారు. నిన్న మొన్నటి వరకు మీసేవ పంచాయతీ, సచివాలయంలో ప్రజలు లబ్ధి పొందే పథకాలకు దరఖాస్తులు చేసుకొని అర్హతను బట్టి లబ్ధి పొందే వారిని, ప్రస్తుతం ఈ యాప ద్వారా ప్రతి ఒక్కరూ అర్హతను బట్టి లబ్ధి పొందవచ్చు తెలిపారు. యాప్ ను ప్రతి పంచాయతీ వద్ద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బహిరంగంగా అందరకి కనబడే విధముగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## అత్తిలి లో కాటన్ జయంతి



అత్తిలి - మే 15 ( ప్రభాత వార్త ):అత్తిలి కాలువ గట్టు వద్ద సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహం వద్ద కాటన్ దొర 222వ జయంతి సందర్భంగా పూల మాలలు అర్పించి మిఠాయిలు పంచారు. సర్ ఆర్థర్ కాటన్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు గూనా తాతరావు,పూతినీడితాతరావు, లంకలపల్లి వెంకన్న,వైట్ల రామ గోవిందరావు,కొరిపల్లి వీరవెంకటసత్యనారాయణ,అనిశెట్టి సత్య రామకోటేశ్వరరావు,బడేటి సుబ్బారావు,గండి అప్పారావు,రంభ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం రాశులను పరిశీలించిన జిల్లా అధికారి



అత్తిలి - మే 15 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలంలోజిల్లా పౌరసరఫరాల జిల్లా అధికారి డి శివరాం ప్రసాద్ , వ్యవసాయ అధికారి టి. కే. రాజేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యం రాసుల ను పరిశీలించారు. రైతులందరూ కోసిన వెంటనే తేమ తనిఖీ చేసి , 17 శాతం ఉన్నప్పుడే మిల్లులకు పంపించాలని రైతుల ను కోరారు. ఎక్కువగా ఎండ బెట్టిన నూక శాతం పెరుగుతుందని తెలిపారు. రైతులందరూ కోసిన తేమ శాతం ఆర్బికెల్లో పరిశీలించుకుని వెంటనే మిల్లులకు పంపించాలని తెలియజేశారు .

## ఆక్రమణల చెరలో రుస్తుంబాద డ్రైనేజీ

# కూనపురెడ్డి రంగారావు ఆవేదన



నరసాపురం ప్రభాతవార్త : రుస్తుం బాధ మురుగు కాలువ వద్ద ఆక్రమణలు తొలగించాలని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వినతి పత్రం కూనపు రెడ్డి రంగారావు అందజేశారు. నరసాపురం మండల సర్పంచల చాంబార్ మాజీ అధ్యక్షులు , మరియు ఎర్రం శెట్టి వారి పాలెం గ్రామ మాజీ సర్పంచ్ కూనపరడ్డి వీర వెంకట విజయ రంగారావు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు రైతుల సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూనపురెడ్డి మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలగా రుస్తుంబాద కాలువ పూడకతీయక పోవడం వల్ల ఆక్రమణ లకు గురి కావడంతో ఈ కాలువ ద్వారా సుమారు 400 ఎకరాలకు పైగా పంట భూమి రెండు పంటలైన దాల్వా , సార్వ పంటలు పండించుకోవడానికి రైతులు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ కాలంలో అనేక మార్లు సంబదిత అధికారులకు , రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రైతులకు న్యాయం చేకూరుతుందనే నమ్మకం ఉందని కూనపురెడ్డి ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ సుమారు మూడున్నర కోట్లు మురుగు పంట కాలువల పూడికతీత, ఆక్రమణ తొలగింపు చర్యలు తీసు కోవడం కోసం కేటాయించామని స్థానిక ఎమ్మెల్యే ను సంప్రదించాలని కూనపరెడ్డికి మంత్రి నిమ్మల సూచించారు. తాను కూడా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు తగు చర్యలు తీసుకోవాలంటూ తెలియజేస్తానని హామీ ఇచ్చినట్లు రంగారావు తెలిపారు. విజ్ఞాపన పత్రం అందజేసిన వారిలో సీతారాంపురం సొసైటీ మాజీ అధ్యక్షులు కలవకొలను తాతాజీ, కంబాల మామాజీ , యడ్లపల్లి వెంకటేశ్వరరావు , జద్దు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చదవడం అంటే మాకెంతో ఇష్టం కార్యక్రమం



పెనుమంట్ర, మే-15, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరం లో భాగంగా 17వ రోజు జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ యమ్ శేఖర్ బాబు పిల్లలకు వేసవి శిక్షణా శిబిరం గురించి, పిల్లలకు జి. కె. మరియు కథలు, చదవడం అంటే మాకు ఎంతో ఇష్టం అనే అంశాలపై అవగాహన కల్పించినట్లు గ్రంథపాలకుడు పిటిఎస్ కుమార్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రతి వేసవి శిక్షణా శిబిరం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు శిబిరంలో జరిగే పోటీలను ఉపయోగించికోవాలని తెలియజేయ్యడం జరిగినదన్నారు. విశ్రాంత ఆంగ్ల అధ్యాపకురాలు పి. సువర్ణగౌరి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్, మరియు పిల్లలకు ఇంగ్లీష్ స్టోర్స్ చెప్పడం జరిగినదని తెలిపారు. హిందీ ఉపాధ్యాయులు చదువుల వెంకట నరేంద్ర పిల్లలకు హింది లో ఎలా మాట్లాడం లో నేర్పించడం జరిగిందన్నారు. సైన్స్ బుక్స్ చదివించినట్లు తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో కె.జస్మిత, బి నిహిత, బి. యజ్ఞ శ్రీ, పి. నివారిక, బి. కార్తిక, యస్. జశ్వంతి, పి. కిరణ్,యన్. సూర్య,వి. శ్రీనివాసు,యమ్. రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మానవత మరియు గ్రంధాలయ సిబ్బంది కలిసి నిర్వహించినట్లు తెలిపారు.

# రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించండి



కొయ్యలగూడెం ప్రభాతవార్త మే 14:రోగులు పట్ల బాధ్యతగా వ్యవహరించాలి హాస్పిటల్ కి వచ్చిన రోగులను సరైన వసతులు లేవని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయవద్దని అన్ని కేసులు స్థానిక ఆరోగ్య కేంద్రంలో చూడాలని అన్నారు ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుధవారం కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ముందుగా వైద్యురాలు ప్రతిరోజు వచ్చే రోగుల వివరాలు మరియు సిబ్బందికి సంబంధించిన రిజిస్టర్ మరియు మందుల రిజిస్టర్ తనికెన్ని నిర్వహించారు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం అయినా కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం కోసం ఉన్నత అధికారులతో సమస్యను తెలియపరచి 50 పడకల ఆసుపత్రిగా మార్చడానికి కృషి చేస్తున్నామని అత్యవసరమైన మందులు మరియు ఆపరేషన్ సంబంధించిన మిషనరీ వ్యవస్థను ప్రతిష్ట చేస్తున్నామని వైద్యులు సిబ్బంది హాస్పిటల్ కి వచ్చిన రోగుల పట్ల అంకిత భావంతో సహృదయంతో మెలగాలని అన్నారు. స్థానిక హాస్పటల్ నందు ఫిర్యాదులు వచ్చిన ఎడల సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# ఇండ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోండి.

అత్తిలి - మే 15 ( ప్రభాత వార్త ): అర్హులైన పేదలు ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అత్తిలి తహసీల్దార్ దశిక వంశి కోరారు. గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్ల స్థలాన్ని కేటాయిస్తారని తెలిపారు. ఇంతకు ముందు ఎన్నడూ ఇంటిస్థలం పొందని వారు , తెల్ల రేషన్ కార్డు కలిగినవారు , ఆధార్ కార్డు కలిగిన వారు,2 న్నర ఎకరాలు లోపు మాగాణి భూమికలవారు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. గతంలో ఇంటి స్థలం మంజూరయి ఇంటిస్థలం కేటాయింపు జరగనివారికి కొత్తగా స్థలాన్ని మంజూరు చేస్తారని తెలిపారు. గతం లో ఇంటి స్థలం మంజూరై వివిధ కారణాలవల్ల గృహం నిర్మించుకోనివారికి ఆ పట్టా రద్దు చేసి కొత్తగా స్థలాన్ని కేటాయిస్తారని తెలిపారు. అనర్హులు ఇంటి పట్టా పొందితే వాటిని రద్దు చేస్తారని తెలిపారు

# రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించండి



కొయ్యలగూడెం ప్రభాతవార్త మే 14 : రోగులు పట్ల బాధ్యతగా వ్యవహరించాలి హాస్పిటల్ కి వచ్చిన రోగులను సరైన వసతులు లేవని మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయవద్దని అన్ని కేసులు స్థానిక ఆరోగ్య కేంద్రంలో చూడాలని అన్నారు ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుధవారం కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు ముందుగా వైద్యురాలు ప్రతిరోజు వచ్చే రోగుల వివరాలు మరియు సిబ్బందికి సంబంధించిన రిజిస్టర్ మరియు మందుల రిజిస్టర్ తనికెన్ని నిర్వహించారు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం అయినా కొయ్యలగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గత పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడం కోసం ఉన్నత అధికారులతో సమస్యను తెలియపరచి 50 పడకల ఆసుపత్రిగా మార్చడానికి కృషి చేస్తున్నామని అత్యవసరమైన మందులు మరియు ఆపరేషన్ సంబంధించిన మిషనరీ వ్యవస్థను ప్రతిష్ట చేస్తున్నామని వైద్యులు సిబ్బంది హాస్పిటల్ కి వచ్చిన రోగుల పట్ల అంకిత భావంతో సహృదయంతో మెలగాలని అన్నారు. స్థానిక హాస్పటల్ నందు ఫిర్యాదులు వచ్చిన ఎడల సిబ్బందిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## క్రైస్తవులు క్రీస్తును మాదిరి కలిగి జీవించాలి, రెవ. కె.డేవిడ్ రాజ్



పెనుమంట్ర,మే-15, ప్రభాతవార్త: క్రైస్తవులు పరిశుద్ధ గ్రంథములోని వాక్యములను గ్రహించి క్రీస్తును మాదిరి కలిగి జీవించాలని రెవ. కె. డేవిడ్ రాజు అన్నారు. మండలంలో సత్యవరం గ్రామములో పాస్టర్ టి. ఏసురత్నం ఆధ్వర్యంలో మంగళవారం రక్షణ సువార్త సభలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రెవరెండ్ .డేవిడ్ రాజు మాట్లాడుతూ క్రైస్తవులు ఆకాశపు పక్షులను చూసి దేవునికి ప్రియమైన పిల్లలవలే ఉండాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక మాధ్యమాల ప్రభావంతో యువత తప్పు ద్రోవ పట్టి, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.

## ఈనెల 22 నుండి శ్రీ దాసాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాలు

పెనుమంట్ర, మే-15, ప్రభాతవార్త: మండలంలోని జుత్తిగలో వేంచేసియున్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి రథోత్సవ మరియు తీర్థ మహోత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ గురువారం తెలిపింది. ఈనెల 22వ తేదీన స్వామి వారి రథోత్సవం, 23న లక్ష తమలపాకులు పూజ, 24న ఏకాహము భజన కార్యక్రమాలు, 25న గొప్ప అఖండ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమానికి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, కేంద్ర మంత్రి భూపతి రాజ శ్రీనివాస వర్మ తదితర అతిరథ మహారధులంతా హాజరు కానున్నారని కమిటీ తెలిపింది.

## బాల త్రిపుర సుందరి అమ్మవారికి 100 కేజీల పులిహార నైవేద్యం



భీమవరం మే 15 ప్రభాతవార్త : శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి 100 కేజీల పులిహార నైవేద్యం అందించారు. భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ముగింపు సందర్భంగా గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. భక్తులు దాతలు సహకారంతో అమ్మవారికి 100 కేజీల పులిహార నైవేద్యం మహా నివేదన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రసాద వితరణ నిర్వహించారు.

# 'వచ్చిన వాడు గౌతమ్' యాక్షన్ ప్యాక్డ్ టీజర్

డిఫరెంట్ సబ్జెక్ట్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు మరో ఎక్సయిటింగ్ మూవీ వచ్చినవాడు గౌతమ్ రాబోతున్నారు. మెడికో థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం.ఆర్.కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్‌గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ తమన్, హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను ఈ



సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొని పాక్‌ఆక్రమిత కాశ్మీరులో శత్రువులతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి నిర్మాత చెక్ అందించారు. దర్శకుడు మామిడాల ఎం.ఆర్.కృష్ణ ఈ చిత్రాన్ని ఓ రొటీన్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా కాకుండా, కొత్త కాన్సెప్ట్‌తో తెరపై తీసుకురావాలని టీజర్ నుంచే అనిపిస్తున్నారు. టీజర్ విజువల్స్‌ని మించిపోయేలా ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ యాక్షన్ థ్రిల్‌ని కలిపి చూపిస్తుంది. గౌర హరి అందించిన నేపథ్యసంగీతం టీజర్‌కు ఇంటెన్స్‌ని ఇచ్చింది. టెక్నికల్‌స్టాండర్డ్స్ చూస్తేనే సినిమా నిర్మాణ విలువలు ఎంత ఉన్నతంగా ఉన్నాయో స్పష్టమవుతోంది. మొత్తానికి టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్లో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అశ్విన్ నేను ప్రతి రోజు సాయంత్రం క్రికెట్ ఆడకపోతే ఆరోజు గడవదు. నిజానికి అశ్విన్ గ్రౌండ్‌లోకి వస్తే నాకు చాలా అసలు నచ్చదు. తను బాదుడుకి బాలు పట్టుకుంటే చేతులు నొప్పిపుడతాయి (నవ్వుతూ) మేము ఎమోషనల్‌గా చాలా బాండ్ అయ్యాం. తను పాజిటివ్‌గా ఉంటాడు.

# 'థగ్ లైఫ్' 17న ట్రైలర్ లాంచ్

ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో థగ్ లైఫ్ ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. టీం ఇప్పుడు పూర్తి స్థాయి ప్రమోషన్లతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో ఇప్పటికే విడుదలైన మొదటి సాంగ్ ఘన విజయాన్ని సాధించింది. ఈ ఉత్సాహాన్ని కొనసాగించేందుకు మూవీ టీం ఇప్పుడు ప్రమోషన్‌లకు స్పెషల్ ప్లాన్ రూపొందించింది. మే 17న థగ్ లైఫ్ ట్రైలర్ ఆన్‌లైన్‌లో విడుదల కానుంది. మే 24న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ఆడియో లాంచ్ జరగనుంది. మే 29న విశాఖపట్నంలో తెలుగు వెర్షన్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. అంతకు ముందు, చెన్నైలోని సాయిరామ్



కాలేజీలో సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇస్తూ ఆడియో లాంచ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. తెలుగులో కమల్ హాసన్‌కి హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తెలుగు ఆడియన్స్ అందరినీ కలవాలని కమలహాసన్ ఈ సినిమాని అగ్రెసివ్‌గా ప్రమోట్ చేయబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కి తెలుగులో సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు థగ్ లైఫ్ భారీగా విడుదల చేయబోతోంది. మల్టీ స్టేట్స్ ప్రొమోషన్‌లతో థగ్ లైఫ్‌ని ట్రూ పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్‌గా నిలిపేందుకు టీమ్ కాంప్రమైజ్ కాకుండా అన్ని విధాలుగా కృషి చేస్తోంది.



# 'వృశ్చికం' సాంగ్ రికార్డింగ్ ప్రారంభం

శ్రీరామ్ ఫిలిమ్స్ సమర్పణలో మంగపుత్ర, యశ్విక జంటగా నటిస్తున్న సినిమా వృశ్చికం. ఈ చిత్రాన్ని శ్రీ ఆద్య నిర్మాణం బ్యానర్‌పై శివరామ్ నిర్మిస్తున్నారు. మంగపుత్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ ఫిలింనగర్ దైవసన్నిధానంలో పూజా కార్యక్రమాలతో వృశ్చికం సినిమా ఘనంగా ప్రారంభమైంది. ఈచిత్ర హీరో, దర్శకుడు మంగపుత్ర 15ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నారు, నటుడిగా పవన్ కల్యాణ్ జల్సా, గబ్బర్ సింగ్, సర్దార్ గబ్బర్ సింగ్ మూవీస్‌తో పాటు బాహుబలి 1, 2 చిత్రాల్లో నటించారు. రాజమోళిని చూసి ఆయన దర్శకత్వానికి ఏకలవ్య శిష్యుడిగా మారారు. వృశ్చికం మూవీతో హీరోగా నటిస్తూ దర్శకుడిగా మారారు. ఈ చిత్ర పాటల రీ రికార్డింగ్ ప్రారంభం అయ్యింది, ప్రమోద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ రచయితలు ఈ సినిమా కోసం సాహిత్యం అందిస్తున్నారు. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ హారర్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకోబోతోంది. 3షెడ్యూల్స్‌లో 45 రోజుల్లో సినిమాను పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. రామచంద్రాపురం, మోతు గూడెం, హైదరాబాద్‌లో షెడ్యూల్స్ ప్లాన్ చేశారుమంగపుత్ర, యశ్విక, క్రాంతి బలివాడ, కోర్టు శ్రీనివాస్, మంజు ఆర్య, రవి, కోసూరి సుబ్రహ్మణ్యం, తదితరులు నటించారు.

# 'హనీ' షూటింగ్ షురూ

కరుణ కుమార్, పలాస 1978, శ్రీదేవి సోడా సెంటర్ మరియు మట్కా వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు సంపాదించిన దర్శకుడు, ఈ చిత్రంలో తన సహజ శైలితో పాటు కొత్త ప్రయోగాలను చేయనున్నారు. నవీన్ చంద్ర, తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే ఒక సవాల్‌తో కూడిన పాత్రలో కనిపించనున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న నవీన్ చంద్ర, రియలిస్టిక్ అప్రోచ్‌తో సినిమాలను రూపొందించే దర్శకుడు కరుణ్ కుమార్ కాంబినేషన్ లో శేఖర్ స్టూడియో బ్యానర్‌పై హనీ అనే చిత్రం లాంఛనంగా ప్రారంభమైనది. సైకలాజికల్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నవీన్ చంద్రతో పాటు దివ్యా పిళ్ళై, దివి, రాజా రవీంద్ర, కళ్యాణి మాలిక్, బేబీ జయని ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటివరకూ భారతీయ సినిమా తెరపై చూడని కథ, కథనాలతో ఈ చిత్రం రూపొందబోతుంది. షూటింగ్ ప్రారంభించిన రోజే పోస్టర్‌ని రిలీజ్ చేసింది చిత్ర యూనిట్. పోస్టర్ లో కనిపించే పిల్లి, పాప ఈ సినిమా మూడ్‌ని ఎలివేట్ చేసాయి. పోస్టర్ కనిపించే డార్క్‌నెస్ మనసులో బలమైన ముద్రను వేసింది. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లడుతూ, విభిన్నమైన పాత్రలు నా కెరియర్‌లో చాలా ఉన్నాయి. కానీ ఈ మూవీలో పాత్ర గురించి దర్శకుడు కరుణ కుమార్ చెప్పినప్పుడు కాస్త భయపడ్డాను. ఇలాంటి క్యారెక్టర్ గురించి నేనెప్పుడూ వినలేదు, కానీ ఇలాంటి పాత్రలు ఏ నటుడికైనా అరుదుగా వస్తాయి. ఈ పాత్ర నాకు కొత్త సవాల్, మరియు కరుణ కుమార్ దర్శకత్వంలో ఈ కథలో భాగం కావడం ఆనందంగా ఉంది. ఈ సినిమాలో చాలా కొత్తగా చూడబోతున్నారు అన్నారు. దర్శకుడు కరుణ కుమార్ మాట్లాడుతూ, హనీ కథకు సమాజంలో చాలా రిఫరెన్స్‌లున్నాయి. మనిషిలోని ఆశ తీసుకెళ్లే చీకటి ప్రపంచాన్ని చాలా బోల్డ్‌గా తెరమీదకు తీసుకురాబోతున్నాను. నవీన్ చంద్ర నటన, కథ యొక్క లోతు ఈ సినిమాను ప్రత్యేకంగా నిలిపే అంశాలు అని దర్శకుడు కరుణ కుమార్ తెలిపారు. ప్రేక్షకులకు కొత్త ఎక్స్ పీరియన్స్‌గా హనీ రూపొందిస్తాను. నవీన్ చంద్ర, దివ్యా పిళ్ళై



పాత్రలకు సమాజంలో చాలా రిలేటబిలిటీ ఉంటుంది అన్నారు. నిర్మాతలు శేఖర్ మాస్టర్, రవి పీట్ల మాట్లాడుతూ, దర్శకుడు కరుణకుమార్ చెప్పిన కథ మమ్మల్ని చాలా కదిలించింది. నవీన్ చంద్ర, దివ్యాపిళ్ళైల పాత్రలు చాలా ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉంటాయి. రెగ్యులర్ షూటింగ్ మొదలైంది.



ఆకాంక్ష శర్మ నయా లుక్

# మేగజైన్ కవర్ పేజీపై విజయ్ దేవరకొండ

సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ ను హాలీవుడ్ మేగజైన్స్ సైతం క్యాప్చర్ చేస్తున్నాయి. ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా మేగజైన్ విజయ్ దేవరకొండను తన కవర్ పేజీగా పబ్లిష్ చేసింది. విజయ్ దేవరకొండ ది మ్యాన్ ఆన్ ఎ మిషన్ అనే టైటిల్‌తో వచ్చిన ఈ మేగజైన్ ఆకట్టుకుంటోంది. ఆత్మవిశ్వాసం, ఆకర్షణ ఉట్టిపడే విజయ్ దేవరకొండను మేము క్యాప్చర్ చేశాం. తన కొత్త సినిమా కింగ్డమ్‌తో విజయ్ ఒక లక్ష్యంతో సాగుతున్నారు.. అంటూ ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా మేగజైన్ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది. తన కొత్త సినిమా కింగ్డమ్‌తో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించేందుకు విజయ్ దేవరకొండ రెడీ అవుతున్నారు. ఈ చిత్రాన్ని శ్రీకరస్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా మీద పాన్ ఇండియా



స్థాయిలో ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. కింగ్డమ్ జూలై 4వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# 'మార్గన్' విడుదలకు రెడీ

ఫేమస్ నటుడు విజయ్ ఆంటోని నటిస్తున్న కొత్త సినిమా 'మార్గన్'. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, మీరా విజయ్ ఆంటోని సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీక్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన విజయ్ ఆంటోనీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్‌ను విలన్‌గా పరిచయం చేస్తుండటం విశేషం.



యాక్షన్‌ప్యాక్డ్ పోస్టర్‌ను చూస్తుంటే విజయ్ ఆంటోనీ, అజయ్ మధ్య భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండేలా కనిపిస్తోంది. ఈ రెండు పాత్రలు తలపడే సీన్లు ప్రేక్షకులకు ఆడ్రినలిన్ రష్ ఇచ్చేలా ఉంది. ఇందులో సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, అజయ్ ధీషన్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి, అంతగారం నటరాజన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా, ఇప్పటికే మేజర్ పార్ట్ పనులు పూర్తి చేసుకున్న ఈ సినిమాను జూన్ 27న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు. ఈ మేరకు వదిలిన కొత్త పోస్టర్ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే హృద్యమైన కుటుంబ చిత్రంగా రానున్న ఈ చిత్రానికి యువ.ఎస్ సినిమాటోగ్రఫర్‌గా, విజయ్ ఆంటోని స్వయంగా సంగీతం సమకూర్చుతుండగా, రాజా.ఎ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తారాగణం: విజయ్ ఆంటోని, అజయ్ ధీషన్, సముద్రఖని, మహానటి శంకర్, ప్రితిక, బ్రిగిడా, వినోద్ సాగర్, దీప్శిఖ, కలక్క పోవదు యారు అర్చన, కనిమొళి మరియు అంతగారం నటరాజన్, సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: లియో జాన్ పాల్ నిర్మాత: విజయ్ ఆంటోని ఫిల్మ్స్ కార్పొరేషన్, ప్రెజెంట్స్: మీరా విజయ్ ఆంటోని సంగీతం: విజయ్ ఆంటోని సినిమాటోగ్రఫీ: యువ ఎస్, ఆర్ట్ డైరెక్టర్: రాజా ఎ.

# 'ఆంధ్ర కింగ్ తాలూకా' టైటిల్ గ్లింప్స్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ ఆర్ఎపిఒ22తో అలరించబోతున్నారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో సక్సెస్ అందుకున్న మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. రామ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను అద్భుతమైన గ్లింప్స్ ద్వారా రిలీజ్ చేశారు. 2000లో ప్రారంభంలో సెట్ అయిన ఈ క్లిప్ హౌస్ ఫుల్ థియేటర్ వెలుపల అభిమానుల సందడితో ప్రారంభమవుతుంది. ఆ సమయంలో థియేటర్ యజమాని, ఆంధ్రా కింగ్ సూర్య కుమార్ లేటెస్ట్ సినిమాకు టికెట్ల కోసం వచ్చే కాల్స్‌తో బిజీగా ఉంటాడు. మొదటిగా అతను విఐపి రిఫరెన్స్ ఉన్నవారికి టికెట్లు కేటాయిస్తాడు. కానీ తర్వాత విసిగిపోయి ఫోన్‌ను పక్కన పెడతాడు. అప్పుడే, రామ్ సూర్య కుమార్‌కు స్పెషల్ స్టయిల్‌ని అనుసరిస్తూ, బైసికల్‌పై స్టైలిష్ ఎంట్రీ ఇస్తాడు. ఆంధ్రా కింగ్ ఫ్యాన్స్ అంటూ ధైర్యంగా 50 టికెట్లు అడుగుతాడు. అతని ఆత్మవిశ్వాసాన్ని చూసి థియేటర్ యజమాని మాటలేకుండా టికెట్లు ఇస్తాడు. రామ్, ఫ్యాన్స్‌తో కలిసి సంబరంగా వేడుక చేసుకుంటాడు, తన అభిమాన హీరో భారీ కటౌట్ ముందు హీరోయిక్ పోజ్ ఇస్తాడు, పేలుతున్న పటాకులతో ఆంధ్రా కింగ్ తాలూకా టైటిల్ రివిల్ కావడం అదిరిపోయింది. స్టార్ హీరో అయినప్పటికీ రామ్ ఈ ప్రత్యేక పాత్రలో ఒక గొప్ప అభిమాని పాత్రను పోషించడం విశేషం. అభిమాని పాత్రలో అతని స్టైల్, ఎమోషన్ గొప్పగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అతను సైకిల్‌ను స్టైలిష్‌గా పార్క్ చేసే దృశ్యం ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ పాత్ర కోసం రామ్‌కు స్పెషల్‌గా మేకోవర్ కూడా అయ్యారు.



కథలో సూపర్‌స్టార్ కేవలం కటౌట్ రూపంలోనే కనిపించడమే కాక, ఉపేంద్రను స్క్రీన్‌పై ఐకాన్‌గా పరిచయం చేశారు. మహేష్ బాబు పి తన స్పెషల్ హ్యూమర్‌తో పాటు హృదయాన్ని హత్తుకునే కథనాన్ని అందించారు. ఫస్ట్ డే ఫస్ట్ షోలో అభిమానులకు ఇచ్చే ప్రాధాన్యతను చూపించడంలో రైటింగ్ అదిరిపోయింది. ఇది ఓ నాస్టాల్జిక్ ఎక్స్‌పీరియన్స్, అభిమానుల మనసును తాకే ఎమోషన్‌తో నిండిన జర్నీగా నిలుస్తుంది. సిద్దార్థ నూని తీసిన విజువల్స్ ప్రతి సన్నివేశానికి జీవం పోస్తాయి. వివేక్-మెర్విన్ అందించిన సంగీతం ఈ అనుభవాన్ని మరింత ఎక్సయిటింగ్‌గా మార్చుతుంది.

# '23' మూవీ ఆడియన్స్‌కి రీచ్ అవుతుందనే నమ్మకం

మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుంచి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 23 తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ సినిమాని స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. సినిమా మే 16న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ ఆర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.


**23 లాంటి కథతోనే ఎందుకు రావాలనిపించింది?** ఇది కోఇన్సిడెంట్లుగా జరిగింది. ప్లాన్ చేసుకున్నది కాదు. 8 ఎ.ఎం. మెట్రో తర్వాత బ్రేక్ తీసుకుందామని అనుకున్నాను. ఒక జర్నలిస్ట్ ఫ్రెండ్ ని కలిసినప్పుడు ఆయన చిలకలూరిపేట ఇన్సిడెంట్ గురించి చెప్పారు. ఆ సంఘటన గురించి నాకు తెలుసు. అప్పుడు నాకు 19 ఏళ్ళు. అయితే ఆ సంఘటన ఆ ఘటన గురించి ఇప్పుడు విన్న తర్వాత అందులో చాలా కథలు కనిపించాయి. అయితే చేసిన తప్పుని అప్పుడు సమర్థించడం లేదు సినిమాలో కూడా సమర్థించలేదు. కానీ అది సినిమా ఫార్మెట్‌కి పనికొచ్చే కథ కాదనిపించింది. అదే రాత్రి ఫ్రెండ్ కాల్ చేసి చుండూరు ఘటన గురించి చెప్పాడు. ఆ ఇన్సిడెంట్ లో కూడా సినిమాకి పనికొచ్చే కథ లేదు. అయితే ఈ రెండు కథలని కాంట్రాస్ట్ చేసి చూస్తే సినిమాకి పనికొచ్చే కథ కనిపించింది. ఈ రెండు కథలతో పాటు జూబ్లీ హిల్స్ స్టోరీ కూడా ఉంటుంది. అలాగే అమ్మాయి అబ్బాయి ప్రేమ కథ చాలా కీలకం. ఇది చాలా సెన్సిటివ్ టాపిక్. తెలిసి చేసిన తెలియక చేసిన తప్పు తప్పే. ఆ ఘటనల వల్ల ఎన్నో జీవితాలు నాశనం అయిపోయే. చాలా కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

**ఇందులో రియల్ లైఫ్ ఇన్సిడెంట్‌లో ఉన్న వ్యక్తి నటించాడు కదా.. ఆయనలో ఎలాంటి మార్పు గమనించారు?** 19 ఏళ్ల వ్యక్తికున్న ఆలోచనలు 35 ఏళ్లప్పుడు ఉండవు. మనిషి ఆలోచనలు అతను తీసుకునే నిర్ణయాలు ఎప్పుడు కూడా వయసుకు తగ్గట్టు మారుతూ ఉంటాయి. దీని వెనుక న్యూరో సైన్స్ ఉంటుంది. ఒకప్పుడు ఒఅక్తి కరెక్ట్ అని అనుకున్న వ్యక్తి ఒక 20 ఏళ్ల తర్వాత రాంగ్ అని అనిపించొచ్చు. చేసిన తప్పులపై పశ్చాత్తాపం ఉంటుంది.

**మీ గత సినిమాలు ఆహ్లాదకరంగా ఉంటాయి కదా.. ఇలాంటి సినిమా తీయడం వెనక కారణం?** నేను ప్రతి కథని ఏదో ఐడెంటిఫై చేసుకుని చేసిందే. మల్లేశం కథ కూడా నేను అలా ఐడెంటిఫై చేసుకునే తీశాను. అయితే ఆ సినిమాని అంతమంది ఆడియన్స్ చూస్తారని నేను అనుకోలేదు. మనిషి ఫెయిల్ అయిన పరవాలేదు అనుకుని తీసిన సినిమా. కోవిడ్ తర్వాత అందరం కూడా మెంటల్ హెల్త్‌కి గురయ్యాము. 23 సినిమా తీయడానికి కారణం నేను ఓ ఏజ్‌లో కొన్ని తప్పులు చేశాను. ఇప్పటికీ కొన్ని గుచ్చుకుంటాయి. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్‌కి రీచ్ అయితే హ్యాపీ.

**ఈ సంఘటనలన్నీ చాలా డీప్ సబ్జెక్టు కదా.. దాన్ని సినిమాగా చెప్పినప్పుడు ఎలా అనిపించింది?** నిజానికి ఇది చాలా టఫ్ సబ్జెక్టు. ప్రొడక్షన్ పరంగా రైటింగ్ పరంగా అన్నిటిపరంగా ఇది చాలా టఫ్. ఇలాంటి సబ్జెక్టు తీయడం వెరీ చాలెంజింగ్. ఇన్ని లొకేషన్స్ ఇన్ని టైం ఫ్రేమ్స్‌లో రాయడం దాన్ని తీయడం దాన్ని అర్థం చేసేలా చూపించడం కూడా చాలా కష్టం. ఏకాగ్రతతో చూడాల్సిన సినిమా ఇది. ఆడియన్స్ కాస్త కాన్సెంట్రేట్ చేసి చూడాలి.

**ఈ కథలో ఎలాంటి విషయాలు చర్చించారు?** ఇందులో మల్టిపుల్ థీమ్స్ ఉన్నాయి. అబ్బాయి అమ్మాయి లవ్ స్టోరీ 90. ఇది స్టార్ట్ కాక ముందు చుండూరు ఘటన తర్వాత జూబ్లీ హిల్స్ ఘటన చూపించడం జరుగుతుంది.



దర్శకుడు రాజ్ ఆర్

# ఈ సెట్టింగులు ఫోన్‌లో ఉన్నాయా?



ఉదయాన్నే వాకింగ్ చేస్తూ ఇష్టం పాటలు వినడం ఓ అమ్మాయికి అలవాటు. అదే అదునైంది సెల్‌ఫోన్ దొంగలకి. ఎన్నిరోజుల నుంచీ గమనించారో... ఏమో? ఓరోజు బైక్‌పైన వచ్చి... ఫోన్ లాక్కుని పారిపోయారు. పాటలు వింటూ బస్ స్టాండ్‌కు వెళ్తే మరో అమ్మాయిది ఇదే పరిస్థితి. దారి అడుగుతూ మాట కలిపారు. వీలుచూసుకుని ఫోన్ లాక్కొని ఉడయించారు.

ఈ రెండు సంఘటనలు ఇటీవల జరిగినవే రోజుకి కేసులు వందల్లో నమోదు అవుతున్నాయి. దృష్టికి రానివి మరెన్నో. దొంగలతో పెనుగులాడితే గాయాలు తప్పవు మరి మనవంతు జాగ్రత్తగా ఫోన్‌లో ఈ సెట్టింగులు చేసుకుందామా!

* ఫోన్ దొంగిలించినవారు ముందు స్విచ్ ఆఫ్ చేయడానికే ప్రయత్నిస్తారు. అలాకాకుండా ఉండాలంటే... మీ ఫోన్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి... పాస్‌వర్డ్ లేకుండా ఫోన్ ఆఫ్ బటన్ కానీ క్లిక్ చేస్తే చాలు. అది ఆఫ్ అవ్వదు. ఫిర్యాదు చేశాక, పోలీసులకు దొంగను పట్టుకోవడం సులువవుతుంది.
* స్విచ్ ఆఫ్ కానప్పుడు ఫ్లైట్ మోడ్‌లో పెట్టాలనుకుంటారు. కంట్రోల్ సెంటర్ లాక్ చేసుకుంటుంది అది కూడా వీలుకాదు. సెట్టింగ్స్‌లో, నోటిఫికేషన్ అండ్ స్టేటస్ బార్‌లో ఫోన్ ఆన్ కాకుండా నోటిఫికేషన్ లను కనపడని ఆప్షన్‌ని ఎంపిక చేసుకోండి. అంతేకాదు, ఫైండ్ మై డివైజ్‌ని ఆన్ చేసి... అందులో ఫైండ్ యువర్ ఆఫ్ లైన్ డివైజ్ ఆన్ చేసుకుంటే.. దొంగిలించిన ఫోన్ ఎక్కడ ఉందో తెలుసుకోవడమూ సులువే.

అయితే ఈ ఆప్షన్లన్నీ కంపెనీలను బట్టి మారుతూ ఉంటాయి. కాబట్టి సంబంధిత టెక్నీషియన్ల దగ్గరకు వెళ్లి.. అడిగితే వాళ్లే వీటిని కనిపెట్టి ఇస్తారు. అమ్మాయిలూ జాగ్రత్త పడతారు కదూ!

# అందాల పోటీలో మన నందిని




**72వ మిస్ వరల్డ్ పోటీలు వరసగా రెండోసారీ మొత్తంగా మూడోసారీ ఈ ప్రతిష్ఠాత్మక పోటీలు భారత్‌లో జరుగుతుండగా ఈ సారి తెలంగాణ అందుకు వేదిక అయింది. 'అల్ ఐస్ ఆఫ్ ది వరల్డ్ ఆర్ ఆన్ తెలంగాణ' నినాదంతో హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభం అయింది. ఈ పోటీల్లో 120 దేశాలకు చెందిన అందాల రాణులు కిరీటం కోసం పోటీపడుతున్నారు. అందులో మనదేశం తరపున పోటీల్లో పాల్గొంటోంది నందిని గుప్తా.**

చక్కని రూపం, చెరగని చిరునవ్వు, మెరిసే పలువరస ఆమె అందానికి కొలమానాలైతే.. అణువణువునా ఉట్టిపడే ఆత్మ విశ్వాసం, మృదుమైన మాటతీరు, సహానుభూతి, కష్టపడే తత్వం.. వంటివన్నీ ఆ సౌందర్యానికి పెట్టని ఆభరణాలు. ఇవే.. నందిని గుప్తాను ప్రతిష్ఠాత్మక ఫెమినా మిస్ ఇండియా వరల్డ్‌గా ఎంపికై.. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేలా చేశాయి.

'నువ్వేమవుతావ్' అంటే పిల్లలు డాక్టరో ఇంజినీరో అని చెబుతారు. నాకైతే చిన్నప్పట్నుంచీ రాజకుమారిలా అందాల కిరీటం పెట్టుకోవాలనే కల. పదేళ్ల వయసులో అమ్మతో కలిసి దేవదాస్ సినిమా చూస్తున్నా. అందులో ఐశ్వర్యారాయ్‌ని చూసి ఆమె ఎవరని అడిగా. మిస్ వరల్డ్ అని చెప్పింది. నేనూ అవుతానన్నా. ఆ పోటీకి వెళ్లాలంటే ముందు మిస్ ఇండియాగా గెలవాలి. అందుకోసం ఎంతో కష్టపడాలి. ఎన్నో త్యాగాలు చేయాలి. ఒకప్పుడు నేనూ అందాల పోటీల్లో పాల్గొనాలని కలగన్నా, కాలేకపోయా' అంది. అప్పుడే అనుకున్నా.. అమ్మ కల నెరవేర్చాలని. అలా చిన్నప్పుడే కెరియర్ పట్ల స్పష్టత ఏర్పరచుకున్నా. అలాగని చదువు నిర్లక్ష్యం చేయలేదు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీ చేస్తూనే మోడలింగ్‌పై దృష్టి పెట్టా. మిస్ వరల్డ్ కిరీటమే లక్ష్యంగా పెట్టుకున్నా.

**నేర్చుకుంటూనే...** మాది రాజస్థాన్‌లోని కోటా. సాధారణ వ్యవసాయ కుటుంబం. నాన్న సుమిత్ గుప్తా, అమ్మ రేఖ. చెల్లి అనన్య. అందాల పోటీల గురించి నాన్నకేమీ తెలియదు. వేరెవరైనా అయితే మనవల్ల కాదులే అనేస్తారేమో. కానీ ఆయన కూతుర్ని నమ్మి ప్రోత్సహించారు. స్వతహాగా సిగ్గరిని. ఎంతంటే స్టేజీ ఎక్కితే చేతులు వణికేంత, మాటలు తడబడేంత. మిస్ ఇండియా ప్రయాణం నన్నెంతో మార్చింది. 13ఏళ్ల సిగ్గుపడే అమ్మాయి నుంచి ధైర్యం, స్థిరత్వం, వ్యక్తిత్వం ఉన్న అమ్మాయిగా ఎదిగా. కొత్తవి నేర్చుకుంటూ పరిణతి సాధించేందుకు నన్ను నేను నిరంతరం మార్చుకుంటా. ప్రియాంక చోప్రా, ఐశ్వర్యా రాయ్, సినీ శెట్టి... అందరూ నాకు మెంటార్లే. నడక, మాట, స్టైల్... ఇవన్నీ వాళ్ల వీడియోలు చూసే నేర్చుకున్నా ఎల్లప్పుడూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటా. నాలో నాకు నచ్చేవి ఇవే నృత్యం, సినిమాలు, ప్రయాణాలు ఇష్టమైన అంశాలు. నామీద అత్యంత ప్రభావం చూపిన వ్యక్తి రతన్ టాటా. ఆయన సంపాదనలో అధిక భాగం దానాలకే వెచ్చించారు.

**సేవ నా బాధ్యత!** 2023లో ఫెమినా మిస్ ఇండియా వరల్డ్ పోటీల్లో... 'ప్రపంచాన్ని మార్చడమా, నువ్వు మారడమా' అని ప్రశ్నించినప్పుడు 'మార్పు కావాలనుకుంటే మనం మారాలి. అప్పుడే ప్రపంచాన్ని మార్చగలం. మనలోని ఆ కొత్త వ్యక్తిని గుర్తించినప్పుడే ప్రపంచాన్ని మార్చే శక్తి వస్తుంది...' అన్న నా సమాధానం న్యాయ నిర్ణేతల్ని ఆకట్టుకుంది. కిరీటాన్ని తెచ్చిపెట్టింది. అప్పటినుంచి సమాజం పట్ల నా బాధ్యత మరింత పెరిగింది. అయితే సేవ చేయాలన్నది నా చిన్ననాటి కలే. కారణం మా బంధువొకరు ఆయనకి మెదడు సరిగ్గా పెరగలేదు. ఎవరూ ఆయన్ని మనిషిగా చూసేవారు కాదు.



సైకో, మెంటల్ అని పిలిచేవారు. చాలా బాధనిపించేది. ఆయన్ని చూసుకోవడానికి మేం ఉన్నాం. కానీ మిగిలినవాళ్ల స్థితి ఏమిటి అనిపించేది. అలాంటి వాళ్లమీద చూపించాల్సింది సానుభూతి కాదు, సహానుభూతి. అందుకే 'ప్రాజెక్ట్ ఏక్తా' ద్వారా సేవందిస్తున్నా. ప్రత్యేక అవసరాలు ఉన్నవాళ్లకూ మహిళలకూ ఉపాధి నైపుణ్యాలు నేర్పించడం, ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం పనిచేస్తోంది ఎన్జీవో. బ్యూటీ విత్ ఎ పర్పస్‌లో భాగంగా కోటలోని బధిత్ బాల వికాస్ కేంద్ర స్కూల్ 50వ వార్షికోత్సవం సందర్భంగా అక్కడి అంధులు, బధిర పిల్లల్ని కలిసి ఎన్నో విషయాలను పంచుకున్నారు. హైదరాబాద్‌లోని ఆదిత మెహతా ఫౌండేషన్‌లో పారా అథ్లెట్ల నుంచి ఎంతో తెలుసుకున్నా.

**తెలంగాణం... ఆత్మీయం!** ఈ అందాల పోటీలకు వేదికైన హైదరాబాద్, తెలంగాణ వంటలు, సంప్రదాయాలు, చరిత్ర, ఆర్కిటెక్చర్, ఆత్మీయతతో కూడిన ఆతిథ్యం అద్భుతంగా అనిపించాయి. గద్వాల చీర ఎంతో నచ్చింది. ఈ పోటీలకోసం వచ్చేవాళ్లంతా నగరం నుంచి ఎన్నో మధుర జ్ఞాపకాలను తీసుకెళ్లేలా. ఏర్పాట్లు చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ఈ పోటీల ద్వారా ప్రపంచం మనదేశ సంస్కృతినీ సాంకేతిక ప్రగతిని చూస్తుంటే గర్వంగా అనిపిస్తోంది.

**విజయం దిశగా...** అనుకున్నంత ఈజీ కాదు అందాలపోటీ. బాహ్య సౌందర్యమే కాదు, అందమైన మనసు ఉండాలనీ, ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలనీ అక్కడికి వెళ్లాకే తెలిసింది. ఈ వృత్తిలోకి వచ్చేటప్పుడే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధపడ్డా. తిరస్కరణలకీ భయపడకూడదనీ నిశ్చయించుకున్నా. అవే పాఠాలుగా భావించి అడ్డంకులను అధిగమించి విజయం సాధించేందుకు అడుగులు వేస్తున్నా. నా సొంతగడ్డమీద ఈ పోటీలో గెలవాలనుకుంటున్నా. ఆ ఆలోచనే నాకెంతో ఉత్సాహాన్నిస్తుంది. 140 కోట్ల భారతీయుల కల నెరవేర్చడం కోసం నన్ను నేను నిత్యం మోటివేట్ చేసుకుంటా. ర్యాంప్ వ్యాక్, ఫిటినెస్, మేకప్ కమ్యూనికేషన్ స్కిల్స్.. అన్నీ మెరుగుపరచుకుంటున్నా. ఇందుకోసం శాయశక్తులా కష్టపడుతున్నా. మిస్ వరల్డ్ కిరీటాన్ని ఇప్పటికే ఆరుసార్లు అలంకరించుకున్నా భరతమాత సిగలో మరో అందాన్ని చేర్చాలి. నాలాంటి సాధారణ అమ్మాయీ అసాధారణ కలలు కనొచ్చన్న స్ఫూర్తిని కలిగించాలన్నదే నా ఆశయం.

# ఆందోళన తగ్గించే రెడ్ డేట్స్



రెడ్ డేట్స్ పండ్ల గురించి ఎప్పుడైనా విన్నారా? ఇవి ఎర్రగా, కోలగా ఉంటాయి. చూడటానికి రేగు పండ్లు, ఖర్జూరాలను పోలి ఉంటాయి. పండ్లు ముగ్గిన కొద్దీ ముడతలు పడతాయి. ఇవి పుట్టింది చైనాలో అయినా.. ఇప్పుడు చాలా దేశాల్లో దొరుకుతున్నాయి. ఈ పండ్లను చైనీస్ డేట్స్ అని కూడా అంటారు. ఈ చెట్లు 16 నుంచి 39 అడుగుల ఎత్తు వరకూ ఎదుగుతాయి. రెడ్ డేట్స్ పండ్లను అలాగే తినొచ్చు. లేదంటే జ్యూస్ చేసి తాగొచ్చు. వీటిలో యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఉంటాయి.. ఒత్తిడి ఆందోళనలు తగ్గుతాయి. ఇవి నరాల వ్యవస్థకు రక్షణ కల్పిస్తాయి. నొప్పి, వాపులను తగ్గిస్తాయి. శరీరంలో చేరిన బ్యాక్టీరియాను నశింపచేస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇంత మేలు చేసే పండ్లు మనకు కూడా అందుబాటులో ఉంటే బాగుంటుంది కదూ!

# వంటిల్లు సౌకర్యంగా..



**ఇంటి అలంకరణ అంటే.. హాలు, వరండా, పడకగది బాల్కనీ మాత్రమే కాదు.. వంటగది కూడా. ఎందుకంటే ఆడవాళ్లు ఎక్కువ సేపు గడిపేది అక్కడే. కాస్త ఆలోచిస్తే అందంగానే కాదు, సౌకర్యకంగానూ మార్చుకోవచ్చు. అప్పుడే వంట శుచిగా, శుభ్రంగానే కాదు.. మనమూ ఆరోగ్యంగా ఉండొచ్చు.**

- వంటగదిలో గోడల రంగుల గురించి పెద్దగా పట్టించుకోం. కానీ, గ్రాస్‌గ్రీన్, పసుపు, గ్రే, బ్రీజీ బ్లూ, సాఫ్ట్‌గ్రే వంటివి ఎంచుకుంటే.. మనసుకి ఉత్తేజాన్ని కలిగిస్తాయి. గది చిన్నగా ఉన్నా విశాలంగా అనిపిస్తుంది. ఇక్కడ వాల్ ఆర్ట్ అంతగా నప్పదు.
- వంట సామాన్లు ఎన్ని ఉన్నా.. అవసరానికి ఏదో వెలితిగానే అనిపిస్తుంది. అలాగని ఇల్లంతా వస్తువులతో నింపేయకండి. ఎప్పుడో ఒకసారి వాడే పాత్రల్ని అక్కడి నుంచి తరలించి మరో చోట సర్దండి. పారదర్శకంగా ఉండే కంటైనర్లలో పోస్తే ఏ పప్పు ఎక్కడుందో ఇట్టే తీసుకోవచ్చు. అలానే మీరు వినియోగించే పదార్థాల పరిమాణాన్ని బట్టి వాటికి అవసరమైన డబ్బాలను ఎంచుకుంటే స్థలం సరిపోవడం లేదనే సమస్య ఉండదు.
- ఇక, ఇప్పుడు పనిని సులువు చేసే మార్గాలెన్నో ఉన్నాయి. ఇందుకోసం గ్యాసు వెనక గోడపై జిడ్డు చేర కుండా లింట్ ఫ్రీ షీట్స్ దొరుకు తున్నాయి. వాటిని వేసుకుంటే త్వరగా శుభ్రం చేసేయొచ్చు. అలానే షెల్ఫ్ ర్యాకుల్లో వేసుకునేందుకు, ఆయిల్, వాటర్ ఫ్రీ, పేపర్స్‌ని ఎంచుకోండి. ఇవి అందంగా కనిపించడమే కాదు.. తరచూ మార్చాల్సిన అవసరమూ ఉండదు. టీ, కాఫీ పొడులూ, పంచదార వంటివాటితో పాటు పచ్చళ్లు, మసాలాలు వంటి వాటిని వేడివేడిగా పెట్టే బదులు ఆర్గనైజింగ్ ట్రేల్లో పెట్టేస్తే సరి. అవసరమైనప్పుడు అన్నీ ఒకే చోట దొరికేస్తాయి. ఒద్దికగానూ ఉంటాయి.
- వంట గదికి అనుకుని బాల్కనీ ఉంటే. అక్కడ చిన్న చిన్న కుండీల్లో మనకు కావాల్సిన కొత్తిమీర, పాలకూర, పుదీనా వంటి మొక్కల్నీ పెంచుకోవచ్చు. ఇవి వేగంగా పెరుగుతాయి. తాజా ఆకులు వంటకాలకు రుచినీ పెంచుతాయి.

# పిల్లలకు ఎసి వినియోగంలో జాగ్రత్తలు



భానుడి భగభగల నుంచి తప్పించుకోవడానికి ఎసిల వినియోగం ఎక్కువైపోయింది. మరి చిన్నపిల్లలు ఉండే ఇళ్లలో వీటిని వాడొచ్చా... వాడితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ..

- ఎసి ఉష్ణోగ్రత 24 డిగ్రీల నుంచి 26 మధ్యలోనే ఉండేట్లు చూసుకోవాలి. ఇదే పిల్లలకు ఆరోగ్య, సురక్షితం కూడా. ఇంతకు మించి చల్లదనం ఎక్కువైతే... ఊపిరి తీసుకోవడంలో సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఎక్కువ.
- ఎయిర్ కూలర్ నుంచి వచ్చే గాలి... నేరుగా పిల్లలపై పడకూడదు. ఎసి వాడాలనుకున్నప్పుడు... ముందుగానే ఆన్ చేసి, గది వాతావరణం చల్లబడిన తర్వాతే పిల్లల్ని అక్కడికి తీసుకెళ్లాలి. ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పుల్ని తట్టుకోలేరు.
- ఎసిని ఎక్కువసేపు ఉపయోగిస్తే... గదిలో తేమ తగ్గిపోతుంది. దానివల్ల శ్వాసకోశ సమస్యలు వస్తాయి. హ్యుమిడిఫయర్‌ను వాడటం ద్వారా గాలిలో తేమను నియంత్రించవచ్చు.
- ఎసి ఫిల్టర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలి. లేదంటే దుమ్ము, శస్త్ర చికిత్స చేరి... పిల్లల్లో అలజడి, ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది.

# బరువు తగ్గాలంటే మ్యూజ్లీనా ఓట్స్

**అధిక బరువుతో బాధపడుతున్న మహిళలు, యువతుల డైట్‌లో ఓట్స్ తప్పకుండా ఉండాల్సిందే.. కాలక్రమేణా ఈ జాబితాలోకి మ్యూజ్లీ చేరింది. చిరుతిండిగానూ దీన్ని తింటున్నారు. అయితే బరువు తగ్గాలంటే ఈ రెండింటిలో ఏదీ తింటే మంచిది అంటే..**

ప్రొటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలను అందించడంలో ఓట్స్, మ్యూజ్లీ రెండే దేనికవే సాటి కానీ బరువుతగ్గాలనుకునేవాళ్లు మాత్రం ఓట్స్‌ను అల్పాహారంలో తీసుకుంటే ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు.



- తృణధాన్యాల్లో గ్లూటెన్ లేనివి ఓట్స్ మాత్రమే. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో పుష్కలంగా ఉన్నాయి. మ్యూజ్లీలో పాల, పండ్లు , డ్రైఫ్రూట్స్, గింజలు అధికంగా ఉంటాయి. అందువల్ల దీనిలో కెలోరీలు ఎక్కువ.
- ఓట్ మీల్క్ ఎక్కువసేపు కడుపు ను నిండుగా ఉంచుతుంది. అల్పా హారంలో దీన్ని తినడం వల్ల ఆకలినీ నియంత్రిస్తుంది. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యం గా ఉంచడానికి సహాయపడు తుంది. మ్యూజ్లీ జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది.
- రోజూ ఒకే రకమైన అల్పాహారం తిని విసుగనిపించే వాళ్లు మిల్క్, వెజిటబుల్ ఓట్స్ మాత్రమే కాకుండా ఇడ్లీ, దోవ, వడ లాంటివీ దీంతో చేసుకుని తినొచ్చు. మ్యూజ్లీతో అది సాధ్యం కాదు. పైగా చాలామంది దీన్ని చక్కెరతో కలిపి తినడానికి ఇష్టపడతారు.
- . ఓట్స్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండె సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కాబట్టి బరువు తగ్గాలంటే రెండింటిలో ఓట్స్ బెటరన్నమాట.

# ఈ కాలంలో మేకప్ చెదిరి పోకుండా..




**చెమట, ఉక్కపోత, వీటిని తట్టుకుంటూ అందాన్ని సంరక్షించుకోవడం అంత ఈజీ కాదు. ఇక మేకప్ వేసుకునే వారికి ఇది మరింత సవాలు! అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల ఈ కాలంలోనూ మేకప్ చెదిరిపోకుండా, ఎక్కువ సమయం నిలిచి ఉండేలా కాపాడుకోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటంటే..**

* . వేసవిలో ఎంత లైట్‌గా మేకప్ వేసుకుంటే అంత మంచిది. అది కూడా జెల్ లేదా నీటి ఆధారిత మేకప్ ఉత్పత్తులు ఉపయోగించడం వల్ల ఎంత వేడికి కరిగిపోకుండా జాగ్రత్తపడచ్చు.
* మేకప్ వేసుకోవడానికి అరగంట ముందు ఐస్‌క్యూబ్‌తో మర్దన చేసుకోవడం మంచిది. ఈ క్రమంలో ఒక మస్లిన్ క్లాత్‌లో ఐస్‌క్యూబ్‌ను చుట్టి.. ముఖంపై నెమ్మదిగా రుద్దుకోవాలి. ఇది అధిక చెమటను తగ్గించి మేకప్ చెదిరిపోకుండా చేస్తుంది.



* ఎండ వేడికి ఫౌండేషన్ త్వరగా కరిగి పోతుంది. కాబట్టి దీనికి బదులు సిసి క్రీమ్ ఉపయోగించడం మేలు.
* . ప్రైమర్ కూడా వేడికి మేకప్ కరిగి పోకుండా కాపాడుతుంది. అయితే వీటిలోనూ నీటి ఆధారిత ఉత్పత్తుల్ని ఎంచుకోవడం మంచిది. ప్రస్తుతం ఇవి స్ప్రే రూపంలో కూడా లభిస్తున్నాయి.
* . ఈ కాలంలో కంటి మేకప్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కాటుకకు బదులు వాటర్‌ప్రూఫ్ లిక్విడ్ లైనర్, మ్యాట్ తరహా ఐషాడో ప్రైమర్.. వంటివి ఎంచుకుంటే వేడికి కరిగిపోకుండా జాగ్రత్త పడచ్చు.
* .మేకప్ వేసుకున్నా వేసుకోకపోయినా ఈ కాలంలో సన్‌స్క్రీన్ మాత్రం తప్పనిసరి. అయితే మేకప్ వేసుకునే వారు దీన్ని అప్లై చేసుకోవాలనుకుంటే స్ప్రే తరహాది ఎంచుకోవడం మంచిది. ఈ క్రమంలో మేకప్ పూర్తయ్యాక సన్‌స్క్రీన్‌ను స్ప్రే చేసుకోవాలి. * వేసవిలో టి-జోన్ (నుదురు, ముక్కును కలిపే ప్రాంతం) ఎక్కువ జిడ్డుగా కనిపిస్తుంటుంది. కాబట్టి మేకప్ పూర్తయ్యాక ఈ భాగంలో మరోసారి పౌడర్‌తో టచప్ ఇవ్వడం మర్చిపోవద్దు. * ఈ కాలంలో షిమ్మర్ (మెరుపు ఆధారిత) మేకప్ ఉత్పత్తులకు దూరంగా ఉంటేనే సహజసిద్ధమైన లుక్‌ని సొంతం చేసుకోవచ్చు.
* ఇక మేకప్ పూర్తయ్యాక సెట్టింగ్ స్ప్రేను ఉపయోగిస్తే.. మేకప్ ఎక్కువ సమయం నిలిచి ఉండడంతో పాటు తాజా లుక్ మీ సొంతమవుతుంది.

# ప్రకృతే గురువు



**హిమాలయమంత ఉన్నతమైంది,** గంగా జలంలా పవిత్రమైంది హిందూధర్మం. అందుకే ఈ ధర్మం యుగయుగాలుగా మనుగడ సాగిస్తూ కొనసాగుతోంది. ఇది వేదాల్లోంచి జన్మించినందువల్లే ఇంతటి శక్తి కలిగుంది.

అందుకే మనదేశాన్ని వేదభూమి, కర్మభూమి, ధర్మభూమి, పుణ్య భూమి అంటూ వర్ణించారు. సమైక్యంగా, ప్రేమభావంతో జీవించమని ఉపదేశిస్తున్నాయి వేదాలు. కుటుంబంలోనూ ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తించాలో బోధిస్తాయి. తండ్రిని అనుకరించాలని, తల్లి మనసును నొప్పించకూడదని, భార్యాభర్తలు పరస్పర అవగాహనతో ఉండాలని తెలియజేస్తున్నాయి. తోడపుట్టినవాళ్లు కలహించుకో కూడదని పేర్కొంది అధర్వణవేదం. కుటుంబమే కాదు, సమాజశ్రేయస్సూ ముఖ్యమని, సకల ప్రాణకోటీ ఐక్యతంగా ఉండాలని బోధిస్తుంది రుగ్వేదంలోని సంపన్న సూక్తం. సంపన్న అంటే జయించడం అనే అర్థముంది. అంటే అవసరమైనవి సాధించుకునేలా ప్రేరేపిస్తుంది. ఇలా వేద ఆధారితమైన హిందూధర్మం- 'సర్వేజనాఃసుఖినో భవంతు' అంటూ సర్వ జనావళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తుంది. ప్రకృతిలో అణువణువునా పరమాత్మను దర్శిస్తుంది. ప్రకృతినే గురువుగా భావిస్తుంది. ప్రకృతి నుంచే పాఠాలు నేర్చుకోమంటుంది. తులసిమొక్కకి పవిత్ర స్థానం ఇచ్చింది హిందూధర్మం. సర్వతీర్థాలను, దేవతలను కలిగున్న తులసిని తులసీమాతగా కీర్తించింది. హిందూధర్మం ప్రవచించే సూత్రాలన్నింటిలో ఆధ్యాత్మికత ఇమిడి ఉంటుంది. మన ఆచారాలు భక్తిని ప్రేరేపించడమే కాదు, ప్రశాంతతనిచ్చి, అభ్యున్నతి దిశగా నడిపిస్తాయి.

ఆధ్యాత్మికం

# వారు గుర్తుపెట్టుకోవడం కొంచెం కష్టం



**పెళ్లి, పుట్టినరోజుల్ని మరచిపోని మగవాళుట్లు ఉంటారా? మనం మాత్రం సమయంతో సహా అన్నీ గుర్తు పెట్టుకుంటాం. అయితే వాళ్లు అలా కావాలని చేయరట.. దానికి** హార్మోన్లే కారణమంటున్నారు నిపుణులు.

- మన మెదడులో జ్ఞాపకాలన్నీ నిక్షిప్తం చేసే హిపోక్యాంపస్ అనే భాగం ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ముఖ్యంగా భావోద్వేగాలకు సంబంధించినవన్నీ మనకు బాగా గుర్తుంటాయట. అందులో తేదీలు, మొదటి బహుమతి, మొదటిసారి కలిసిన స్థలం వంటివన్నీ ఉంటాయన్నమాట. అబ్బాయిల విషయానికొస్తే.. వాళ్లలో హిపోక్యాంపస్ పనితీరు ఈ విషయంలో కాస్త తక్కువ. అందుకే వాళ్లకు ఇవేవీ గుర్తుండవు.
- పైగా అమ్మాయిల్లో ఈస్ట్రోజన్ స్థాయులు ఎక్కువగా ఉంటాయి. ఇవి భావోద్వేగాలు, బంధాలకు సంబంధించిన విషయాల్ని గుర్తుపెట్టుకునేందుకూ సహకరిస్తాయి.
- సైకాలజీ పరంగా చెప్పాలంటే అమ్మాయిలు ఏకకాలంలో ఎక్కువ పనులు చేయగలరు. వాటిని గుర్తుపెట్టుకోగలరు కూడా. కానీ అబ్బాయిలకు ఒకే పని మీద ధ్యాస ఉంటుందట. అందుకే వాళ్లు ఇలాంటి విషయాల్ని ఎక్కువగా గుర్తు పెట్టుకోలేరు.

# హ్యాండిచ్చేది ఎవరు?

## అసలు వస్తారా.. లేదా?

### ఐపిఎల్ ఫ్రాంచైజీల మైండ్ బ్లాక్



**న్యూఢిల్లీ:** అర్థంతరంగా వాయిదా తర్వాత ఐపీఎల్-2025 సీజన్ 18 టోర్నమెంట్ తిరిగి మరో 36 గంటల్లో ట్రాక్‌లోకి వస్తోంది. కానీ తదుపరి పరిణామాలతో ఫ్రాంచైజీలకు సవాళ్లు కూడా పెరిగాయి. ఐపీఎల్‌ను వారం పాటు నిలిపివేయడం వల్ల దాదాపు అందరు విదేశీ ఆటగాళ్ళు తమతమ దేశాలకు వెళ్లిపోయారు. కొంత మంది ఆటగాళ్ళు మాత్రం భారత్‌లోనే ఉన్నారు. భారత్‌వర్సెస్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ప్రస్తుతానికి తగ్గింది. దీంతో ఐపీఎల్ తిరిగి ఈ నెల 17 నుండి స్టాట్ కానుంది. తమ స్వస్థలాలకు వెళ్లిన విదేశీ ప్లేయర్లలో కొందరు తిరిగి వస్తున్నారు. కొందరు తిరిగి రావడం లేదు. మరికొందరు ప్లేఆఫ్స్‌లో ఆడేందుకు సుముఖత కనపరచడం లేదు. ఈ నేపథ్యంలో ఏం చేయడానికి ఫ్రాంచైజీలకు తోచడం లేదు. ప్రధానంగా ఆస్ట్రేలియా వచ్చే నెలలో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడాల్సి ఉంది. దీని కారణంగా మిచెల్ స్టార్క్ (ఢిల్లీ), జోష్ హాజిల్‌వుడ్ (బెంగళూరు) తిరిగి రావడం లేదు. కానీ, కెప్టెన్ పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ ఇద్దరూ సన్ రైజర్స్ హైదరాబాద్‌లో చేరుతున్నారు. జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, ఆరోన్ హార్డీ విషయంలో పరిస్థితి స్పష్టంగా లేదు. జేవియర్ బార్ట్‌లెట్, మిచ్ ఓవెన్ రానున్నారు. టిమ్ డేవిడ్ (బెంగళూరు) కూడా తిరిగి వస్తాడని భావిస్తున్నారు. ఇక ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్ లు 29 నుంచి మొదలవుతుండగా, అదే రోజు నుండి ఇంగ్లాండ్- వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. జోస్ బట్లర్ (గుజరాత్), జాకబ్ బెథెల్ (బెంగుళూరు), విల్ జాక్స్ (ముంబై) భారత్‌కు తిరిగి వస్తున్నారు. కానీ, ప్లేఆఫ్‌లకు ముందు వన్డే సిరీస్ కోసం తిరిగి రానున్నారు. లియామ్ లివింగ్‌స్టోన్ (బెంగుళూరు) జట్టులో చేరినా, అదే టీమ్‌లో ఉన్న ఫిల్ సాల్ట్ రాకపై స్పష్టత లేదు. కాగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఉన్న దక్షిణాఫ్రికా నుంచి ఐపీఎల్‌లో ఆడుతున్న 8 మందిని 25 లోగా తిరిగి రావాలని కోరారు. కగిసోరబాడ (గుజరాత్)ఇప్పటికే అహ్మదా బాద్‌లో ఉన్నాడు. మార్కో జాన్సెన్ (పంజాబ్), లుంగి న్గిడి (బెంగు ళూరు) వారి వారి జట్లకు తిరిగి వస్తున్నప్పటికీ, వారు ప్లేఆఫ్‌లు ఆడతారో లేదో తెలియదు. ఐడెన్ మార్క్రామ్ (లక్నో), ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్ (ముంబై), వియాన్ ముల్డర్ (హైదరాబాద్), ట్రిస్టన్ స్టబ్స్ (ఢిల్లీ క్యాపిటల్) విషయంలో గందరగోళం ఏర్పడింది. క్వింటన్ డి కాక్ (కోల్‌కతా నైట్ రైడర్స్) తిరిగి వస్తున్నప్పటికీ, డేవిడ్ మిల్లర్, మాథ్యూ బ్రీట్జ్కే (లక్నో) అనుమానమే. వెస్టిండీస్‌కు సంబంధించి ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్ ఆడాలి. రొమారియో షెపర్డ్ తిరిగి ఆర్‌సీబీకి వచ్చినా ప్లేఆఫ్‌లకు స్పష్టత లేదు. వీరితో పాటు, జట్టులో ఎంపికైన షర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ (గుజరాత్), షమర్ జోసెఫ్ (లక్నో) కూడా జట్టులో చేరవచ్చు. శ్రీలంకకు చెందిన మహీష్ తీక్షణ (రాజస్థాన్) గాయంతో ఆడటం కష్టం.

## సూపర్-500 బ్యాడ్మింటన్‌లో..

# ప్రిక్వార్టర్ ఫైనల్లోకి గాయత్రి-ట్రెసా




**న్యూఢిల్లీ:** సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మహిళల డబుల్స్‌లో భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అయితే రష్మీ-సానియా సికిందర్, సెల్వం కవిప్రియ-సిమ్రన్ సింఘి జంటలు తొలి రౌండ్‌లో నిష్క్రమించాయి. గాయత్రి-ట్రెసా ద్వయం 21-15, 21-13తో మలేషియా జంట జినయె-కార్మెన్ టింగ్‌ను ఓడించింది. అలాగే రష్మీ-సానియా 11-21, 5-21తో మలేషియాకు చెందిన టాన్ పియర్లీ-థీనా చేతిలో ఓటిపోయింది. ఇక కవిప్రియ-స్మిన్ 17-21, 17-21తో థాయ్‌లాండ్‌కు చెందిన బెన్‌యాపా-నుంతాకర్న్ చేతిలో పరాజయం పాలయింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ జంట పృథ్వీ కృష్ణమూర్తి రాయ్-సాయి ప్రతీక్ 20-22, 21-17, 18-21తో మలేషియాకు చెందిన ఆరిఫ్ జునైది-రాయ్ కింగ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. కాగా మహిళల సింగిల్స్ విభాగంలో భారత్ క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఉన్నతి హుడా, ఆకర్షి కశ్యప్, మాళవిక బన్సోత్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టగా, రక్షిత శ్రీ, అనుపమ తొలి రౌండ్‌లో ఓడిపోయారు. ఉన్నతి 21-14, 18-21, 23-21తో థాయ్‌లాండ్‌కు చెందిన థమోన్‌వన్‌పై, ఆకర్షి 21-16, 20-22, 22-20తో జపాన్‌కు చెందిన కవోరు నుగియామపై, మళవిక 21-12, 13-21, 21-17తో తుర్కియేకు చెందిన నెస్లిహాన్ అరిన్‌పై విజయం సాధించారు. ఇక రక్షిత శ్రీ 18-21, 7-21తో ఇండోనేషియాకు చెందిన యో జియా మిన్ చేతిలో, అనుపమ 11-21, 9-21తో థాయ్‌లాండ్‌కు చెందిన ఇంతనోన్ రచనోక్ చేతిలో ఓటమి చవిచూశారు.



## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో..

# తెలంగాణ ప్లేయర్ల హవా

### రిశిత, నిశికకు రెండు స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ ప్లేయర్ల హవా దిగ్విజయంగా కొనసాగుతున్నది. బీహార్‌లోని గయలో జరుగుతున్న వేర్వేరు ఈవెంట్లలో మన రాష్ట్ర ప్లేయర్లు సత్తాచాటారు. మహిళల సింగిల్స్ ఫైనల్లో రిశితారెడ్డి 6-1, 2-6, 6-3తో ఐశ్వర్య జాదవ్ (మహారాష్ట్ర)పై విజయంతో పసిడి దక్కించుకుంది. డబుల్స్ తుది పోరులో రిశిత, లక్ష్మి శ్రీ సిరితో కలిసి రజతం కైవసం చేసుకుంది. ఈ మధ్య నిలకడగా రాణిస్తున్న రిశిత ప్రస్తుతం జూనియర్ ఐటీఎఫ్ విభాగంలో తెలంగాణలో నంబర్‌వన్ ప్లేయర్‌గా కొనసాగుతున్నది. దేశ వ్యాప్త ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం 3వ ర్యాంక్‌లో ఉన్న రిశిత..అంతర్జాతీయంగా 177వ ర్యాంక్‌లో ఉంది. అలాగు మహిళల జిమ్నాస్టిక్స్‌లో నిశిక అగర్వాల్ స్వర్ణం సహా రెండు కాంస్య పతకాలతో అదరగొట్టింది. టెన్నిస్‌లో బసిరెడ్డి రిశితారెడ్డి స్వర్ణం, రజతం ఖాతాలో వేసుకోగా, లక్ష్మి శ్రీ సిరికి కాంస్యం దక్కింది. మహిళల ఫెన్సింగ్‌లో హురెన్ అదీబా కాంస్యం సొంతం చేసుకుంది. జిమ్నాస్టిక్స్ వాల్టింగ్ టేబుల్ ఈవెంట్‌లో నిశిక 12.33 పాయింట్లతో పసిడి పతకంతో మెరిసింది. అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ అగ్రస్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో అనౌష్క పాటిల్ (12.10), సారా రవూల్ (11.70) వరుసగా రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు. అదే జోరు కొనసాగిస్తూ అన్‌ఈవెన్ బార్స్‌లో నిశిక 9.700 స్కోరుతో కాంస్యం ఖాతాలో వేసుకోగా, బాలెన్సింగ్ బీమ్‌లో మరో కాంస్యం లభించింది.



## థాయ్‌లాండ్ ఓపెన్ వరల్డ్ టోర్నీలో..

# తెలంగాణ ప్లేయర్ తరుణ్ సంచలనం

**న్యూఢిల్లీ:** థాయ్‌లాండ్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ ప్లేయర్ మన్నేపల్లి తరుణ్ సంచలనం సృష్టించాడు. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన తరుణ్ తొలి రౌండ్‌లోనే ప్రపంచ 45వ ర్యాంకర్, మలేషియాకు చెందిన జస్టిన్ హోపై గెలుపొంది



ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగుపెట్టాడు. 48 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో వరల్డ్ 53వ ర్యాంకర్ తరుణ్ 21-16, 21-19తో హో ఆట కట్టించాడు. క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత్‌కు చెందిన కిడాంబి శ్రీకాంత్‌ను బోల్తా కొట్టించిన తరుణ్ అదే జోరును మెయిన్ డ్రాలోనూ కొనసాగించాడు. తొలి గేమ్‌లో ఒక దశలో 8-11తో వెనుకబడిన అతడు ఆ తర్వాత ఒక్కసారిగా చెలరేగి వరుసగా 7 పాయింట్లు గెలిచి 15-11తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అదే దూకుడుతో తొలి గేమ్‌ను దక్కించుకున్నాడు. వరుసగా 3 పాయింట్లు నెగ్గి రెండో గేమ్‌ను ఆరంభించాడు. ఒక దశలో హో 15-16 ఆధిక్యాన్ని ఒక పాయింట్‌కు తగ్గించాడు. ఇదే సమయంలో 2 పాయింట్లు గెలిచి 18-15తో ముందంజ వేసిన తరుణ్ మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. కాగా పురుషుల సింగిల్స్ మెయిన్ డ్రాలో నేరుగా పోటీపడ్డ భారత్ ప్లేయర్లు లక్ష్యసేన్, ప్రియాన్షు రజావత్ తొలి రౌండ్‌ను దాటలేకపోయారు. లక్ష్యసేన్ 18-21, 21-9. 17-21తో ఇంగ్లండ్‌కు చెందిన ఎన్‌హాట్ నుగుయెన్ చేతిలో, ప్రియాన్షు 13-21, 21-17, 16-21తో ఇండోనేషియా ప్లేయర్ అల్వీ ఫర్హాన్ చేతిలో పోరాడి ఓటమి చెందారు.

## ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో..

# పాకిస్థాన్‌కు నో ఛాన్స్!

### దానిస్థానంలో మలేసియా

**న్యూఢిల్లీ:** దాయాది దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో ఆ దేశంతో క్రమంగా సంబంధాలు తెంపుకుంటున్న భారత్ క్రీడల్లోనూ అదే వైఖరిని కొనసాగిస్తోంది. ఇప్పటికే ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు దెబ్బతినగా, ఈ ఏడాది ఆగస్టు నుంచి బీహార్ (రాజ్‌గిర్) వేదికగా జరగాల్సి ఉన్న పురుషుల ఆసియా కప్ హాకీలో పాక్ పాల్గొనడంపై సందిగ్ధత నెలకొంది. భారత్‌లో జరిగే ఈ హాకీ టోర్నమెంట్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 07 వరకూ 12వ ఎడిషన్‌గా జరగనుంది. ఈ టోర్నీలో ఆతిథ్య భారత్‌తో పాటు జపాన్, కొరియా, చైనా, మలేషియా, ఒమన్, చైనీస్ తైపీ, పాకిస్థాన్ పాల్గొనాల్సి ఉంది. వచ్చే ఏడాది నెదర్లాండ్స్, బెల్జియంలో జరిగే హాకీ ప్రపంచకప్‌నకు ఆసియా కప్ క్వాలిఫయింగ్ టోర్నీ కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో పాక్‌ను



ఆసియా కప్ ఆడేందుకు అనుమతిస్తారా? లేదా? అన్న దానిపై అనిశ్చితి నెలకొంది. ప్రస్తు పరిస్థితుల్లో పాకిస్థాన్ హాకీ జట్టును కేంద్ర ప్రభుత్వం అనుమతించే అవకాశాలు లేవు. దీనిపై హాకీ ఇండియా కేంద్రాన్ని సలహా కోరగా, అక్కడ నుండి ఎటువంటి స్పందన రాలేదు. భారత్‌లో జరిగే ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌ను అనుమతించకపోవడం గతంలోనూ జరిగింది. 2016లో పఠాన్‌కోట్‌లో భారత్ ఎయిర్‌బేస్‌పై ఉగ్రదాడి జరగడంతో ఆ ఏడాది జరిగిన జూనియర్ ప్రపంచ కప్ హాకీలో పాక్‌కు అనుమతి లభించ లేదు. ఆసియా టోర్నీలో పాక్ స్థానంలో మలేషియాను ఆడించే అవకాశం ఉంది. ఈ టోర్నీలో ఐదుసార్లు విజేత అయిన దక్షిణ కొరియా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాతో బరిలోకి దిగుతుంది. కొరియా తర్వాత దాయాది దేశాలు చెరో నాలుగుసార్లు ఆసియా కప్‌ను గెలిచాయి.

# యుఎస్ వస్తువులపై జీరో టారిఫ్‌కు ఇండియా ఓకే!: ట్రంప్

**న్యూఢిల్లీ, మే 15:** అమెరికాతో కొత్త వాణిజ్య ఒప్పం దాన్ని కుదుర్చుకునే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకి తగ్గించడానికి భారతదేశం ముందు కొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయ లేదు. ట్రంప్ తన మిడ్‌ఈస్ట్ పర్యటనలో ఖతార్‌లోని దోహాలో జరిగిన వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మొదట ఆపిల్ తన ఐఫోన్ కోసం తయారీ ప్లాంట్లను ఎక్కడ నిర్మించాలనే ప్రణాళికలను చర్చించారు. కాగా కొన్ని వారాల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇండియా నుండి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 26 శాతం పరస్పర సుంకాన్ని ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలకు



ప్రతిస్పందనగా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార దిగుమతి సుంకాన్ని విధించాలని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ చర్య రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలపై నీలినీడలు పడే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియే టివ్ భావిస్తోంది. ఈ విషయంపై అమెరికా భారత్‌తో సంప్రదింపులు జరిపినా లేదా సుంకాలను ఉపసంహారించుకున్నా ఒక తీర్మానం రావచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ తెలిపింది. లేకపోతే, ఇండియా ప్రతీకార దిగుమతి సుంకాలు జూన్ ప్రారంభంలో అమల్లోకి రావచ్చు. ఇది అమెరికా ఎగుమతిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# భారీ లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, మే 15:** దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేప థ్యంలో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత ఒక్కసారి గా దూసుకెళ్లాయి. అమెరికా భారత్ మధ్య ట్రేడ్ డీల్‌పై డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు స్వల్పంగా లాభపడ్డాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 85వేలు దాటగా, నిఫ్టీ 25వేల మార్కు అందుకుంది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,354.43 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 82,718.14 పాయింట్లవద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1200 పాయింట్ల లాభంతో 82,530.74 వద్ద స్థిరపడిం ది. నిఫ్టీ 394 పాయింట్లు లాభంతో 25061 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.52గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3177 డాలర్ల వద్ద కొనసాగింది.

## బ్యాంకు నామినీ వివరాల్లో ఇ-మెయిల్, ఫోన్ నంబర్!

**ముంబై, మే 15:** బ్యాంకు డిపాజిటర్ల ప్రయోజనాలను కాపా డేందుకు మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్ధమవు తోంది. నామినీ ఫారాల్లో నామినీల పేర్లతో పాటు ఇమెయిల్, వారి ఫోన్ నంబర్ వంటి వివరాలనూ జోడించాలని భావి స్తోంది. దీనిపై బ్యాంకులు, ప్రభుత్వం నుంచి అభిప్రాయా లను కోరుతోంది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల సంఖ్యను తగ్గించే ఉద్దేశంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బ్యాంకు ఖాతా దారులు ఒక్కో ఖాతాకు నలుగురిని నామినీలుగా నియమించుకునే అవకాశం కల్పించే బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు 2024కు ఇటీవల పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం నగదు డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్ల సమయంలో నామినేషన్ వివరాలను తెలియ జేయాల్సి ఉంటుంది. ఇలా నామినీ వివరాల సేకరణ సమయంలో వారి ఫోన్ నంబర్, ఇమెయిల్ వివరాలు కూడా సేకరిం చాలని ఆర్‌బీఐభావిస్తోంది. ఇందుకోసం బ్యాంకింగ్ కంపెనీస్ (నామినేషన్) రూల్స్, 1985ను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఆర్థికరంగంలో ముఖ్యం గా బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించే ఉద్దేశంతో ఆర్‌బీఐ ఆ దిశగా వివరాలు సేకరించాలని భావిస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ వ్యక్తి ఎకనమిక్ టైమ్స్‌కు వెల్లడించారు. నామినీ చిరునామా, అకౌంట్ హోల్డర్ వివరాలు మారినా నామినీలవివరాలు సేకరించడం ద్వారా సమాచారం చేరవేయడం సాధ్యమవు తుందని తెలిపారు.

# వాణిజ్యం

## ట్రంప్‌తో ముఖేష్ అంబానీ భేటీ

**దోహా, మే 15:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆసియా అపర కుబేరుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ భేటీ అయ్యారు. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. ఖతార్ చేరుకున్నారు. అగ్రరాజ్యాధినేత కోసం ఎమిర్ ఆఫ్ ఖతార్ దోహాలో ప్రభుత్వ విందు ఏర్పాటుచేశారు. ఈ విందుకు ముకేశ్ అంబానీ కూడా హాజరయ్యారు. ఈసందర్భంగా ట్రంప్‌తో ఆయన సమావేశమయ్యారు. విందుకు హాజరైన అంబానీని ట్రంప్, ఖతార్ ఎమిర్ సాదరంగా ఆహ్వానించారు. ఇక, రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం ట్రంప్‌ను అంబానీ కలవడం ఇది రెండోసారి. ఈ ఏడాది జనవరిలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో 100 మందికి ఇచ్చిన ప్రత్యేకవిందులో నీతాముకేశ్ అంబానీ పాల్గొన్న సంగతి తెలిసిందే. కాగా అమెరికా అధ్యక్షుడి నిర్ణయాలతో రిలయన్స్ వ్యాపారాలకు కనెక్షన్ ఉంది. గతేడాది వెనెజువెలా నుంచి ముడి చమురు దిగుమతిని పునః ప్రారంభించడానికి



అమెరికా నుంచి రిలయన్స్ మినహాయింపులు పొందింది. అయితే వెనెజువెలా చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై 25 టారిఫ్‌ను ట్రంప్ విధించడంతో ఆదిగుమతి ఆగిపోయింది. రష్యా నుంచి ముడిచమురును రిలయన్స్ దిగుమతి చేసుకొని, పెట్రోలు వంటి ఇంధనాలు తయారు చేసివాటిని అమెరికాకు విక్రయిస్తోంది. గూగుల్, మెటా వంటి అమెరికా దిగ్గజాలకు రిలయన్స్ జియోలో వాటాలున్నాయి. ఖతార్‌తోనూ రిలయన్స్‌కు వ్యాపార సంబంధాలున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్‌అంబానీ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విందుకు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా హాజరయ్యారు. అయితే, ఆయన 30 నిమిషాలు ఆలస్యంగా వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, న్యూస్‌మ్యాక్స్ వ్యవస్థాపకుడు క్రిస్ రూడీ, బ్లాక్‌స్టోన్ సీఈఓ స్టీఫెన్ తదితర వ్యాపార ప్రముఖులు ఈ విందులో పాల్గొన్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.